THE ANDHRA PATRIKA, MADRAS.

"రాష్ట్రం రాదని తెలుసుకొని రాష్ట్రం కొరకు తీవ్రాందోళన చేస్తాం"

—2 వ పేజీ

ఆంధ్రపత్రిక

శాసననిర్మాణంలో కాంగ్రెస్‌తో సోషలిస్టుల సహకారం

—3 వ పేజీ

Regd. No. M, 1118 సంపుటం 39 సంచిక 219 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO మంగళవారం 11-11-1952 వెల 1 అణా పేజీ 6-1-2

పంచవర్షప్రణాళిక జయప్రద నిర్వహణకు ప్రభుత్వ స్థిరసంకల్పం

పథకానికి జాతీయ అభివృద్ధి మండలి ఆమోదం

లక్ష్యసాధనలో భారత ప్రజాబాహుళ్యం శక్తివంచనలేకతోడ్పడాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 9: ప్లానింగు కమిషన్ తయారు చేసిన పంచవర్ష ప్రణాళికను గూర్చి దీర్ఘంగా చర్చలుజరిపి, జాతీయాభివృద్ధిమండలి నేటి అంతిమ సమావేశంలో ఆ ప్రణాళికను ఆమోదిస్తూ ఒక తీర్మానాన్ని చేసింది యీ సి ప్రధానమంత్రి గోవిందవల్లభ్ పంత్ తీర్మానాన్ని ప్రతిపాదించగా సభ్యులు ఆమోదించారు

తీర్మానపాఠం యీ విధంగావుంది: పంచవర్ష ప్రణాళికలో పొందుపరచబడిన ఆయాపథకాలను వాటి పార్శ్వ పర్యవసానాన్ని, జాతీయాభివృద్ధి మండలి పూర్తిగా పరిశీలించి, ఇందు మూలంగా ఆ ప్రణాళికయొక్క తన పూర్తిఆశయాన్ని తెలియజేయుచున్నది. కేంద్ర ప్రభుత్వమూ రాష్ట్రప్రభుత్వాలూ ఆశ్చర్యకర సహకారంతోనూ ప్రజలయుద్ధతుతో నున్నూ ఈ ప్రణాళిక అశాంతం కొనసాగించి, అందులో నిర్దేశించబడిన లక్ష్యాలను సాధించడానికి కృతనిశ్చయమై వున్నది ఈ జాతీయప్రణాళిక అమలు జరపడానికి భారతీయ పౌరులందరూ శక్తివంచన లేకుండా ఐకమత్యంతో కృషి చేయాలని జాతీయాభివృద్ధి మండలి విజ్ఞప్తిచేస్తున్నది"

పండిట్ పంత్ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, ప్లానింగుకమిషన్ సభ్యులం తమకర్తవ్యాన్ని సమర్థతో నిర్వహించినందుకు వారిని అభినందించారు

అర్థికాభివృద్ధి అనేది యథాలాభంగా సాధింపబడేదికాదనీ, ఇందుకు పంచవర్షం ఒక నిర్దిష్టమైన కార్యక్రమం అవసరమనీ అంటూ ముఖ్యంగా ఇండియా వంటి వెనుకబడిన దేశాలు వెనుకయాలు ఇట్టిది ఎంతైనా అవశ్యకమని పంత్‌గారు హెచ్చరికచేశారు బిక్షేర్యంతో కులతూగే అగ్రరాజ్యాలే యిట్టి పథకాన్ని అవలంబిస్తూ వున్నప్పుడు, ఇండియా వంటి దేశాలకు ఇది అవశ్యానుసరణీయమని చేత చెప్పవలసి వుండదు.

మనకు అంగబలం విస్తరించివుంది, సమాజ సంపద కూడా కొంతవుంది పేదరికాన్ని ఎక్కువ ప్రాంతాలకు త్వరలో అభివృద్ధి కలిగేలా, ఆ అంగబలాన్ని, సమాజ సంపదనూ వినియోగపరచవలసి వుంది ఈ ప్రణాళికను తయారు చేయడంలో ప్లానింగుకమిషన్ పెట్టుకున్న ముఖ్యలక్ష్యం ఇదే దేశంలో ప్రజల జీవితప్రమాణం పార్శ్వతీకంగా ఈ ప్రణాళికవల్ల అభివృద్ధి కాగలదని నా విశ్వాసం"

అనంతరం, పశ్చిమ బెంగాలు ప్రధానమంత్రి బి సి రాయ్‌గారు ప్రసంగిస్తూ, పండిట్ పంత్ వెల్లడించిన భావాలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని, ఇట్టి ప్రణాళికఅంటు తయారు చేయడానికి ఇదే ప్రథమం గనుక ప్రజలు దీనికి పూర్తి పాదురకుండా విశ్వాసంగా కొనసాగేటట్టు చూడాలనీ అన్నారు

తర్వాత బొంబాయి ప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయిగారు ఉపన్యసిస్తూ, ఈ ప్రణాళికను రచించడంలో ప్లానింగుకమిషన్ ప్రదర్శించిన శ్రద్ధాసక్తులను అభినందించారు వివిధపక్షాల అభిప్రాయాలను కమిషన్ ఈ ప్రణాళికలో సమన్వయం కావడానికి ప్రయత్నించిందనీ, పార్టీభేదాలను దూరంగా పెట్టి ప్రజలంతా ఈ కార్యక్రమ నిర్వహణలో తోడ్పడాలనీ విజ్ఞప్తి చేశారు "స్వరాష్ట్ర శ్రేయస్సుకోసం సమష్టి శ్రేయస్సును ఎన్నటికీ బలిపెట్టకూడదు, దానికి దీనికి సంఘర్షణ ఏర్పడినప్పుడు సమష్టి శ్రేయస్సునే ప్రధానంగా పరిగణించాలి" అని దేశాయిగారు ఉద్ఘాటించారు

జాతీయాభివృద్ధి మండలి ప్రథమ సమావేశం పంచవర్షప్రణాళికను ఆచరణలో పెట్టడానికి అనువుగా, ప్లానింగ్ కమిషన్‌వారి సిఫారసుమీద ఈ మండలిని స్థాపించారు ఈ మండలిలో ఆయారాష్ట్రాల ప్రధాన మంత్రులూ, కేంద్రప్రధాని, ప్లానింగ్ కమిషన్‌సభ్యులూ వుంటారు.

భారత సరిహద్దులో పాక్ సేనల కేంద్రీకరణ: కదలిక

పార్లమెంటులో ప్రశ్నలకు నెహ్రూ జవాబు

న్యూఢిల్లీ, నవంబరు 10 ఇండో-పాక్ సరిహద్దుల్లో పాకిస్తాన్ సైన్యాల కేంద్రీకరణాన్ని గూర్చి, కదలికలను గూర్చి నేడు పార్లమెంటులో సభ్యులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ఈ ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రధాని నెహ్రూ అటువంటి సమాచారం పాకిస్తాన్ చేస్తున్నమాట నిజమేనని అంగీకరించారు ఇక ఈవిషయంపై పాకిస్తాన్‌కు బ్రాయగా, దొంగవ్యాపారాన్ని అరికట్టడం కోసం ఈపనుల చేస్తున్నట్లు సమాధానం వచ్చిందని ప్రధాని మరికొన్ని ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు

అయితే భారతప్రభుత్వం స్వదేశ రక్షణార్థం ఎట్టిచర్యలు అవలంబిస్తున్నది అని సభ్యులు ప్రశ్నించగా, ఆవిషయాన్ని తాను ఇప్పుడేమీ చెప్పదలచుకోలేదని నెహ్రూ సమాధానం ఇచ్చారు

114 ఏళ్లవృద్ధు మరణం

న్యూఢిల్లీ నవంబర్ 9 ఢిల్లీనగరపు పండుముసిలి లాల్‌చంద్ నేడిక్కడ మరణించాడు ఇతని వయస్సు 114 సంగీలు ఇతనికి అనేక మంది సంతానం, మనుమలు, మునిమనుమలు ఉన్నారు

రాజకీయాలు భారత అధ్యక్షుడుగా ఎన్నిక అయినప్పుడు ఢిల్లీ పౌరులు చేసిన సన్మాన సభలో లాల్‌చంద్ రాష్ట్రపతికి పూలదండలు వేసి పర్కొనారు

రాష్ట్రపతి అనారోగ్యం

లక్నో నవంబరు 9 రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నిన్న స్వల్ప అనారోగ్యంతో బాధపడారు గత రాత్రి నిద్ర పరిశాలేక కొంచం కష్టపడినప్పటికి ఈవేళ మాత్రం చాలా హాయిగానే ఉన్నారనీ, జ్వరం నెమ్మదిగా తగ్గుతున్నదనీ రాష్ట్రపతి మిలిటరీ సెక్రటరీ మేజర్ జనరల్ చటర్జీ నేడు మధ్యాహ్నం విలేకరులకు తెలియజేశారు

దీనివల్ల ఏర్పడ్డ బలహీనత మూలముగా రాష్ట్రపతి కార్యక్రమంలో కొన్నిమార్పులు జరగవచ్చునని అయితే రేపు అలహాబాదుకుమాత్రం మొదట అనుకున్న ప్రకారమే వెడతారనీ తెలుస్తున్నది

'ప్రణాళిక అమలుకాలంలో కంట్రోళ్లు వుండితీరాలి'

లేకపోతే ధరలు పెరిగి పథకాచరణకే ముప్పు ఏర్పడుతుందని ప్రధాని నెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబరు 9 ప్రస్తుత సమయమున ముఖ్యంగా పంచవర్ష ప్రణాళికను అమలుజేసే కాలంలో, కంట్రోలు పూర్తిగా తొలిగించే విధానమునకు ప్రధాని నెహ్రూ నేడు తీవ్రమైన విముఖత్వాన్ని వెల్లడించారు 'కొంత కంట్రోలు లేనిది ఏ పథకమైనా సరే సరిగా పనిచేయదు కంట్రోలు లేకపోతే ధరలు పెరిగే అవకాశం వున్నది ధరలు పెరగడం వల్ల పథకాన్ని అమలు చేయడం దుర్ఘటమవుతుంది' అని ప్రధాని అన్నారు

నేటి జాతీయాభివృద్ధి సంఘసభలో ఆహారపదార్థాలపై కంట్రోలు తొలగించేవిషయమై జరిగిన చర్చలో ప్రధాని ఈ క్రిందివిధంగా ఉపన్యసించారు: "ఈ ముఖ్య సిద్ధాంతాన్ని అంగీకరించాలి ఇది అలావుండగా కంట్రోలు ఎంతవరకు ఉండాలి, ఏ దశలో కంట్రోలు తొలగించవచ్చు అనే విషయం నిర్ణయించడం కష్టము దేశమంతట పూర్తిగా కంట్రోలు తొలగించడం ప్రమాద భూయిష్టము కంట్రోలు పూర్తిగా తొలగిస్తే పరిస్థితులు తారుమారై, మన వ్యవస్థకే ధిక్కారకలిగి, మనం అదుపులో వుంచలేని దుస్థితులు విజృంభించవచ్చును 1948 పంథ్ ముందు మనము కంట్రోలు తొలగించాము తత్ఫలితంగా ధరలు మిన్నుముట్టాయి కొన్ని నెలలైన తరువాత తిరిగి కంట్రోలు అమలు చేసినప్పటికీ కంట్రోలు తొలగించినందువల్ల కలిగిన నష్టాలనుండి చాలా కాలంవరకు ప్రజలు తేరుకోలేగు ధరలు తొందరగా పెరుగుతవి తొందరగా తగ్గవు ఈ విషయాన్ని సభ్యులు మరచిపోగూడదు రెండవది పంచవర్ష ప్రణాళికను సమర్థవంతమైన అమలు జేసేకాలంలో సంఘ విద్రోహశక్తులను పొద్దుపుచ్చేంతవరకు అదుపులో వుంచాలి తెలిసిన జాడ సంఘవిద్రోహంగా చెలరేగుచేస్తే కానవచ్చడం మనం అంగీకరిస్తామో ఇది అలా వుండగా ధరలను అదుపులో పెట్టితే గాని యింకా దేనిని మనం అదుపులో పెట్టలేము కంట్రోలు తొలగించినందువల్ల కష్టాన్ని అమలుచేయడానికి కావలసిన ఖర్చు అంచనాకు మించితే పథకంలో కొంతభాగమైనా భారత ప్రభుత్వము, రాష్ట్రీయ ప్రభుత్వాలు అమలులో చేయవలసివుంటే కంట్రోలు అమలులో వున్న 3 పంథ్ రెక్కలను బట్టి తూచి ఉత్పత్తి తగలేదనే విషయం విదితమవుతుంది అనేక రంగాల్లో ఉత్పత్తి పెరిగింది ఇంకో విషయము, కంట్రోలు లేకపోతే మన దేశంలో దొంతర ఉత్పత్తి అవుతుందో తెలియకపోవడం వల్ల విదేశాలనుండి దొంతర ధాన్యం తెప్పించుకోవాలో నిర్ణయించడానికి వీలులేదు ఆహార పదార్థాల ఉత్పత్తికి సంబంధించిన రెక్కలను ప్రవేశపెట్టకపోతున్నారు త్వరలో ఈ విషయాన్ని రాష్ట్రాల ఆహారశాఖ మంత్రులు చర్చిస్తారు."

ప్రపంచబ్యాంకు ఋణానికి ప్రభుత్వ హామీ

పార్లమెంటులో బిల్లు

న్యూఢిల్లీ, నవంబర్ 10: పారిశ్రామిక పెట్టుబడి కార్పొరేషనుకు ప్రపంచ బ్యాంకు ఇవ్వదలచిన అప్పుకు భారతప్రభుత్వం హామీ ఇవ్వటానికి వీలుగా ఆ కార్పొరేషన్ చట్టాన్ని సవరిస్తూ ఆర్థికమంత్రి దేశముఖ్ నేడు పార్లమెంటులో ఒక బిల్లును ప్రతిపాదించారు

ఈ బిల్లునిబట్టి ఈ కార్పొరేషన్ పారిశ్రామిక సంస్థలకు ఇచ్చే అప్పు గరిష్ట మొత్తం పెంచబడుతుంది

'ధర్మవరం దొమ్మీ' కేసులో 20 ముద్దాయిలకు సెషన్స్ విచారణ

ప్రాథమిక దర్యాప్తు అనంతరం ధర్మవరం సబ్ మేజస్ట్రేటు ఉత్తరువు

(స్వకీయ విలేఖరి)

అనంతపురం నవంబరు 9: 'ధర్మవరం దొమ్మీ' అనే కేసులో నిందితులైన ఆ వెంకటరెడ్డి ప్రభృతులు 20 మందిని, ప్రాథమిక దర్యాప్తు అనంతరం, సెషన్సుకు కమిట్ చేస్తూ ధర్మవరం సబ్ మేజస్ట్రేటు నిన్న ఉత్తరువు వేశారు మరి ముగ్గురు నిందితులను వదిలివేశారు నిన్న మేజస్ట్రేటు ఉత్తరువు వినేందుకు వచ్చిన ప్రజలతో కోర్టు హాలు కిట కిటలాడిపోయింది నిందితులపై, కర్రలు, బందిపోటు, దోపిడీ, ధర్మవరం ప్రముఖ వ్యాపారస్థుడు ఎన్ లక్ష్మీనారాయణను ఫిబ్రవరి 22 న గాయపరచుట, వంత ప్రయత్నించుట అను నేరము లారోపించబడినవి నిందితులందరూ, హైకోర్టు ఇదివరలో బెయిలు చేసిన ప్రకారం, జామీనుపై వుండడానికి అనుమతి ఇచ్చారు

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం కేసు వివరాలివి ఒకటవ ముద్దాయి వె వెంకటరెడ్డి (పూర్వం ఎం ఎల్ సి) జనరల్ ఎన్నికలలో ధర్మవరం నియోజక స్థానం నుంచి ముద్దాయి కాదనబడిన కాంగ్రెసు అభ్యర్థిగా ప్రజాపార్టీ అభ్యర్థి కాకాటి శ్రీనివాసులతో పోటీ చేసి ఓడిపోయాడు ఫిర్యాదీ ఎం లక్ష్మీనారాయణ ఒకటవముద్దాయి ఓటమికి కృషి చేశాడు ఎన్నికల అనంతరం ఫిర్యాదీ తనకు ఒకటి, రెండు, మూడు ముద్దాయిలు (అన్నదమ్ములు) బాకీపున్న సొమ్మును చెల్లించాలని ఒత్తిడిచేశాడు దానిమీదట ముద్దాయిలు ముగురూ ఫిబ్రవరి 10-వ అనంతపురంలోనూ, 18 వ కూల్యవంతంలోనూ సమావేశమై, ఫిర్యాదీనికుటుంబానికి, అతని కాకాళ్ళకాలను మాయం చేయడానికి తీవ్రతలపన్నారు. ఆ ప్రకారం 22 రాత్రి మిగతా ముద్దాయిలతోకలసి ఫిర్యాదీ ఇంటిపై దాడిచేసి ఆయన కుటుంబంలోని వారిని గాయపరిచి, వగలు, కాకాళ్ళకాలుగల ట్రంకుపెట్టె దొంగిలించి, ఫిర్యాదీని చంపడానికి యత్నించారు

మేజస్ట్రేటుగారు తమ ఉత్తరువులో 1, 18, 20, 21 ముద్దాయిలపై నేరం ఆధారం వున్నదనీ, వారి తరుపుసాక్ష్యం విని నమ్మడమో, నమ్మక పోవడమో సెషన్స్‌కోర్టువారు నిర్ణయించవచ్చునని అభిప్రాయపడ్డారు కర్రలు, బందిపోటు ఫిర్యాదని గాయపరచుట హత్యచేయ యత్నించుట అనే ఆరోపణలకు సంబంధించినంత వరకూ ప్రాసిక్యూషన్ వాదాన్ని ఋజువు చేసుకునానికి తగినంత ఆధారం కలదన్నారు. అప్రూవరుగా మారిన ఎరికలప్ప క్రాసు పరీక్షలో పెనక్కు పోయాడన్న ఒక్క అంశం ప్రాసిక్యూషన్ వాదాన్ని భంగపరచదనీ, అతడు చెప్పిన ముఖ్యాంశాలు ఇతర సాక్షులచే బలపరచబడినవనీ కూడా అన్నారు

తర్వాతి 1, 2, 8, ముద్దాయిలు నేరం చేయ పూనుకోవడంలో ఉద్దేశం గురించి ఇల్లా అభిప్రాయం వెల్లడించారు ఈ విషయమై ఫిర్యాదీ చెప్పినదే కాక ఇతరు సాక్షులు చెప్పనది కూడా వున్నది జనరల్ ఎన్నికలలో ముద్దాయి కాదనబడిన ధర్మవరం విజయస్థానంనుంచి 1 వ ముద్దాయి వె వెంకటరెడ్డి) కాంగ్రెస్ తరుపున పోటీ చేసిన సంగతీ, కాకాట్టి శ్రీనివాసులు ప్రజాపార్టీ తరుపున పోటీ చేసిన సంగతీ అంగీకరించినవే, రిజల్టు లోగల హెచ్చుతగ్గుల్ని బట్టి 1 వ ముద్దాయి మొదటి ఫిర్యాదీవద్దకు వెళ్ళి ఆయనను సహాయంకోరినట్టూ, ముద్దాయి ప్రత్యర్థికి అంతకుముందే కాగ్దానంచేసినందున ఫిర్యాదీముద్దాయికి సహాయం చేయనిరాకరించినట్లు ధర్మవరంలో ఇతరు అంకాళూడా శ్రీనివాసులుకే సహాయం చేస్తారని చెప్పినట్లు స్పష్టపరుస్తున్నది ఫిర్యాదీ కుటుంబంతో తమకుగల చిరకాల స్నేహదృష్ట్యా ఇది 1 వ ముద్దాయికి విధ్వంసాలు చేసినవుం కాని ఫిర్యాదీ! వముద్దాయికి సహాయం చేయకపోవడమే కాక, ప్రజాపార్టీ అభ్యర్థిని బలపరుస్తూ కృషి చేసినట్లు సాక్ష్యం వల్ల కనబడుతోంది తుదకు ఎన్నికలలో శ్రీనివాసులు 1 వ ముద్దాయిపై 16 వేల మెజారిటీతో గెలుపొందాడు ఈ ఓటమివల్ల 1 వ ముద్దాయికి క్రమశిక్షాభంగం ధనక్షయం కలిగింది ఓటమిని 'ఆటగోటి' గానే తీసుకొన్నానని ముద్దాయి అన్న ప్పటికీ ఇతర దేశాలలో ఎట్లావున్నా, భారతదేశంలో మాత్రం ఇంతవరకూ కలిగిన అనుభవాన్ని బట్టి, ఎన్నికలలో ఓటమిని 'ఆటగోటి' తనంగా స్వీకరిస్తూ

(శేష పేజీ చూడుడు)

రాష్ట్రముఖ్యమంత్రులు, ప్రదేశ కాంగ్రెస్ నాయకుల సమావేశాలు

విధాన సమన్వయానికి తరచూ జరగాలని అధిష్ఠానవర్గ సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 9; కాంగ్రెసు కార్యకలాపాలలోనూ, శాసనసభ నిర్మాణంలోనూ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలకూ, రాష్ట్ర ప్రభుత్వాలకూ సమన్వయాన్ని ఏర్పరిచే నిమిత్తం, రాష్ట్ర ముఖ్యమంత్రులూ, ఆయా రాష్ట్రాలలోని ప్రదేశ్ కాంగ్రెస్ నాయకులూ తరచుగా సమావేశమవుతూ ఉండాలని కాంగ్రెస్ కార్యవర్గం నేడు సూచించింది

ఈ రెండు అంగాలూ సమన్వయం కుదరటమన్నది క్రమక్రమంగా ఆచరణలో సాంప్రదాయాలన్నవి ఏర్పడి, తగిన ఏర్పాట్లు ఆవిధంగా జరగాలన్న అభిప్రాయాన్ని కార్యవర్గం వెల్లడించింది

కార్యవర్గం నేడు ఒక కొత్త ఎన్నికల కమిటీని అదనపు అధికారాలతో నియమించింది కాంగ్రెసు సంఘాల నియమాలను నిర్ణయించటానికి కాక, ఎన్నికల నిర్వహణను తనిఖీచేసే అధికారంకూడా ఈ కమిటీకి ఇవ్వబడ్డది ఇందులో జగ్జీవనరాం, లాల్ బహదూర్ శాస్త్రి, యు ఎస్ మల్లయ్య, ఎస్ ఎన్ అగర్వాల్, డి కె బరూవా, అమలోక్ చంద్, బలవంతరాయ్ మెహతాగార్లు ఉన్నారు పశ్చిమ బెంగాలుకు ఒక ఎన్నికతగాదాల ట్రిబ్యునల్ కూడా ఏర్పాటుచేయబడ్డది

కాంగ్రెసు శాసన సభ్యులు ఎపోనిమేట్ సభ్యత్వానికి గడువులోపల దరఖాస్తు పెట్టకపోవడం వల్ల పోయిన సందర్భాల్లో నియమాలను పడలించాలని ఒక సూచనరాగా, దానిని కార్యవర్గం ఆమోదించలేదని తెలుస్తున్నది

ఫ్రెంచి విధానంపై సమితిలో దాడులు

ట్యూనిస్‌లోని ఫ్రెంచి రెసిడెంట్ ఆక్రోశం

ట్యూనిస్, నవంబరు 9 సమితిలో ఫ్రాన్సుమీద జరుగుతున్నటు వంటి దాడులను పిరికి దాడులని బుద్ధితక్కువ దాడులని వర్ణిస్తూ ట్యూనిస్‌లో ఫ్రెంచి రెసిడెంటు జనరల్‌గా పనిచేస్తున్న కాంట్ జాన్ డిపాలెట్లా ఒక ఉపన్యాసం ఇచ్చారు

సమితిలో ఫ్రాన్సు గుణగణాలను గూర్చి విన్పిస్తున్న విమర్శనలను తెలిసి పట్టించుకోవద్దని ఈ కాంట్ ట్యూనీషియన్‌లను హెచ్చరించారు పిరంతామనకు విరోధులు వారిమాటలు అతి అపవిత్రమైనవి ఫ్రెంచివారు, ట్యూనీషియన్‌లు కలిసి పనిచేస్తే జరిగే మంచి కార్యాలను చూడలేక వీరు ఇటా పోట పొరపేసుకుంటున్నారు వారి మాటలు వినబోకండి అంటూ ఆయన ఈ ఉపన్యాసాన్ని పొగిరాడు

ట్రేడ్‌యూనియన్‌ల విజ్ఞప్తి

అంతర్జాతీయ స్వతంత్ర ట్రేడ్ యూనియన్‌ల కాన్ ఫెడరేషన్‌వారు ఫ్రాంకో ట్యూనీషియా సమస్యను గూర్చి సమితికి ఒకవిజ్ఞప్తి చేసారు ఈ సమస్యను పరిష్కరించడానికి ఒక సౌహార్దసంఘాన్ని నియమించవలసిందని వీరు సమితిని కోరారు ట్యూనీషియా ప్రజల కోర్కెలను పాటించడం ఫ్రెంచి ప్రభుత్వానికి ఇంకా ఇష్టం ఎంతమాత్రంలేదు అందువల్ల సమితి ఒక సౌహార్ద సంఘాన్ని నియమించి ఇండోనీషియా సమస్యను పరిష్కరించినట్లు ఈ సమస్యనూడా పరిష్కరించాలి అని వీరు ఈ విజ్ఞప్తిలో సమితి విన్నవించుకున్నారు ఈ విన్నపాన్ని వీరుసమితిలో సభ్యత్వంవున్న ప్రతినిధి ప్రతినిధివర్గానికి పంపారు

వాయకుల సమావేశాలు

విధాన సమన్వయానికి తరచూ జరగాలని అధిష్ఠానవర్గ సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 9; కాంగ్రెసు కార్యకలాపాలలోనూ, శాసనసభ నిర్మాణంలోనూ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలకూ, రాష్ట్ర ప్రభుత్వాలకూ సమన్వయాన్ని ఏర్పరిచే నిమిత్తం, రాష్ట్ర ముఖ్యమంత్రులూ, ఆయా రాష్ట్రాలలోని ప్రదేశ్ కాంగ్రెస్ నాయకులూ తరచుగా సమావేశమవుతూ ఉండాలని కాంగ్రెస్ కార్యవర్గం నేడు సూచించింది

ఈ రెండు అంగాలూ సమన్వయం కుదరటమన్నది క్రమక్రమంగా ఆచరణలో సాంప్రదాయాలన్నవి ఏర్పడి, తగిన ఏర్పాట్లు ఆవిధంగా జరగాలన్న అభిప్రాయాన్ని కార్యవర్గం వెల్లడించింది

కార్యవర్గం నేడు ఒక కొత్త ఎన్నికల కమిటీని అదనపు అధికారాలతో నియమించింది కాంగ్రెసు సంఘాల నియమాలను నిర్ణయించటానికి కాక, ఎన్నికల నిర్వహణను తనిఖీచేసే అధికారంకూడా ఈ కమిటీకి ఇవ్వబడ్డది ఇందులో జగ్జీవనరాం, లాల్ బహదూర్ శాస్త్రి, యు ఎస్ మల్లయ్య, ఎస్ ఎన్ అగర్వాల్, డి కె బరూవా, అమలోక్ చంద్, బలవంతరాయ్ మెహతాగార్లు ఉన్నారు పశ్చిమ బెంగాలుకు ఒక ఎన్నికతగాదాల ట్రిబ్యునల్ కూడా ఏర్పాటుచేయబడ్డది

కాంగ్రెసు శాసన సభ్యులు ఎపోనిమేట్ సభ్యత్వానికి గడువులోపల దరఖాస్తు పెట్టకపోవడం వల్ల పోయిన సందర్భాల్లో నియమాలను పడలించాలని ఒక సూచనరాగా, దానిని కార్యవర్గం ఆమోదించలేదని తెలుస్తున్నది

బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు విదేశాంగమంత్రుల చర్చలు

ప్రధాన సమస్యలపై సమాలోచనలు

న్యూయార్క్, నవంబరు 9 బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు ఈ దేశాల విదేశాంగ మంత్రులు సమితి ముందుకు వస్తున్న రాజకీయ సమస్యలను గూర్చి సమష్టిగా చర్చలు జరిపారు

వీరి చర్చల్లో ముఖ్యంగా కొరియా సమస్య, ఫ్రాన్స్ లోలాకు ఉత్తర ఆఫ్రికా వ్యవహారాలు ప్రముఖస్థానం వహించాయి

బ్రిటిషు విదేశాంగ మంత్రి ఈడెన్ ముందు ఫ్రెంచి విదేశాంగ మంత్రి పోయిన్‌కారే కలుసుకున్నారు వీరిద్దరు కలిసి ట్యూనీషియా మొరాకో సమస్యలను గూర్చి దీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తున్నది ఈ చర్చలు ముగిసిన అనంతరం డీన్ అచిసన్ వచ్చి, యీ చర్చల్లో పాల్గొన్నారు

అనంతరం ఈ ముగ్గురు కొరియా సమస్యను గూర్చి, ఈ సమస్యను రాజీ మార్గంలో దొట్లా పరిష్కరించుకోవడంపై దాన్ని గూర్చి చర్చించినట్లు తెలుస్తున్నది ఈ చర్చలలో వీరు యీ సమస్యను పరిష్కరించడానికి గాను అనేకమంది సూచించిన మార్గాలను గూర్చిన్నీ ఏషియా రాజ్యాల ప్రతినిధులు ప్రకటించిన ప్రతిపాదనలను గూర్చిన్నీ సమీక్ష చేసినట్లు తెలుస్తున్నది

గంటల పంచాంగం

సంవత్సరం సంవత్సరం కార్తీక బహుళ నవమి - 1952 సంవత్సరం నవంబరు 11 మంగళవారం సంవత్సరం నవమి వ 1-18 మఘ వ 12-31 వర్జ్యం లా 9-27 ల 11-14 వు

బహుళ దశమి నవంబరు 12 బుధవారం బహుళదశమి వ 8 35 పూర్వ వ 8-20 వర్జ్యం లా 11-14 ల 12 59 వు.

ఆంధ్రపత్రిక

ఒకరోజుకు రెండుసార్లు వచ్చునది నవనవ యుద్రించుము తన మనంబున కగి తా పొరుగుల నమర్చుకొనుచు నరయుచును పరమతత్వనవనము నెఱపెన్ (మహాకవివచనము)

సంవత్సరం సంవత్సరం కార్తీక బహుళ నవమి

మంగళవారం

పంచవర్షప్రణాళిక

"పంచవర్షప్రణాళిక ఏ ఒక పక్షానికి చెందింది కాదు ప్లానింగ్ కమిషన్ దేశంలోని ప్రముఖ రాజకీయపక్షాల ప్రతినిధులతో, ఇతర ప్రవీణులతో సంప్రతించి తయారు చేసిన జాతీయపథకం పంచవర్షప్రణాళిక" అని ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ జాతీయాభివృద్ధి సంఘం సమావేశంలో ప్రకటించారు క్రిందటి సంవత్సరం ప్లానింగ్ కమిషన్ ప్రకటించిన ముసాయిదా ప్రణాళికలో చాలా మార్పులు జరిగినట్లుకూడా ప్రధానమంత్రి చెప్పారు

ప్రజాప్రతినిధులతో, ప్రవీణులతో సంప్రతింపులు జరిపి ప్లానింగ్ కమిషన్ ఈ పంచవర్ష ప్రణాళికను ఎంత లోపరహితంగా చేసినప్పటికీ, ఆ పథకం జయప్రదంగా అమలు జరిగి ఆశించిన ఫలితాలు ప్రాప్తించాలంటే ఆ పథకం ప్రజా సామాన్యంలో ఉత్సాహం రేకెత్తించి ప్రజలను కార్యోన్ముఖులను చేయాలి

పంచవర్ష ప్రణాళికలో పేర్కొనబడిన ప్రాజెక్టులు, ఆ ప్రాజెక్టుల నిర్వహణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి ప్రజాభిమతానికి అనుగుణంగా వున్నప్పుడే ప్రజలు పంచవర్ష ప్రణాళిక అమలుకు ఉత్సాహంతో, దీక్షతో పూనుకోగలరు దేశాభివృద్ధికి ఒక పథకం అవసరమని, ఈ కార్యక్రమం ఒక ప్లాను ప్రకారం అమలు జరగాలని ప్రజలు గ్రహించిన మాట వాస్తవమే అయితే ప్రభుత్వం తయారు చేసిన పథకం దేశాభివృద్ధిని సాధించగలదనే విశ్వాసం ప్రజాసామాన్యంలో కలిగాలి

ఇట్టి విశ్వాసం ప్రచారంవల్ల, భారతసేవక సమాజం లాంటి అనధికారసంఘాలస్థాపన వల్ల కలగదు ప్లానింగు కమిషనుగాని, భారతసేవక సమాజంగాని ఎంత ప్రచారం చేసినా ఆంధ్రులకు నందికొండ కంటే కృష్ణా - పెన్నారు ప్రాజెక్టు ఎక్కువ లాభదాయకమనే నమ్మకాన్ని కల్గించగలదా? నందికొండ ప్రాజెక్టు నిర్మాణంతో తమకు ఆర్థికాభివృద్ధి సమకూర్చగల విశ్వాసంతో వున్న ఆంధ్రులకు కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు నిర్మాణానికి సుముఖులుగా చేయడం అంత సులభమైన పనికాదు

ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ గుల్జారీలాల్ నందా ప్రకటించినట్లు, ఇతర సాధనసంపత్తి ఎంత వున్నప్పటికీ ప్రజాసహకారం లభ్యం కాకపోతే పంచవర్ష ప్రణాళిక జయప్రదం కాదు అట్టి సహకారాన్ని సంపాదించడానికి ప్రాంతీయ ప్రాజెక్టుల ఎన్నికలో రాష్ట్రప్రభుత్వాలు ప్రవీణుల అభిప్రాయమూ, ప్రజల అభిమతమూ ఒకేవిధంగా వున్నప్పుడు ఆ వీరాభిప్రాయాన్ని గౌరవించవలసివుండును

పంచవర్ష ప్రణాళికను ఖరారుచేసి ప్రభుత్వం ఈ సంవత్సరాంతంలోగా పార్లమెంటులో ప్రతిపాదింపనున్నది ప్రణాళిక బాబాపు ఖరారు అయినట్లే ప్రధాన మంత్రి చెల్లడించారు ఈ రాష్ట్ర ప్రాజెక్టులకు సంబంధించినంతవరకు ఇప్పటికీఅంత్య నిర్ణయం జరిగినట్లులేదు ఇందుకు కారణం రాష్ట్రప్రభుత్వం కృష్ణా-పెన్నారు, నందికొండ ప్రాజెక్టుల విషయంలో అనుసరిస్తున్న వైఖరే

ఆంధ్రరాష్ట్రం ఏలా నూ పర్పడ్డం లేదు కనీసం ఇంత కాలం వెనుకబడివున్న ఆంధ్ర ప్రాంత అభివృద్ధికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోహదం చేయవలసి వుంటుంది ప్లానింగ్ కమిషన్ వివిధ అనధికారసంఘాలతో జరిపిన సంప్రతింపుల ఫలితంగా కొన్ని మార్పులు చేయడం అవసరమైనట్లు, వివిధ అనధికార సంఘాలు చేసిన ప్రతిపాదనలను పరిశీలించడం అవసరమైనట్లు పండిట్ నెహ్రూ జాతీయాభివృద్ధి సంఘ సమావేశంలో సూచించారు ముదరాసు రాష్ట్రంలోని ప్రాజెక్టుల విషయంలో పార్లమెంటుసభ్యులు, రైతుసంఘాల ప్రతినిధులు అనేక విజ్ఞాపనలను పంపివున్నారు ఈ వారం ఢిల్లీలో జరుగనున్న త్రివర్షసంప్రతింపులలో ప్లానింగ్‌కమిషన్ ఈ విషయాన్నింటినీ గమనించి ఒక నిర్ణయానికి రావలసియుండును

ఇక పంచవర్ష ప్రణాళికను అమలు జరపడంలో అన్నిరాజకీయ పక్షాలవారు ప్రజలను ఉత్సాహపరచి సంపవర్ష ప్రణాళిక కాలుగు సంవత్సరాలలోనే పూర్తిచేయాలనే పట్టుదలతో పని చేయవలసి యుండును ప్రణాళిక మంచి పెద్దల పరిశీలన జరుగవలసినంతగా జరిగింది అమలు చేయవలసిన సమయంలో సూచనలు పూనుకొనక గుణదోష విచారణలోనే కాలయాపన చేసిన దేశాభివృద్ధికి అవరోధాలను కల్పించినట్లవుతుంది ఇతర దేశాల స్థాయికి భారతదేశం రావాలంటే ఇలాంటి పంచవర్ష ప్రణాళికలను మరెన్నింటినో అమలు చేయవలసివుంటుంది ఆ ప్రణాళికలను ఈ ప్రథమ ప్రణాళిక తగిన ప్రాతిపదిక కావలసియుండును

జర్మన్ సరుకుల బహిష్కరణ

అరబ్‌దేశాల రాజకీయ సంఘ నిర్ణయం

కైరో, నవంబరు 9: జర్మన్-ఇజ్రాయిల్ పరిహార ఒప్పందాన్ని ధృవపరిచినట్లయితే అరబ్బీదేశాలు జర్మనీ సరుకులను బహిష్కరిస్తవని అరబ్బీ సమితి రాజకీయ సంఘంవారు నేటి రాత్రి ప్రకటించారు. ప్రధాని జనరల్ నగూబ్ తాజ్‌పుసందిలి జర్మన్ రాయబారిని నేటి రాత్రి రెండవసారి పిలిపించి అరబ్బీలు తీసుకోదలుచున్న చర్యను అయనకు తెలియజేశారు రాజకీయ సంఘ నిర్ణయాలను రేపు రాత్రి ప్రకటిస్తారు అరబ్బీల ఆక్షేపణల విషయమై చర్చలు పూర్తిఅయ్యేవరకు పరిహార ఒప్పందాన్ని జర్మన్ పార్లమెంటుకు నివేదించడం అపుజేయవ జర్మన్ ప్రభుత్వం సిద్ధంగావున్నదని జర్మన్ రాయబారి తెలిపారట! ఈ చర్చలు పూర్తిఅయ్యేవరకు పరిహార ఒప్పందాన్ని జర్మన్ పార్లమెంటుకు నివేదించబడని జర్మన్ కార్యాలయ ప్రతినిధి ఒకరు చెప్పినట్లు బాన్ వార్త చెబుతున్నది.

తెల్ల ఏనుగులు



హుల్దానీలో ఏనుగులతో వ్యవసాయం సాగబోతోంది — నేషనల్ హెరాల్డ్ సౌజన్యంతో

అదీ - ఇదీ - అన్నీ

"రాష్ట్రం వద్దు" అనలేక "ముద్రాసు కావాలి" అనలేక ప్రజలకాంగ్రెసు సంఘం "సాధ్యపడక కాకావర్ణ తప్పించుకుతిరుగువాడుధన్యుడుసుమీ" అన్న విధంగా ఒక తీర్మానంచేసింది

కేసు బోతే పోయింది గాని క్లీయర్ భళేగా జామాంచాడు! అన్నట్లే "రాష్ట్రం రాకపోతే పోయింది గాని కాంగ్రెసు సంఘం మాత్రం శ్రేష్ఠమైన తీర్మానం చేసింది" అన్నారు చాలా మంది

కొందరు పైకి ఈ విధంగా ప్రకటించకపోయినా లోలోపల చాలా సంతోషించారు

అంటే రాష్ట్రం రాకపోవడమే అందరికీ సంతోషకరమైన విషయమన్నమాట!

అలాంటి సందర్భంలో ప్రదేశ్‌కాంగ్రెస్ సంఘం ముద్రాసును ప్రత్యేక రాష్ట్రం చేయమని గాక ముద్రాసురాజధానిగా ఆంధ్ర రాష్ట్రాన్ని తక్షణం ఏర్పాటు చేయాలని తీర్మానించిపుంటే ఇంకా బాగుండేది!

రాజగోపాలాచారిగారి ప్రకటనకు పరిపోస్తు సమాధానం చెప్పినట్లయ్యేది కూడా!

ఈమాటి సమావేశమైనప్పుడు ప్రదేశ్ కాంగ్రెస్ తరఫున తీర్మానం చేయాలి పూర్వ తీర్మానాలను పునరుద్ఘాటిస్తూనే ఈ తీర్మానం చేయవచ్చు వెనక తిరుగ్గానూ ఎదురుకి జ్ఞాపకం గనుక!

* * *

ప్రదేశ్ కాంగ్రెసు ఈ విధంగా తీర్మానంచేయడంవల్ల ఆంధ్ర రాష్ట్రం పూర్తిగా అడుగునపడి పోయింది అని ఆంధ్ర పత్రికలు మాత్రమే విచారించినవి సర్వసహజం గురించి విచారించవలసినది గనుక

తీర్మాన సర్వసహ మంతో నిమిత్తంలేని వారందరూ తీర్మానం అత్యద్భుతంగా వుందని అనడంలో ఆశ్చర్యం లేదు

ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఈ తీర్మానం చేయడంవల్ల రాష్ట్రంవచ్చే ప్రమాదం తొలగిపోయింది అని మంతోషించేవారు కొందరు కలరు పోయి అయితే—

ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఈ తీర్మానం చేయకపోతే రాష్ట్రం వచ్చేదా?

రాష్ట్రం ఎలాగూ వచ్చేది కాదు కాబట్టే ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఈ విధంగా తీర్మానం చేయగలిగింది అని అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిగారు అనుకుంటూనే చెప్పారు

ముద్రాసును వదులుకున్నారనే అపవాదు తమకెందుకు అని కాంగ్రెస్‌వారూ ముద్రాసు ప్రత్యేక రాష్ట్రం కావాలని తీర్మానించారు

నిజం చెప్పాలంటే ప్రదేశ్‌కాంగ్రెసు సంఘం వెనుకటివంగూలు చెప్పని సంగతులు ఏవీ ఇప్పుడు కొత్తగా చెప్పలేదు

నిర్వివాద ప్రాంతాలతో ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటుచేసి తరువాత ముద్రాసు ప్రత్యేక రాష్ట్రంగా చేయమని రంగారావు అధ్యక్షుడుగా వున్న ప్రదేశ్ కాంగ్రెసు సంఘం తీర్మానించింది

ఇప్పుడు సంజీవరెడ్డిగారి సంఘం ముద్రాసును ప్రత్యేక రాష్ట్రంగా చేస్తూ ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటు చేయమన్నది ముందువెనకల లేదా తప్పితే స్థూలంగా 1949 నుంచి ప్రదేశ్‌కాంగ్రెసు సంఘాలు చేస్తూవచ్చిన తీర్మానాలన్నీ ఒక్కటే

ఈ మధ్యనుంచి కొన్ని సవరింపులతో తీర్మానాలు ఇప్పుడు ఈ తీర్మానం చేయాలి పూర్వ తీర్మానాలను పునరుద్ఘాటిస్తూనే ఈ తీర్మానం చేయవచ్చు వెనక తిరుగ్గానూ ఎదురుకి జ్ఞాపకం గనుక!

* * *

ప్రదేశ్ కాంగ్రెసు ఈ విధంగా తీర్మానంచేయడంవల్ల ఆంధ్ర రాష్ట్రం పూర్తిగా అడుగునపడి పోయింది అని ఆంధ్ర పత్రికలు మాత్రమే విచారించినవి సర్వసహజం గురించి విచారించవలసినది గనుక

తీర్మాన సర్వసహ మంతో నిమిత్తంలేని వారందరూ తీర్మానం అత్యద్భుతంగా వుందని అనడంలో ఆశ్చర్యం లేదు

ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఈ తీర్మానం చేయడంవల్ల రాష్ట్రంవచ్చే ప్రమాదం తొలగిపోయింది అని సంతోషించేవారు కొందరు కలరు పోయి అయితే—

ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఈ తీర్మానం చేయకపోతే రాష్ట్రం వచ్చేదా?

రాష్ట్రం ఎలాగూ వచ్చేది కాదు కాబట్టే ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఈ విధంగా తీర్మానం చేయగలిగింది అని అనుకుంటూనే ఈ విధంగా ముదరాసు కాంగ్రెసు సంఘాలలో ఏ అధికారపదవిలోనూ లేనివారు చేయగల్గిందల్లా ఆంధ్రరాష్ట్ర ఉద్యమం జయంకొరకు ప్రార్థించడమే అయితే ప్రార్థనకంటే ఇతరత్రా నేను చేయగలిగింది ఏమైనా వున్నదా అని ఆలోచిస్తున్నాను నాకు తోచినరీతిని సహాయము చేయుటకు వీలున్నదని అనుకుంటున్నాను వీలుంటుందా వుండదా అనేది యుక్తివాదంతో తేలేవిషయం కాదు" అని స్వామి సీతారాం అన్నారు

ఇవ్వాళ సాయంత్రం అక్టోబరు 19 నుండి శ్రీ పొట్టి శ్రీరాములుగారు ఆమరణప్రాయోపవేశము ప్రారంభించుట గురించి ముదరాసు యువజన ఫెడరేషన్ యువజనోద్యమాన కార్యకర్త రావూరి హైకోర్టులోపిటిషన్ జరిగిన బహిరంగ సభలో స్వామిజీ ఉపన్యసించారు శ్రీ బులుసు సాంబమూర్తిగారు అధ్యక్షత వహించారు

శ్రీ పొట్టి శ్రీరాములుగారు అక్టోబరు 19 నుండి "పరిసర ప్రాంతములతో కూడిన ముదరాసు నగరమును ఫీఫ్ కమిషనర్ స్టేటుగ స్థాపించుటకున్నూ ముదరాసు రాజధానిగ గలిగిన ఆంధ్ర రాష్ట్ర నిర్మాణమునకున్నూ ఆమరణ ప్రాయోపవేశం ప్రారంభించారు.

స్వామి సీతారాం ఉపన్యాసంలో ఇంకా ఇల్లా అన్నారు: "ఏ కార్యమునైనా సాధించుటకు రెండు మార్గాలున్నాయి హింసామార్గము అహింసామార్గము హింసామార్గము అనగా దలచినవారు రక్త రక్తాల ఆయుధములు పూనవలసి వస్తుంది అహింసామార్గమునకు పోవుటకు వీలులేదు పరికరములులేవు తర్కించుటకు సమస్సులో సంకల్పంలేదు ఉపయోగించినా గెలిచేట్లేదు అహింసా మార్గములో ప్రాయోపవేశమువరకు వీలవుతుంది కాని ఉపవాసము, ప్రాయోపవేశం అందరూ చేయదగినవికావు ఆంధ్రరాష్ట్ర సంపాదన విషయంలో శ్రీపొట్టి శ్రీరాములుగారు మూడు వారముల నుండి ప్రాయోపవేశం చేస్తున్నారు నాల్గవ వారం ప్రారంభమైంది వారి కార్యక్రమంతోపాటు సామాన్యజనం చేయవలసినదనివుంది శ్రీరాములుగారి తరపున భరించుకొనే యని వ్యక్తిగ సమస్తిగ ప్రార్థనలు చేయవచ్చును ప్రార్థన ఎంత నమ్రతతో చేయబడుతుందో అంత ప్రయోజనం వుంటుంది ఈవిషయంలో మనము చేయవలసిన కర్తవ్యం ఏమిటి ఆనేది ఆలోచించుకోవాలి ఈ విషయంలో భారతీయులందరికంటే ఆంధ్రులకు ప్రత్యేక కార్యత వుంది ఆంధ్రరాష్ట్ర సంపాదన నిమిత్తం కావలసిన త్యాగశక్తి కార్యరాశి కొంత పనిచేయవచ్చని సూచించియున్నారు కాని అందరూ ఆచరించాలి కొందరు ఆచరించారు కొంతఫలితం కలిగింది ఆంధ్రశాసనసభనుండి ఎన్నుకోబడిన 143 అసెంబ్లీ సభ్యులు, 24 కౌన్సిల్ సభ్యులు కావలసిన సభలో కార్యక్రమము మాతృభావాలతో జరిపించాలని సూచించాను నేను కావలసిన్నుడను కాను కాంగ్రెసు సంస్థలో అధికారిని కాను నేను చేయగల్గింది ప్రార్థించడమే ప్రార్థనకంటే ఇతరత్రా నేను చేయగలిగినదని నేనుండాయని ఆలోచిస్తున్నాను కాబట్టే-చిరరీతిని సహాయము చేయుటకు వీలవుతుందని అనుకుంటున్నాను వీలవుతుందా లేదా అనేది యుక్తివాదంతో తేలేవిషయం కాదు కనుక ఈ సమయంలో అత్యంగ తీర్మానము చేయటం, సభలు చేయటం, ప్రచారం చేయటమే గాక ఇతర మార్గములను అన్వేషించాలి మన జీవితమే త్యాగముతో కూడుకొని వుంది త్యాగపరిమితినిబట్టి ఫలితంవుంటుంది శ్రీ పొట్టి శ్రీరాములుగారు ఆవిధంగ త్యాగమునకు పూనుకున్నారు మీ రందరు చేయవలసినంత త్యాగముచేస్తే తోడ్పడాలి శ్రీ శ్రీరాములుగారి పుణ్యమం జయప్రదమగాగలదని ప్రార్థిస్తున్నాను"

శ్రీ త్యాగపరులు లక్ష్మీ నారాయణగారు మాట్లాడుతూ ముదరాసును ఫీఫ్ కమిషనర్ రాష్ట్రంగ ఏర్పాటుచేయు విషయంలో ఏకగ్రీవాభిప్రాయం ఏర్పడినట్లు కనబడుతున్నదనీ ఇటీవల ప్రదేశ్ కాంగ్రెసుముదరాసును ప్రత్యేక రాష్ట్రంగ చేయాలని తీర్మానించిందనీ కాని ఆంధ్ర రాజధాని విషయమై అభిప్రాయం ప్రకటించలేదనీ కాబట్టే అట్లు చేయబడిందనీ అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు తీర్మానము సమర్థించి ఆంధ్రులకు ముదరాసుకు గలుగులోపాల్చివస్తే పరిహారం కోరే హక్కుకూడ పోయింది ముదరాసు ఆంధ్ర రాజధానిగ లేకపోతే కానిని ఫీఫ్ కమిషనర్ రాష్ట్రం చేసిన ప్రయోజనం అంతా పోతుంది ముదరాసు ఫీఫ్ కమిషనర్ రాష్ట్రముగ ఏర్పాటు కానిదానిని ఆంధ్ర రాష్ట్రమునకు రాజధానిగ కూడ చేయాలని శ్రీ లక్ష్మీనారాయణగారు అన్నారు

శ్రీ పోతే నారాయణ రావుగారు అబలకు కేంద్ర ప్రభుత్వంలో బలము వుండటం వల్లనూ మనలో ఏకాభిప్రాయం లేకపోవుటవల్లనూ రాష్ట్రం ఏర్పడకుండా వుందని అన్నారు

శ్రీ పొట్టి శ్రీరాములుగారు చేస్తున్న కృషి చాల ముఖ్యమైంది వారిని గురించి మిత్రులు చెప్పియున్నారు ముఖ్యంగ ఈ విషయమై వారి కర్తవ్యం ఏమి? ముదరాసు పౌరులు నిర్ణయించుకోవాలి కనుక స్వామివారు ఉపన్యాసం చేసినప్పుడు అందరూ ఏకగ్రీవాభిప్రాయం ప్రకటించినా రాష్ట్రం రాలేదు ఇప్పుడూ వస్తుందనే నమ్మకం లేదు దీనికి అరవవారి కలహపు కారణము కాంగ్రెసువారు కూడ ముదరాసు విషయమై అభిప్రాయాలు మార్చుకుంటున్నారు అని చాల సంతోషమైన సంగతి ముదరాసు ప్రాముఖ్యం తగ్గకుండా వుంటే ఆంధ్ర అరవ రాజధానులు ఇక్కడే వుండవచ్చును ఏమైనా వాయవలందరు స్వల్ప అభిప్రాయభేదములను వదిలి ఏకాభిప్రాయమునకు రావాలి ఆంధ్రజాతిని సభ్యత్వులంతటు రాష్ట్రం ఏర్పడే వరకు ఆగిపోయి కొనుట కాదు అని అంటే రాష్ట్రంవెంటనే ఏర్పడుతుందని నా అభిప్రాయం ఎటువంటి త్యాగమైనా చేసి శ్రీ శ్రీరాములుగారి ప్రాణము లను కాపాడుట ఎంతైనా అవసరం అని నాకాయన కాళుగారన్నారు

పొంబూరు శ్రీగారు ప్రభుకరరాములుగారు ప్రారంభించిన ఈ మహాయజ్ఞము సాగితీరుతుందని ప్రజలు మాత్రం తమ కర్తవ్యమును నెరవేర్చాలని శ్రీ నేతిబలపతిగారు అన్నారు కృష్ణా పెన్నారు ప్రాజెక్టు పట్టేవరకు రాజగోపాలాచారి, అరవలు రాష్ట్రమునకు అడ్డు తగులుతూనే వుంటారని అన్నారు

జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సుబ్బయ్య శెట్టి మాట్లాడుతూ ముదరాసు లేకుండా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడుట దుర్లభమని అందుకొరకే శ్రీరాములుగారు ప్రాయోపవేశం చేస్తున్నారన్నారు వారి ప్రాయోపవేశం గురించి ప్రదేశ్ కాంగ్రెసు తీర్మానం చేయకపోవటం శోచనీయమన్నారు.

శ్రీ పి పోమసుందరరావు, శ్రీ సుంకద్రమ్మ, శ్రీ తాళేపల్లి శంకరశాస్త్రి శ్రీ శేషబాలా శాస్త్రి శ్రీ సుల్లాద యజ్ఞనారాయణ, యస్ ఆర్ సుబ్బన్నాయుడు తీర్మానమును బలపర్చారు.

తరువాతి సభలో తాళ్లపాలెం తీర్మానం ఏకగ్రీవముగా ఆమోదించబడింది

"పరిసర ప్రాంతములతో కూడిన ముదరాసు నగరమును ఫీఫ్ కమిషనర్ రాష్ట్రముగను, ముదరాసు రాజధానిగ గల ఆంధ్రరాష్ట్రమును స్థాపించుటకు ప్రాయోపవేశ దీక్షను ప్రారంభించిన సందర్భ శ్రీరాములుగారిని అభినందిస్తూ రాష్ట్రమును ఏర్పాటు చేయుటకు ఏకగ్రీవాభిప్రాయం అవసరమని ప్రధాన మంత్రి పదేపదే చెప్పుకున్నందున ముదరాసు భవిష్యత్ విషయమై ఒక తప్పనిసరిగా కావలసిందని ఆంధ్రమహిళా కార్యకర్తలు ఈ సభ వారు విజ్ఞప్తిచేస్తున్నారు"

శ్రీ యస్ శర్మ, శ్రీ కె నాగరాజాగార్లు కార్యకర్తత్వమున యువకులు చాలమంది కొత్తవులువాచిడి సుండి నగర సంకీర్తనము ప్రారంభించి గోవిందప్పకార్యకర్త పిఠి, కైలాబజార్, హైకోర్టు లీచ్ ద్వారా నాగేశ్వర థియేటర్‌లోని మహిళా సభా స్థలికి వచ్చారు

'త్యాగం చేస్తేనే దానికి తగిన ఫలితం లభ్యమవుతుంది'

ఆంధ్రరాష్ట్రసాధనకు సాగిస్తున్న కార్యక్రమంపై నగర సభలో స్వామీసీతారాం ఉద్బోధ

ముదరాసు, నవంబరు 9 "నేను శాసనసభా సభ్యుడనుగాను కాంగ్రెసు సంస్థలో ఏ అధికార పదవిలోనూలేను నేను చేయగల్గిందల్లా ఆంధ్రరాష్ట్ర ఉద్యమం జయంకొరకు ప్రార్థించడమే అయితే ప్రార్థనకంటే ఇతరత్రా నేను చేయగలిగింది ఏమైనా వున్నదా అని ఆలోచిస్తున్నాను నాకు తోచినరీతిని సహాయము చేయుటకు వీలున్నదని అనుకుంటున్నాను వీలుంటుందా వుండదా అనేది యుక్తివాదంతో తేలేవిషయం కాదు" అని స్వామి సీతారాం అన్నారు

ఇవ్వాళ సాయంత్రం అక్టోబరు 19 నుండి శ్రీ పొట్టి శ్రీరాములుగారు ఆమరణప్రాయోపవేశము ప్రారంభించుట గురించి ముదరాసు యువజన ఫెడరేషన్ యువజనోద్యమాన కార్యకర్త రావూరి హైకోర్టులోపిటిషన్ జరిగిన బహిరంగ సభలో స్వామిజీ ఉపన్యసించారు శ్రీ బులుసు సాంబమూర్తిగారు అధ్యక్షత వహించారు

శ్రీ పొట్టి శ్రీరాములుగారు అక్టోబరు 19 నుండి "పరిసర ప్రాంతములతో కూడిన ముదరాసు నగరమును ఫీఫ్ కమిషనర్ స్టేటుగ స్థాపించుటకున్నూ ముదరాసు రాజధానిగ గలిగిన ఆంధ్ర రాష్ట్ర నిర్మాణమునకున్నూ ఆమరణ ప్రాయోపవేశం ప్రారంభించారు.

స్వామి సీతారాం ఉపన్యాసంలో ఇంకా ఇల్లా అన్నారు: "ఏ కార్యమునైనా సాధించుటకు రెండు మార్గాలున్నాయి హింసామార్గము అహింసామార్గము హింసామార్గము అనగా దలచినవారు రక్త రక్తాల ఆయుధములు పూనవలసి వస్తుంది అహింసామార్గమునకు పోవుటకు వీలులేదు పరికరములులేవు తర్కించుటకు సమస్సులో సంకల్పంలేదు ఉపయోగించినా గెలిచేట్లేదు అహింసా మార్గములో ప్రాయోపవేశమువరకు వీలవుతుంది కాని ఉపవాసము, ప్రాయోపవేశం అందరూ చేయదగినవికావు ఆంధ్రరాష్ట్ర సంపాదన విషయంలో శ్రీపొట్టి శ్రీరాములుగారు మూడు వారముల నుండి ప్రాయోపవేశం చేస్తున్నారు నాల్గవ వారం ప్రారంభమైంది వారి కార్యక్రమంతోపాటు సామాన్యజనం చేయవలసినదనివుంది శ్రీరాములుగారి తరపున భరించుకొనే యని వ్యక్తిగ సమస్తిగ ప్రార్థనలు చేయవచ్చును ప్రార్థన ఎంత నమ్రతతో చేయబడుతుందో అంత ప్రయోజనం వుంటుంది ఈవిషయంలో మనము చేయవలసిన కర్తవ్యం ఏమిటి ఆనేది ఆలోచించుకోవాలి ఈ విషయంలో భారతీయులందరికంటే ఆంధ్రులకు ప్రత్యేక కార్యత వుంది ఆంధ్రరాష్ట్ర సంపాదన నిమిత్తం కావలసిన త్యాగశక్తి కార్యరాశి కొంత పనిచేయవచ్చని సూచించియున్నారు కాని అందరూ ఆచరించాలి కొందరు ఆచరించారు కొంతఫలితం కలిగింది ఆంధ్రశాసనసభనుండి ఎన్నుకోబడిన 143 అసెంబ్లీ సభ్యులు, 24 కౌన్సిల్ సభ్యులు కావలసిన సభలో కార్యక్రమము మాతృభావాలతో జరిపించాలని సూచించాను నేను కావలసిన్నుడను కాను కాంగ్రెసు సంస్థలో అధికారిని కాను నేను చేయగల్గింది ప్రార్థించడమే ప్రార్థనకంటే ఇతరత్రా నేను చేయగలిగినదని నేనుండాయని ఆలోచిస్తున్నాను కాబట్టే-చిరరీతిని సహాయము చేయుటకు వీలవుతుందని అనుకుంటున్నాను వీలవుతుందా లేదా అనేది యుక్తివాదంతో తేలేవిషయం కాదు కనుక ఈ సమయంలో అత్యంగ తీర్మానము చేయటం, సభలు చేయటం, ప్రచారం చేయటమే గాక ఇతర మార్గములను అన్వేషించాలి మన జీవితమే త్యాగముతో కూడుకొని వుంది త్యాగపరిమితినిబట్టి ఫలితంవుంటుంది శ్రీ పొట్టి శ్రీరాములుగారు ఆవిధంగ త్యాగమునకు పూనుకున్నారు మీ రందరు చేయవలసినంత త్యాగముచేస్తే తోడ్పడాలి శ్రీ శ్రీరాములుగారి పుణ్యమం జయప్రదమగాగలదని ప్రార్థిస్తున్నాను"

శ్రీ త్యాగపరులు లక్ష్మీ నారాయణగారు మాట్లాడుతూ ముదరాసును ఫీఫ్ కమిషనర్ రాష్ట్రంగ ఏర్పాటుచేయు విషయంలో ఏకగ్రీవాభిప్రాయం ఏర్పడినట్లు కనబడుతున్నదనీ ఇటీవల ప్రదేశ్ కాంగ్రెసుముదరాసును ప్రత్యేక రాష్ట్రంగ చేయాలని తీర్మానించిందనీ కాని ఆంధ్ర రాజధాని విషయమై అభిప్రాయం ప్రకటించలేదనీ కాబట్టే అట్లు చేయబడిందనీ అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు తీర్మానము సమర్థించి ఆంధ్రులకు ముదరాసును గలుగులోపాల్చివస్తే పరిహారం కోరే హక్కుకూడ పోయింది ముదరాసు ఆంధ్ర రాజధానిగ లేకపోతే కానిని ఫీఫ్ కమిషనర్ రాష్ట్రం చేసిన ప్ర

ద భా హిందీ పరీక్షలు

ప్రాథమిక ఫలితాలు

మద్రాసు, నవంబరు 10: ఈ ఆగస్టులో జరిగిన ప్రాథమిక పరీక్షలో ఆంధ్ర ప్రాంతంలో ఐదువేల రిజిస్టరు నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు

ప్రథమ శ్రేణి

3178 80 86 92 3216 18 39 49 52 54 59 3344 59 64 80 టు 82 84 3416 19 20 29 30 59 75 84 3500 10 13 22 23 45 51 58 57 60 76 78 టు 80 84 87 3630 38 49 50 58 61 63 88 3795 3803 88 3931 92 4000 29 36 49 67 74 80 82 86 88 97 99 4103 26 38 39 41 44 56 61 66 4220 23 25 40 46 52 53 58 64 65 69 70 74 76 77 82 83 84 87 88 89 91 4315 20 23 25 55 71 78 4414 41 51 52 70 73 87 4566 72 74 79 98 4608 27 33 50 51 55 57 58 60 77 91 4709 68 93 99 4804 6 8 11 12 18 15 19 25 44 48 49 88 95 98 99 4909 11 13 24 32 41 56 89 95 98 5000 5 10 15 30 36 44 46 56 64 69 71 72 89 90 92 5131 99 5212 18 19 21 22 28 26 30 32 36 40 42 60 86 87 88 5300 2 84 82 90 92 96 5406 26 70 76 77 80 85 87 94 95 99 5507 11 టు 18 21 26 86 5640 41

ద్వితీయ శ్రేణి

3175 76 81 86 87 90 91 98 3201 4 7 8 11 12 16 14 22 26 36 80 టు 86 86 87 88 40 41 తృ 44 46 47 50 56 55 టు 56 60 61 టు 72 75 82 84 86 టు 86 98 టు 97 99 3302 3 4 6 11 14 16 19 21 26 28 30 టు 32 34 36 టు 40 42 45 47 51 52 55 60 61 66 66 68 69 72 టు 74 77 టు 79 86 86 టు 98 3405 9 11 12 14 15 16 21 టు 26 26 31 32 36 41 టు 48 49 50 52 55 57 58 60 61 టు 65 67 69 టు 71 76 76 77 80 86 89 90 98 94 97 98 3501 టు 5 7 8 12 14 20 21 25 27 28 31 36 34 36 87 40 టు 46 52 54 55 59 62 64 66 68 72 74 75 77 81 83 85 86 88 91 టు 94 3600 3 7 టు 9 20 23 26 25 26 28 29 31 34 40 42 44 45 46 48 52 55 57 59 60 64 65 66 76 78 టు 78 80 84 టు 87 90 91 94 95 98 3700 టు 6 17 19 టు 27 29 టు 33 36 టు 39 42 45 48 50 టు 54 78 టు 78 80 81 84 87 91 93 94 96 99 3800 1 4 5 7 8 11 12 14 18 21 22 24 25 30 టు 35 39 41 48 44 45 47 52 54 55 57 58 తృ 67 72 73 76 టు 81 83 84 90 91 96 97 3907 8 12 17 18 19 25 24 27 టు 30 33 36 36 టు 40 42 46 47 48 51 54 56 61 66 65 67 71 73 77 87 88 90 91 98 96 4004 5 7 టు 11 18 18 టు 24 26 28 30 32 36 35 38 39 41 44 45 47 48 50 59 58 55 57 59 60 62 64 65 66 66 75 76 78 88 84 87 89 91 టు 96 98 4100 4 5 8 9 15 17 19 20 21 26 25 27 31 టు 38 35 టు 37 40 42 46 51 52 54 62 64 65 67 టు 72 77 79 79 92 88 89 91 94 95 4202 4 టు 10 12 21 22 27 టు 29 34 37 39 41 టు 44 54 59 60 66 68 71 72 79 81 90 92 98 4300 1 2 5 7 9 13 టు 14 16 టు 18 26 30 34 టు 37 39 41 42 44 టు 46 48 54 58 59 60 62 68 65 69 టు 73 79 86 88 89 4400 3 టు 8 10 12 18 16 19 25 38 టు 38 45 46 56 టు 58 57 టు 59 66 68 69 71 72 75 టు 77 84 టు 86 89 91 98 టు 95 4504 9 11 టు 15 17 19 25 27 28 31 35 39 40 45 53 55 62 65 67 68 69 76 76 78 80 81 86 టు 86 89 90 92 94 96 96 99 4600 3 5 7 9 10 11 17 20 21 28 31 34 45 టు 49 56 62 65 67 69 74 టు 76 76 80 టు 84 86 89 90 92 99 4704 8 10 టు 15 18 21 26 టు 29 30 34 36 39 40 42 47 45 46 48 50 51 56 54 55 59 59 61 70 టు

శాసననిర్మాణ కార్యక్రమంలో కాంగ్రెసుకు సోషలిస్టులతో డ్వాటు

తమ విధానం మార్పు చెందగలదని పార్టీ నాయకుడు విజయనగరం రాజాగారి ప్రకటన

మదరాసు, నవంబరు 10

నిన్న సాయంత్రం సోషలిస్టు నాయకుడు విజయ నగరం రాజాగారు శాసన కార్యక్రమమునకు సంబంధించి సంతకములకు ఇకముందు సోషలిస్టు పార్టీ కాంగ్రెసుతో సహకరించవలసి వుంటుందని సూచించారు

రాజాగారు హాస్టల్ యూనియన్ వారు ఏర్పాటు చేసిన ట్రిప్లికేన్ విక్టోరియా హాస్టల్ సభలో సోషలిస్టు కార్యక్రమము గురించి చెప్పారు ప్రొఫెసరు కె అయ్యప్పన్ అధ్యక్షత వహించారు

"కాంగ్రెసును ఎదుర్కొనే ఉద్దేశ్యంతో, వీలుంటే పరిపాలనా యంత్రాంగాన్ని వశపరచుకొనే ఉద్దేశ్యంతో జనరల్ ఎన్నికలయిన తరువాత డి ఎఫ్ ఏర్పడింది వారి కనీస కార్యక్రమము అభివృద్ధిని రోధకముగ తయారుచేయబడినందున సోషలిస్టు పార్టీ దానిలో చేరలేదు అదిగాక ప్రజాస్వామ్యంలో వ్యక్తులనుబట్టి మెజారిటీ పార్టీ అధికారమును కలిగివుంటుంది సోషలిస్టుపార్టీకి విశ్వాసం లేదని డి ఎఫ్ నిర్మాణం గురించి మాట్లాడుతూ రాజాగారన్నారు

రాజాగారు ఇంకా ఇల్లాఅన్నారు ఇంతవరకు శాసనసభలో ప్రభుత్వ విధానములను వ్యతిరేకిస్తూ వచ్చాం, కాని ఇకముందు, కాంగ్రెసువారి శాసన కార్యక్రమమును బలపరచవలసి వస్తుందని అనుకుంటాను సంఘములో మార్పులు తీసుకొని వచ్చుటకు కాంగ్రెసు ప్రభుత్వము తీసుకొనివచ్చే శాసనములను బలపర్చవలసి వుంటుంది ఈ దృక్పథంతో నే తంజావూరు కొలుగొపనమును, ల్యాండ్ సర్ ఛార్జి బిల్లును సమర్థించాము బస్సు యజమానులపై ప్రయాణీకులకు కష్టంలేకుండా పన్ను వేయుటకు కూడ సుముఖంగ వున్నాం కాంగ్రెసు ఎడల వ్యతిరేకతతో నే డి ఎఫ్ దీనినన్నింటినీ ఎదిరించింది

ప్రజాపార్టీ, సోషలిస్టుపార్టీ కార్యక్రమములకు చాల సన్నిహితత్వం వుంది ఫ్రంటులో ప్రజాపార్టీ స్థానం గురించి తీర్మానించుటకు ప్రకాశం గారికి అధికారం ఇచ్చాం ఆదిత్యన్ వల్ల యే డి ఎఫ్ కు పెద్ద చిక్కు ఏర్పడింది ఫ్రంటు ఆదిత్యన్‌ను బహిష్కరించవన్నా బహిష్కరించాలి లేదా ప్రజాపార్టీ ఫ్రంటులోని కమ్యూనిస్టుపార్టీతో తెగతెంపులు చేసుకోవాలి "ప్రజా సోషలిస్టు పార్టీని ఏర్పజేటప్పుడు ప్రజాపార్టీ ఫ్రంటులో చేరటం తప్పు అని గ్రహించారు కనుక వారు ఫ్రంటునుండి బయటబడుటకు కొంత వ్యవధి ఇచ్చారు."

శ్రీ టి పి సుబ్రహ్మణ్యం వందనము లర్పించారు

రైళ్లలో 'ఐస్' పెట్టలకు స్వస్తి

హైదరాబాదు, నవంబరు 9 — గ్రాండ్ ట్రైల్వే తాలూకు స్థానిక సలహా సంఘంవారు జనరల్ మేనేజరు హెచ్ పి హీరాగారి అధ్యక్షతను నిన్న నిక్కడ సమావేశమైనారు రైళ్లలోని 'ఐస్' పెట్టెలను తీసివేసే విషయమై ఈ సభలో సమాలోచన జరిగింది రైళ్లలో మూడవ తరగతి పెట్టెలన ఎక్కువ వేయదలచుకొన్నందున క్రమేణా 'ఐస్' పెట్టెలను తీసివేయ నిశ్చయించుకొన్నట్లు అధ్యక్షులవారు చెప్పారు ముఖ్యమైన స్టేషనలో ఈ 'ఐస్' అమ్మడానికి మరికొన్ని ఏర్పాట్లు చేసి, ఈ 'ఐస్' పెట్టెల తీసివేత మూలంగా ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చేయదలచుకొన్నారు తరగతి విభేదం పెటుకోకుండా అందరికీ, అడిగిన వారికి అడిగినట్లుగా, 'ఐస్' వగైరాలు లభింపజేస్తూ వుండనని భోజన ఫలహారాల పెట్టెల వారికిగూడ ఆజ్ఞ చేయదలచుకొన్నారు

ప్రస్తుతానికి బొంబాయి మద్రాసు ఎక్స్‌ప్రెసు బండ్లలోను, గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెసు బండ్లలోను ఈ 'ఐస్' పెట్టెలు తీసివేయదలచుకొన్నారు

పరీక్ష తప్పిన విరక్తితో ఆత్మహత్యకు యత్నం

కొవ్వూరు, నవంబరు 8 పరీక్షలో పలుసారులు తప్పిన విరక్తితో ఆత్మహత్యకు యత్నించినట్లు ఒక విద్యార్థి మేజస్ట్రేటుగారికిచ్చిన వాంగ్మూలంలో తెలియచేశాడు పైప్రిక్ ఆసిడు పుచ్చుకొని, ప్రస్తుతంస్థానిక ప్రభుత్వాస్పత్రిలో చికిత్సపొందుతున్నాడు వాంగ్మూలంలో ఈ విధంగా తెలియచేశాడు

కొవ్వూరు హైస్కూలులో ఎస్ ఎస్ ఎల్ సి పరీక్షకువెళ్ళి తప్పాను గతమార్చిలో ప్రిప్రిక్ పరీక్షకువెళ్లి మళ్లీ తప్పాను తిరిగి అక్టోబరులో పరీక్షకు వెళ్ళాను. ఈ పారి తప్పితే ఆత్మహత్య చేసుకొందామని ప్రిప్రిక్ ఆసిడ్ సంపాదించి భద్రపరచుకొన్నాను. మళ్లీ తప్పినట్లు ఫలితం తెలియగానే జీవితం మీద తీవ్రవిరక్తి అదిగుతుకొన్నాను.

తాంబ్రం ఆస్పత్రిలో సైనిక కుటుంబాలకు ప్రత్యేక వార్డు

ఆరోగ్యశాఖ మంత్రి అధ్యక్షతన సభ — స్థావనోత్సవం

మదరాసు, నవంబర్ 10: తాంబరం తుయరోగ హాస్పిటోరియంవందు సైనికుల కుటుంబాలకై ఒక వార్డు, విమానదళంవారి కుటుంబాల నిమిత్తం మరోవార్డు కంకుస్థాపనోత్సవం నిన్న సాయంత్రం మదరాసు ప్రభుత్వ ఆరోగ్య మంత్రి శ్రీ ఎ బి షెట్టిగారి అధ్యక్షతక్రింద జరిగింది ఒక్కొక్క వార్డులో 20 పక్కలకు ఏర్పాటుఉంటుంది వారికొదళానికి చెందిన కుటుంబాలకొరకు వేరే ఒకవార్డును నిర్మించటానికి కూడా ప్రయత్నించబడుతోంది మదరాసులో సైన్యానికి సంబంధించిన తుయరోగవార్డుల నిర్మాణకమిటీవారు యిందుకవలసిన పనిజరుపుతున్నారు

సైనికుల కుటుంబాల వార్డుకు మేజరు జనరల్ హెచ్ ఎం మెహితా గారు, విమానికుల కుటుంబాలవార్డుకు ఎయిర్ కమోడోర్ ఆర్ హెచ్ డి సింగు గారు పునాదిరాయి వేశారు

గ్రూప్ కాప్టెన్ ఓ పి మెహ్రా గారు కమిటీతరపున అతిథులకు స్వాగతం మొసగుచూ రక్షణదళాలలోనివారి కుటుంబాలలోని తుయరోగపీడితులకు చికిత్సయివ్వటానికి యీ వార్డులు నిర్మించుటకు కమిటీవారు పూనియున్నారని అది పూర్తి అగునపుడు ప్రతివార్డుకు రూ 80000 వ్యయంపట్టునని అన్నారు

డా॥ కె యన్ రావుగారు తాంబరం సానిటోరియం సూపర్నెంటు ప్రస్తుతం యీసానిటోరియంలో 468 రోగులకు పక్కల ఏర్పాట్లు ఉన్నవని త్వరలో యీసంఖ్య 500 కావచ్చని చెప్పారు తుయరోగ పీడితులసంఖ్య అతి ఎక్కువగా వున్నందున రాష్ట్రంలో ఎన్ని ఆసుపత్రులు ఉన్నప్పటికీ చికిత్సావకాశం లభించటానికి కాచుకొని యుండవలసినవారి సంఖ్య యధాప్రకారం ఎక్కువగానే ఉంటున్నదనియు యీవత్తిడిని గమనించి రక్షణదళాలవారు తమకుటుంబీకులైన రోగులకు ప్రత్యేకవార్డు నిర్మించుకొటానికి ప్రభుత్వం అనుమతి కోరి బడసియున్నారని చెప్పారు మెడికల్ సర్వీసుల డిప్యుటీ డైరెక్టరు డా॥ యు వి రమణమూర్తిగారు తుయరోగుల చికిత్సకు రాష్ట్రంలో ఎక్కువ వసతులు కల్పించడం అత్యావసరమనియు, యీవిషయంలో ప్రభుత్వంతో పాటు ప్రజాసహకారం తోడ్పాటు కూడా కావాలని విజ్ఞప్తి చేశారు

ఎయిర్ కమోడోర్ ఆర్ హెచ్ డి సింగుగారు వైమానికుల కుటుంబీకుల వార్డు పునాదివేస్తూ తమకు వెంగుగూరులో అనేక వైమానికులు తుయరోగ పీడితులైన తమ బంధువుల కొరకు వైద్యసహాయం కోరుతు దరఖాస్తులు అందజేశారని వారలను ఆసుపత్రులలో తావు చూచిపెట్టడం చాలా కష్టమైనదని అందుచేత ప్రత్యేకముగా యీలాంటివార్డు నిర్మాణమైతే ప్రయోజనముగా నుండునని తలచి కమిటీవారు యీ ప్రయత్నానికి పూనుకొన్నారని చెప్పారు వార్డుకు ఎయిర్ కమోడోర్ వరేంద్ర పేరును నామకరణం చేస్తున్నామన్నారు

మేజరు జనరల్ మెహితా గారు సైన్యం వారి కుటుంబాలవార్డు పునాదివేస్తూ తమకు వెంగుగూరులో అనేక వైమానికులు తుయరోగ పీడితులైన తమ బంధువుల కొరకు వైద్యసహాయం కోరుతు దరఖాస్తులు అందజేశారని వారలను ఆసుపత్రులలో తావు చూచిపెట్టడం చాలా కష్టమైనదని అందుచేత ప్రత్యేకముగా యీలాంటి వార్డులు నిర్మింప ప్రయత్నం జరుగునని ఆశించారు

మంత్రి శ్రీ ఏ బి షెట్టిగారు సైన్యంవారు యుద్ధకాలంతనును రక్షించడమే కాకుండా శాంతికాలంలో కూడా మనివారణ కృషివిషయంలోను తుయరోగ నివారణ విషయంలోను తోడ్పడుచున్నందుకు వసతులు కల్పించడం అత్యావసరమని యు, యీవిషయంలో ప్రభుత్వంతో పాటు ప్రజాసహకారం తోడ్పాటు కూడా కావాలని విజ్ఞప్తి చేశారు

ఆంధ్ర సాహిత్య వ్యాప్తి పట్ల నాయకుల అశ్రద్ధ

ఆంధ్రాభ్యుదయ వారోత్సవాల్లో కృష్ణశాస్త్రిగారి ఆవిభాషణ

మద్రాసు, నవంబరు 10

"మనకు రాష్ట్రం లేక పోవడమే మన సాహిత్యానికి ఆంధ్రేతర ప్రదేశాలలో ఎక్కువ ప్రకాశ్తి రాకపోవడానికి కారణం అందుకు మనకు రాష్ట్రం రావాలి" అని శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు శనివారం సాయంత్రం పచ్చయప్ప కళాశాల ఆంధ్రాభ్యుదయ వారోత్సవాల్లో మాట్లాడుతూ చెప్పారు. పొలసుమిల్లి పద్మరాజుగారు సభకు అధ్యక్షత వహించారు కళాశాల తెలుగు అధ్యాపకులు భుజంగరాయ శర్మగారు స్వాగతమిచ్చారు

కృష్ణశాస్త్రిగారు తమ ప్రసంగంలో ఇల్లా చెప్పారు "మనది చాలా సంపన్నమైన సాహిత్యం; అయితే దీని ప్రకాశ్తి మన రాష్ట్ర హద్దులు దాటి వ్యాపించకపోవడం విచారకరం ఈ దుస్థితికి కారణం మనకు ఒక స్వతంత్ర రాష్ట్రం లేకపోవడమే అని నా అభిప్రాయం ఇది రాజకీయ ఆందోళనపు రోజులు కనుక రాజకీయనాయకుల ఆలంబం మీద అందరిగౌరవమర్యాదలు ఆధారపడి ఉన్నాయి రాజాజీవంటి ప్రముఖులు తమిళ కవిభారతిని ప్రధాన భారతియ కవిగా చేశారు మన రాజకీయ నాయకులకు అంతఃకలహాలమీద, ఆత్మపదవిమీద ఉన్నంతఆసక్తి నిజానికి ఆంధ్రప్రకాశ్తిమీద లేదనిపిస్తుంది"

"ఇల్లాంటి పరిస్థితులలో ఆకలంకమైన ఆవేశంఉన్న విద్యార్థులు వంటి వారు సాహితీపరులకు ఊరికే కుక్కగౌరవాలు చెయ్యడంకన్న వారి రచనలతోను, ఆంధ్ర భాష్యయంతోను సన్నిహిత స్నేహం ఏర్పరచుకొని నిజమైన ప్రేరేపణ ఇస్తే కనికి కావ్య కల్పనకూ గూడా కొత్తశక్తి ఉత్సాహమూ వస్తయి వాదోక కోర్కె ఉంది మీరు పన్నయ్య తిక్కిన్నల మొదలుకొని ఆంధ్రకవులలో ప్రముఖులని ఒక్కొక్కరిని ఒక్కొక్క పద్యాల చొప్పునైనా ఈ సంవత్సరాంతంలోగా కంఠపాఠం చేస్తే బాగుంటుంది"

"భావ కవిత్వం అంటే ప్రేమ కవిత్వం అనేదురభిప్రాయం ఒకటి ప్రబలి వుంది అభావకవిత్వంలో ప్రేమే కావ్యవస్తువుగా ఉండనక్కరలేదు ఏ వస్తువును గూర్చినా భావ కవిత్వం వ్రాయవచ్చు భావకవిత్వాన్ని ఇంగ్లీషులో 'లిరికల్ పొయిట్రీ' అన్నారు భావం అంటే ఆవేశపూరితమైన మనోస్థితి అర్థంచేసు భావంచేసు అర్థం ప్రతివ్యక్తికీ ఉంటుంది భావను నేది నిజానికి ఎన్ని పద్యాలలోనో ఉండదు మన పాతకవులలో చాలా కావ్యాల్లోకూడా ఈ భావకవిత్వం ఉన్న ఘట్టాలు కనపడుతూనే ఉంటాయి నన్నయ భావకవుల్లో ప్రథముడు"

అధ్యక్షులు కథానిక రచనను గూర్చి ఉపన్యసించారు ప్రిన్సిపాల్ ఆర్ కృష్ణమూర్తిగారి అభివందనాలతో సభ ముగిసింది

బి యన్ రెడ్డిగారికి సమ్మానం

మద్రాసు, నవంబరు 10 ప్రసిద్ధ చలనచిత్ర దర్శకులు బి ఎన్ రెడ్డిగారికి పచ్చయప్ప కళాశాల విద్యార్థులు ఆదివారం సాయంత్రం సమ్మానోత్సవం జరిపారు తెన్నేటి విశ్వనాథంగారు అధ్యక్షతి వహించారు జి వరలక్ష్మి, భావ్యం అయ్యంగార్, మేకా రంగయప్పారావు, ఎన్ టి రామారావు, నీలంరాజు వెంకటశేషయ్య, న్యాయపతి రాఘవరావు మోహనరావు, దేవులపల్లి కృష్ణశాస్త్రిగారలు చలనచిత్ర పరిశ్రమలో రెడ్డిగారి విశిష్టతను తెలిపారు రెడ్డిగారికి సన్మానపత్రము, కాలువ సమర్పించబడినవి రెడ్డిగారు ఉచితరీతిన ప్రత్యుత్తరం ఇచ్చారు ప్రిన్సిపాల్ అభివందనాలు తెలిపారు సంగీతం, నాటికల ప్రదర్శనంలో సభ ముగిసింది

హరిజన హాస్టెల్సు

మద్రాసు, నవంబరు 7 ప్రభుత్వ హరిజన భోజనవసతి గృహాల్లో ఉచితంగా ఉంటున్న విద్యార్థులకు ఆయా పండగల్నాడు బట్టి 'కాపన్ ఫీజు' ను విధించకుండా ఉండటానికి, ఉచితంగా ఉండక డబ్బు చెల్లించి ఉండే వారి సందర్భంలో డిపాజిట్లు తెప్పించవలసిన 'కాపన్ ఫీజు' మొత్తాన్ని రూ 40/- నుంచి రు 10 లకు తగ్గించటానికి హరిజనోద్ధరణ శాఖ డైరెక్టరుకు మద్రాసు మినహా మిగతా జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం అధికారం ఇచ్చింది ఈ వుత్తర్వు 1952-53 విద్యా సంవత్సరానికి వర్తిస్తుంది

పెకింగ్‌లో ఐసెన్ హోవర్-మాలటోవ్ సమావేశావకాశం

లండను, నవంబరు 9 అమెరికా కొత్త అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ కొరియాలో యుద్ధాన్ని తత్కాలికంగా ఆపివేసి తర్వాత అక్కడినుంచి పెకింగు వెళ్తాడనీ, ఐసెన్ హోవర్ పెకింగులో ఒక రష్యా మంత్రి బహుశా మాలటోవ్‌ను కలుసుకొని కొరియా యుద్ధాన్ని తక్షణమే ముగింపుకు తెచ్చేవిషయమై సంప్రదింపులు జరపగలడనీ, 'సండే గ్రాఫిక్' ఈ వేళ ప్రకటించింది ఈ పెకింగు సమావేశానికి బహుశా ఒక బ్రిటిష్ ప్రతినిధి కూడా హాజరవుతాడని ఆ పత్రిక వ్రాసింది



ఉత్తర కొండ పోలీసు ఆటల పోటీల సందర్భంలో అధ్యక్షుడ వహించిన శ్రీ పట్టాభిరామారావుగారు పోలీసు వందనం స్వీకరిస్తున్నపుడు తీసిన చిత్రం



మొన్న ఆదివారం సాయంత్రం పచ్చయప్ప కళాశాల ఆంధ్రోత్సవాల సందర్భంలో ప్రసిద్ధ చిత్రనిర్మాత, దర్శకుడు శ్రీ బి యన్ రెడ్డిగారికి సన్మానం జరుపబడింది వేదికపై శ్రీ ఉయ్యూరి కుమారరాజా, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తి అయ్యర్, బి యన్ రెడ్డి, సభాధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, సినిమా తారలు, యన్ టి రామారావు, జి వరలక్ష్మిగార్లు కలరు.

'ప్రతిఒక్కరికీ వుండవలసిన భూపరిమితికి గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించాలి'

ప్లానింగ్ కమిషన్ నిర్వచించిన భూవిధానానికి అభివృద్ధి మండలి ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 9 ప్లానింగ్ కమిషన్ తమ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాలో నిర్వచించిన భూవిధానాన్ని నేడు జాతీయాభివృద్ధి సంఘంవారు ఆమోదించారు భూమి లేని కవులుదార్లకు భూములు ఇవ్వడము, భూబదలాయింపులో ఇప్పుడున్న వ్యత్యాసమును తగ్గించడమూ ప్లానింగ్ కమిషను భూవిధానంలో ప్రధానలక్ష్యాలై వున్నవి

ఒక్కొక్కరికింద వుండాల్సిన భూమికి హద్దు యేర్పరచాలని, ఇప్పుడు అతని క్రింద వున్న భూమి పరిమితిని, ఇకముందు అతను సంపాదించే భూమి పరిమితి అనులలోనికి తీసుకొని రావడానికి శాసనం చేయాలని ప్లానింగ్ కమిషనువారు సలహా యిచ్చారు భూమిని పాడుగోనికి తీసుకుని రావడానికి లేదా యితర పనులకు పెట్టుబడి విధేయంగా కౌలుకిచ్చే తావులలో భారీయెత్తున వ్యవసాయం చేస్తున్న వారికి ఈ పరిమితి వర్తించకుండా చేయవచ్చును భూములను పెద్ద ఖండాలు చేయడము, భూములు ముక్కలు ముక్కలై పోకుండా చూడడము, కవులుదార్ల హక్కులు మన్నన విషయాలపై కమిషనువారు సలహాలు యిచ్చారు భూమి విధాన నిర్వచనలో భూమి పంపకంలో యిప్పుడున్న వ్యత్యాసాన్ని తగ్గించడానికి యెక్కువ ప్రాముఖ్యం యివ్వాలని కొంతమంది ముఖ్య మంత్రులు కోరారు ఈ ఉద్దేశాన్ని సాధించడానికి రాజ్యాంగ విధానాన్ని సవరించడం అవసరమైతే ప్లానింగ్ కమిషను అలా చేయవలసి యివ్వాలని ముఖ్య మంత్రులు అన్నారు

ఇరిగేషన్ అభివృద్ధులపై తరువాత సంఘం వారు చర్చ జరిపారు గత సంవత్సరం జూలైలో చిత్తు ప్రణాళిక ప్రకటితమైన తరువాత ప్లానింగ్ కమిషను వారు వివిధ రాష్ట్రీయ ప్రభుత్వాలతో ఆ లోచించి వ్యవసాయ ఉత్పత్తులహక్కులను తిరిగి అంచనా వేశారని, ఈ అంచనాల మూలకంగా ఆదనపుఉత్పత్తి లక్ష్యం 72 లక్షల టన్నులనుండి 60 లక్షల టన్నులకు తగ్గించబడిందని, ఈ తరుగును భర్తీ చేయడానికి మైనర్ ఇరిగేషన్‌వర్క్సును హెచ్చించడమైనదని ప్లానింగ్ కమిషన్ ప్రతినిధులు తెలిపారు ఇందువల్లను, కమ్యూనిటీ ప్రాజెక్టులవల్లను ఆహారోత్పత్తి లక్ష్యము 72 లక్షల టన్నులవుతుందని వారు అన్నారు వ్యవసాయదార్లకు అప్పులిచ్చే విషయమై ప్లానింగ్ కమిషనువారు ప్రత్యేకంగా కొన్ని సలహాలు యిచ్చారు ఈ సభలో మరికొన్ని సూచనలు చేయబడినవి స్వల్పకాలబుణాలు, కాని దీర్ఘకాలబుణాలు, దీర్ఘకాలబుణాలకు యివ్వడము సూచనలు చేశారు కలుగుకు స్వల్పకాలబుణాల అవసరము 1952-56 సం॥ మధ్యకు 35 కోట్ల రూపాయలు స్వల్పకాలబుణాలుగా యివ్వాలని, క్రమేపీ ఈ మొత్తాన్ని హెచ్చించి రాబోయే సంవత్సరాలు పూర్తి అయ్యేటప్పటికి 100 కోట్లు స్వల్పకాలబుణాలుగా యివ్వాలని సభవారు సూచించారు ఈ బుణాల్లో వినియోగం సూచన పరపతిసంఘాలు యిస్తాయి ఇది సాధ్యం కాని తావులలో రాష్ట్రాలకు స్వల్పకాల అడ్వాన్సులు యిస్తారు నాతి దీర్ఘకాలబుణాలను, దీర్ఘకాలబుణాలను భూమితనఖాబ్యాంకులు మన్నన సంస్థలు యివ్వాలని సూచించారు ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్రీయ ప్రభుత్వాలకు సూచనలు మైనది

అడవుల నిర్మూలన గూర్చి యిట్టి నిర్మూలనమును వారించడానికి తీసుకోవలసిన చర్యలను గూర్చి సభవారు దీర్ఘంగా చర్చించారు అడవులలో లభ్యమయ్యే కంటె చెరుకుకు ప్రత్యామ్నాయంగా గ్రామస్థులకు విద్యుచ్ఛక్తి గ్యాస్ సరఫా చేయాల్సిన ఆవశ్యకతను సభవారు సూచించారు అడవుల నిర్మూలనవలన వారికి కలిగే అనర్థములకు మూలమవడంవల్ల ఈ విషయాన్ని రాష్ట్రీయ ప్రభుత్వాలు జాగ్రత్తగా పరిశీలించాలని సంఘంవారు కోరారు

వ్యవసాయోత్పత్తి విషయమై చర్చ జరిగినప్పుడు ప్రధాన మంత్రి నెహ్రూ ఆహారధాన్యాలకంటె అన్యమైన ఆహారాలను ఉపయోగించాల్సిన ఆవశ్యకత నుస్పష్టంచేశారు తిండిగింజల స్థానే పండ్లు, కూరగాయలు, చేపలు, దుంపలు మున్నగు ఆహారపదార్థాలను భుజిస్తే ప్రజలు ఆరోగ్యంగాను బలంగాను వుంటారని ప్రధాని చెప్పుతూ ఈ ఆహారాలను పండించే పనిని స్వకు యెక్కువ ప్రాముఖ్యం యివ్వాలన్నారు ముఖ్యమంత్రుల సేవలు ఈ అభిప్రాయముతో ఏకీభవించారు

మేజర్ ఇరిగేషను, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల విషయమై ప్లానింగ్ కమిషను చేసిన పలాలను సంఘంవారు ఆమోదించారు ఈ ప్రాజెక్టుల మూలంగా విడుదలవర్షాలు అంతకుముందు 87 లక్షల ఎకరాలకు నీటివసతు ఏర్పడుతుంది ఈ ప్రాజెక్టులు పూర్తి అయినప్పుడు 170 లక్షల ఎకరాలకు నీటివసతు ఏర్పడుతుంది ఈప్రాజెక్టుల మూలమున విడుదలవర్షరమల అంతమున అదనంగా 10 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి, అని పూర్తిఅయి తరువాత 14 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది ఇదిగాక ఇంకా 5 మేజర్ ఇరిగేషను ప్రాజెక్టులను రాష్ట్రప్రభుత్వం తమ పరిధిలో 1953-54 తరువాత చేపట్టుతారు ఇవి పూర్తి అయినప్పుడు ఇంకా 80 లక్షల ఎకరాలకు నీరు సరఫరా అవుతుంది మైనరు ఇరిగేషను వర్క్సువల్ల వచ్చే వర్షరమల అనంతరము 110 లక్షల ఎకరాలకు నీరు సరఫరా అవుతుంది ఈ మైనర్ ఇరిగేషను వర్క్సును [illegible]

హైద్రాబాదులో కాంగ్రెస్ సభ్యులు

హైదరాబాదు, నవంబరు 9 ఈ సంస్థానం మొత్తం మీద 2 77,715 మంది కాంగ్రెసు ప్రాథమిక సభ్యులు గానూ, 4,115 మంది సమర్థ సభ్యులు గానూ చేరినట్లు హైదరాబాదు ప్రదేశ కాంగ్రెసు కార్యాలయానికి వచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నది

హిందీ పరీక్షాఫలితాలు

(2 వ పేజీ తరువాయి)

మద్రాసు నగరం

ప్రథమ శ్రేణి

9929 31 36 37 45 46 57 66 70 76 టు 80 85 టు 88 98 10099 10 12 16 23 31 39 45 టు 47 50 54 56 58 64 68 70 టు 78 75 81 82 89 93 97 10101 5 10 13 16 21 23 27 29 30 40 44 45 47 టు 51 56 68 77 టు 79 83 86 89 91 97 టు 99 10201 టు 3 10 12 19 40 43 47 55 57 63 65 72 74 84 85 87 91 93 95 98 99 10314 18 22 30 31 38 40 45 65 78 80 95 10407 16 27 32 34 44 45 47 56 70 72 81 85 87 95 97 99 10511 12 18 25 29 30 39 46 50 52 69 టు 71 73 88 94 95 టు 99 10604 5 18 26 31 40 55 టు 57 59 60 63 68 70 76 90 92 94 95 97 99 10701 3 59 60 62 65 68 81 82 86 93 94 10812 23 38 28 10904

ద్వితీయ శ్రేణి

9930 32 39 40 47 49 50 52 53 56 59 60 64 65 67 72 74 82 84 89 93 94 96 10001 2 4 7 8 14 15 17 22 27 29 32 35 36 42 44 48 49 57 60 టు 62 65 టు 67 74 77 88 87 88 90 91 96 98 10100 2 4 8 9 14 19 20 24 26 28 31 టు 37 42 46 54 55 57 60 64 70 72 టు 74 80 85 87 88 92 10207 11 15 24 25 27 30 31 37 42 44 46 51 టు 54 61 62 67 70 78 76 83 86 88 టు 90 98 టు 95 97 10300 టు 4 9 15 16 20 28 24 27 28 32 33 37 46 టు 48 50 52 54 59 61 63 64 66 82 టు 86 88 89 94 95 97 98 10401 2 18 15 18 20 22 24 31 33 35 36 42 46 57 టు 59 61 62 67 69 71 74 77 79 86 90 92 98 10500 2 3 5 6 8 10 14 టు 17 19 21 టు 24 27 32 34 36 43 45 47 59 62 66 టు 68 75 టు 78 82 86 98 10600 టు 3 7 టు 9 12 14 15 17 టు 19 21 23 24 27 28 30 33 36 38 41 42 47 52 62 65 67 69 71 టు 75 77 80 95 97 టు 99 91 98 10704 6 టు 9 12 15 19 20 23 25 29 32 36 39 44 45 47 టు 50 56 54 56 58 61 63 64 67 69 70 72 76 80 86 85 86 10801 2 3 9 16 24 26 27 10908

[illegible] రాష్ట్రాలు శాసనాలు చేయాలని సభవారు సూచించారు ప్రతిపంచవర్షరము మైనర్ ఇరిగేషన్ వర్క్సుపై తీసుకు వ్యయం ఖర్చు పెట్టుకున్నప్పటికి జాతికిందు పొగవుతున్న భూమిమాత్రం హెచ్చుతుంటేదని [illegible]

ఆళవందారు హత్య కేసు విచారణ

ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కోర్టులో ప్రారంభం

మదరాసు, నవంబర్ 10: నగర వర్తకుడు శ్రీ ఆళవందార్ హత్యకేసు విచారణ ప్రధాన రాజధాని మేజిస్ట్రేటు శ్రీ ఎం ఎ వెంకట్రామనాయకుడు గారి ఎదుట ఈ దినం ప్రారంభమైంది ఈ కేసులో ముద్దాయిలగు శ్రీ కె కె మీనాక్ వరఫ్ కె ప్రభాకర మీనాక్ అనువతడు, ఆయనభార్య దేవకి ఇరువురకలికి హత్య చేయుటకు కుట్రపన్ని ఆళవందారును హత్యచేసి నేరం తప్పకొనే ఉద్దేశంతో పాత్యాధారములను మరుగుపరచారని వారిమీద అభియోగం మోపబడియున్నది

మొదటి ముద్దాయి మీనాక్ ఆళవందారును ఆగస్టు 28 వ తేదీని తన భార్య దేవకి సహాయంతో యింటికి రప్పించి ఘోరంగా స్వయంగా ఆళవందారును తుంకి ఆ దేహమునుండి తలను వేరుపరచి, దేహమును పయికి తీసి నిప్పుమీద నిన్నుగా వరికి, నేరం పాత్యాధారము లేకుండా తప్పించుకొవాలనే తలంపుతో తలను సముద్రంలో పారవేసి మొండెమును ఆ రాత్రి ఇండోసీలోను ఎక్స్ప్రెస్‌లో ఒక ట్రంకు పెట్టెలో రవాణా చేసినట్లు ఆరోపింపబడియున్నది ఈ కుట్రయందు రెండవ ముద్దాయి దేవకి ఆళవందారును మోసంచేసి యింటికి తోడ్కొని వచ్చి మీనాక్ హత్యచేయుటలోను పాత్యాధారములు మరుగుపరచుటయందును తోడ్పడినట్లు ఆరోపింపబడియున్నది ఆళవందార్ హత్య నేరానికి ఉరితీయబడు కుట్ర చేసినట్లు ఆరోపింపబడియున్నందున ఇండియన్ పీనల్ కోడు సెక్షన్లు 302, 109, 120, 362 క్రింద వారు శిక్షలకు అర్హులగుదురు ఈ కుట్ర 1952 ఆగస్టు 26 తేదీ 29 వ తేదీ మధ్యలో జరిగింది

అసిస్టెంటు ప్రాసిక్యూటరు శ్రీ అళగిరిసామియస్ గారు ప్రాసిక్యూషన్ కథనమును యీరీతిగా వివరించారు మొదట కేసుకు సంబంధించిన పాత్రల పరిచయము యీ విధంగా వారు తెలిపినారు

శ్రీ పి ఆళవందార్ అను వతడు శ్రీ పి రాజమన్నారుశెట్టి కుమారుడు, మదరాసు యూనివర్సిటీ బట్టభద్రుడు చనిపోయే నాటికి వయస్సు 48 పిండ్లు చౌక ఫాంటక్ కలాలతో అతడు సైదాపేటలో రోడువందలి కెంబండ్ కో వ్యాపారంచేస్తూ ఉండేవాడు ఈ వ్యాపారంలో ఆయనకు చాలా మంది పురుషులు స్త్రీలతో పరిచయం ఏర్పడటానికి అవకాశం ఉండింది 1943-45 మధ్యకాలంలో ఆయన అవడియందు మిలిటరీలో ఉద్యోగిగానుండినాడు 10 యేండ్లకు ముందు ఆయనకు వివాహం జరిగి 3 పిల్లలున్నారు

కేసులోని రెండవ ముద్దాయి దేవకి దక్షిణ రైల్వేలోయందు పి డబ్ల్యూ ఇ కె స్పెక్టరుగా నుండి రిటైరు అయిన శ్రీ యం రామకృష్ణమీనాక్ గారి కుమార్తె ఇంటర్ పరీక్షలో ఉత్తీర్ణురాలు కావడమే కాకుండా హిందీలో మంచి జ్ఞానమును సంపాదించి హిందీ భాషను యితరులకు నేర్పుతూ వచ్చింది చెవిటివారుగా అనాథులకు సహాయపడుతూ సంఘ సేవలో పయితం అనక్తితో పని చేసింది శ్రీ పి మీనాక్ బ్రిటిష్ ఇన్సులేటర్ కాలెండర్ కేబిల్ కంపెనీలో మొదట రూ 45 జీతంమీద ఉద్యోగంలోనుండి నాడు తరువాత ప్రిమియర్ ఇన్సూరెన్సు కంపెనీలో వందరూపాయల జీతంమీద ఉద్యోగిగా చేరినాడు ఆ కంపెనీ ప్రచురించిన "ఫ్రీడం" అనే మాగజైను కు అడ్వర్టయిజ్ మెంట్లు సంపాదించి తెస్తూ వచ్చాడు అతడు స్కూలు పైచదువరకు మాత్రం చదివియున్నాడు తను బర్మాలో ఒక పైలాట్ దగ్గిర కమారుడైనట్టును ఆ విధంగా ఆస్తి చాలా ఉన్నట్టును, ప్రిమియర్ ఇన్సూరెన్సు కంపెనీలో అతనికి 1/8 వాటా యున్నదనియు అతడు చెప్పుకొంటు వచ్చాడు శ్రీ మీనాక్, దేవకీలకు 5-6-52 వ తేదీ వివాహం జరిగింది పెండ్లి కావడంలోనే వారు రాయపురం ఆదాము పాకాలు విధియందు దేవకి తండ్రి యింట్లో కొద్దిరోజులు ఉండి 13-7-52 వ తేదీనాటికి సిమెంటరీ రోడు నెం 62 గృహమునకు మారారు

ఆళవందార్‌తో వరితయమా స్నేహము కలిగి యుండిన దేవకి పెండ్లి అయిన తరువాత కూడా ఆయనను అప్ప

కాంగ్రెసు మహాసభకు ఆంధ్ర ప్రతినిధులు

విజయవాడ, నవంబరు 7 ఈదిగువ వారు కాంగ్రెసు మహాసభకు ప్రతినిధులుగా పోటీలేకుండా ఎన్నికైనారు

విజయవాడ తాలూకా తూర్పు ముద్దాలి జగన్నాథం విజయవాడపటణం (తూర్పు) యిబటూరు కోటేశ్వరరావు నూరులు

గుంటూరుజిల్లా : అద్దంకి : బెలగుదేటి వెంకటరామారావు, పొన్నూరు : రామినేని నారాయణ, నర్సరావుపేట : కనిపారపు వెంకటరెడ్డి కొమ్మాలపాడు : కాసుబ్రహ్మానందరెడ్డి, చిలకలూరిపేట : బొల్లినేని నాగయ్య కొల్లిపర : లంకిరెడ్డి లక్ష్మారెడ్డి గారులు

త్రిశూలజిల్లా : కోటగిరి పీతారామయ్య పెద్దింటి రామస్వామినాయుడుగారలు

నెలకు రు 300/-సంపాదించండి

వెస్టెండ్ బంగారు కలము అమెరికా తయారు

ప్రఖ్యాతి చెందిన ఈ కలము ఇల్లున నెలకు 8-8-0 అయినా లాభపడు మేము 5-15-0 లకే విక్రయించెదము 8 కలములు ఒక సహా ఆర్డరు యిచ్చిన పోస్టేజి, ప్యాకింగు ఉచితము ఆకు పచ్చ, నీలము, జేగురు, బూడిద రంగుల్లో లభించును

ASSOCIATED TRADING Co
31, B Dharmatala Street,
CALCUTTA-13

మదనకామేశ్వరలేహ్యం

అతి మేహములు, విక్కాక, నివృత్తుడ అల్పవీర్యము, అతి మూత్రము, మొదలగు బాధలని అందించి, మంచి బలమును వీర్య పటుత్వమును కలిగించుటలో అద్భుతమైనది 3 డబ్బీలు రాలను 20 తులముల డబ్బీ రు 3 పోస్టేజి ప్రత్యేకము

పి సి పి అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం పెరిదేవి
(నెల్లూరుజిల్లా)

రక్త విరేచనములకు

అత్యుత్తమమైన ఔషధము

కుర్చి (Kurchi)లోని ఉత్తమమైన పదార్థములు నుండి శాస్త్రీయంగా తయారైనది



అనాబిన్

కుర్చి బిస్‌మత్ అయొడైడ్ మాత్రలు రక్తము, జిగురుతో విరేచనాలయ్యే ఉప్పుడు త్వరగా నివారించును ఎక్కువ కాలంగా మంతతో కూడిన రక్త విరేచనాలకు ప్రత్యేకౌషధము డాక్టర్లచే సిఫార్సు చేయబడినది

బెంగాల్ కెమికల్
కలకత్తా : బొంబాయి కాన్పూరు

ఏజెంట్లు
యస్ దేశాయ్ గొండరు & కంపెనీ,
41 బందరు వీధి, మద్రాసు

మోటారు భాగాల వర్తకుల సంఘం

వార్షిక సమావేశం

మద్రాసు, నవంబరు 9: మదరాసు మోటారుభాగాల వర్తకుల సంఘం (మూంట్ రోడ్)9 వ వార్షికసభ నిన్న రాత్రి ఎడ్వర్డు ఇలియట్సు రోడ్డునందలి ఉచ్చలాండ్స్‌లో జరుపబడింది మదరాసు మేయరు శ్రీ టి వెంగల్వ రాయన్ గారు అధ్యక్షత వహించారు అతిథులు విందారగించి చిన మోటారు మోటారుభాగాల వర్తకుల సంఘం వారు మేయరుగా ఎన్నికైన శ్రీ వెంగల్వ రాయన్ గారిని అభినందిస్తూ, సన్మానపత్రమును శ్రీ నటరాజన్ గారు సమర్పించారు మోటారుభాగాల వర్తకులు ప్రభుత్వానికి కార్పొరేషనుపు ఎక్కువపన్నులు చెల్లించుచున్నందున యీ సంఘప్రతినిధికి కార్పొరేషనులో ఒక స్థానం ఉండడం న్యాయమని, అట్టిది లభించేందుకు మేయరుసహాయపడాలని సన్మానపత్రంలో సంఘం వారు విన్నవించారు

మేయరు శ్రీ వెంగల్వ రాయన్ గారు ప్రత్యుత్తర మొసగుచూ మదరాసు మోటారుభాగాల వర్తకుల సంఘంవారికి కార్పొరేషను ప్రాతినిధ్యమివ్వటానికి తనకు హక్కులేదన్నారు అయితే మునిసిపల్ చట్టపవరణలు గూర్చి ప్రభుత్వానికి కార్పొరేషను అభిప్రాయముల సూచించటానికి ఒక అడ్ హాక్ కమిటీ నియమింపబడియున్నదని ఆకమిటీ సిఫార్సులు చేసేటప్పుడు యీసంఘానికి ప్రాతినిధ్యము లభింప చేసేందుకు తాను కృషి చేస్తానున్నారు మదరాసు నగర ప్రజల ఆరోగ్యము భాగా ఉండాలంటే మురికినీరూడెము మొదలగు మురికి స్థలాల్లో నివసించేవారి ఆరోగ్యమును ముఖ్యంగా కాపాడి అంటు వ్యాధులు వ్యాపింపనట్లు చేయడం అవసరమని వారు చెప్పారు అందుకుగాను సదాచార వైద్య దళములవారు అట్టి జనులకు వైద్యసహాయం చేసేందుకు వీలుగా వారి ఉపయోగానికి 10 మోటారు వానులు ఏర్పాటు చేయాలనే స్కీము తాను తలపెట్టియున్నట్లును, మోటారు విభాగాల వర్తకుల సంఘము ఒక మోటారుబండి విరాళంగా యివ్వటానికి సమ్మతించాలనియు మేయరు విజ్ఞప్తి చేశారు

సంఘాధ్యక్షుడు శ్రీ వి కుంజిత పాదంగారు ప్రధాన అతిథికి యితరులకు వందనములు తెలియజేస్తూ మేయరుకోరిన వైద్య సహాయ్యపు మోటారుబండి విరాళం యివ్వటానికి సంఘంవారు పూనుకలరని తెలిపారు

మోటార్ కార్ల పరిశ్రమ

సింప్సన్ కంపెనీ అధికార్లతో టారిఫ్‌బోర్డు చర్చలు

మద్రాసు, నవంబరు 8 టారిఫ్ కమిషన్ సభ్యులు డా॥ వి వి నారాయణస్వామినాయుడు, మోటార్ ప్రవీణుడు వార్విక్ గారలు సింప్సన్ కంపెనీని దర్శించి మోటారుకారు పరిశ్రమ విషయమై తాము చేస్తున్న విచారణ సందర్భమున ఉత్పన్నమైన సమస్యలనుగూర్చి కంపెనీ అధికారులతో చర్చలు జరిపారు తిరువాతి వారు అడిషన్ కంపెనీని, మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీని దర్శించారు ఈ సంస్థ ప్రాపకుడు శ్రీ సి రాజమ్‌గారితో చర్చలు జరిపారు

చెరుకు ధర తగ్గింపు

కృషిక్‌లోక్ పార్టీ తీర్మానం

మదరాసు, నవంబరు 9, ఆంధ్ర కృషిక్‌లోక్ పార్టీ కార్యవర్గము, లెజిస్లేచర్ కృషిక్‌లోక్ పార్టీ 7 వ తేదీన శ్రీ గాతు లచ్చన్న గారి అధ్యక్షతన సమావేశమై ఫాక్టరీలకు సప్లయిచేసే చెరుకు ధరను రు 1 12 0 నుండి రు 1-5-0 తగ్గించినందుకు చింతిస్తూ పునర్విమర్శ చేసుకొని చెరుకుకు గిట్టుబాటుఅయ్యే ధర నిర్ణయించవలెనని ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు ఈ విషయమై ఇండియా ప్రభుత్వముతో చర్చించవలసిందని శ్రీ యస్ జి రంగాగారిని కోరారు

భారతసేవక సమాజ ఆదయాలు

నరసింహదేవర సత్య నారాయణగారి ప్రసంగం

కాకినాడ, నవంబరు 8: భారత సేవకసమాజ ఆంధ్ర కార్యదర్శి నరసింహదేవర సత్యనారాయణగారు, క్రితం మంగళవారం సాయంకాలం, ఇక్కడి ఇంజనీరింగు కళాశాల హాలులో జరిగిన విద్యార్థుల సమావేశంలో ఉపన్యసిస్తు, స్వార్థత్యాగముతో పని చేయాలి దేశసేవకులను, ఒక పంథాక్రిందకు తీసికొనివచ్చుటే భారత సేవక సమాజలక్ష్యమని చెప్పారు స్వర్ణభారతసేవకులెల్లరు, యీ సమాజంలో చేరి, గ్రామసీమలను తేజోవంతమొనర్చుటకు కృషిసలుపవలెనని హెచ్చరించారు వేరు వేరు ప్రతిపాదనలు స్థాపించకుండా, గ్రామోద్ధరణను గ్రామపంచాయతీలు, సహకార సంఘాలద్వారా, సాధించవలెనని, సమర్థులను సాంఘిక నిపుణులను ముందుకు వచ్చి గ్రామస్థులకు తోడ్పడవలెనని విజ్ఞప్తి చేశారు

సత్యనారాయణ ప్రస్తుతదేశ ఆర్థిక పరిస్థితులను వివరించి, దేశాభ్యుదయానికి తలపెట్టిన పంచవర్ష ప్రణాళిక అమలు జరుగుటకు కమ్యూనిటీ ప్రాజెక్టులు జయప్రదమగుటకు, ప్రజలలో సంపూర్ణ విశ్వాసము కలుగజేయవలసి ఉన్నదని, రాజకీయపార్టీలతో గాని కులకక్షులతో గాని సంబంధం పెట్టుకోకుండా, అధికారాపేక్షతో గాక, వస్తూత్పత్తికి కృషిచేయడం అవసరమని అన్నారు

ఈ సభకు కమిస్టీ ప్రొఫెసరు డా॥ శర్మ అధ్యక్షత వహించారు కళాశాల ప్రిన్సిపాల్ యితర ప్రొఫెసర్లు, హాజరైనారు (స్వ వి)

భారతసేవక్ సమాజం

జిల్లాకార్యవర్గాలు

భారతసేవక్ సమాజంలో యీ క్రింది జిల్లాలందు దిగువ తెలిపినవారు కార్యవర్గముగా నియమితులైయున్నారు

విశాఖజిల్లా :- సమావేశకర్త శ్రీ యం జగన్నాథరావు, విశాఖపట్నం కార్యవర్గసభ్యులు :- (1) శ్రీ మిస్సుల సూర్యనారాయణమూర్తి (కొండకర్ల) (2) శ్రీ కోరుకొండ సుబ్బరాజు (అనకాపల్లి) (3) శ్రీ గెడ్డం సన్యాసిరావు (గుంటపల్లి) (4) శ్రీ దిగుమర్తి వెంకటస్వామి (విశాఖపట్నం) (5) శ్రీ వి యస్ మల్లికార్జునరావు (విశాఖపట్నం) (6) శ్రీ కరిదప్పు రామేశం (చోడవరం) (7) శ్రీ యం సత్యనారాయణ (విశాఖపట్నం, (8) శ్రీ జి విఅప్పారావు జిల్లాబోర్డు అధ్యక్షుడు విశాఖ (9) శ్రీ పెమ్మరాజు వెంకటరావు (విజయనగరం) (10) శ్రీ డి సరస్వతి (విశాఖ) (11) శ్రీ పి యల్ యన్ రాజు (విజయనగరం) (12) శ్రీ పసుమర్తి వీరభద్రస్వామి విజయనగరం

కడపజిల్లా -సమావేశకర్త శ్రీ టి పుల్లారెడ్డి (జమ్మలమడుగు)

కార్యవర్గసభ్యులు -(1) శ్రీ వాగిరెడ్డి సుబ్బారెడ్డి (సిద్దవటం) (2) పాదర్, వెండెల్ వాకర్ (బద్వేల్) (3) శ్రీ రెడ్డయ్యనాయుడు (గాటివీడు) (4) శ్రీ యం సుబ్బారెడ్డి (జమ్మలమడుగు) (5) శ్రీ యస్ సుబ్బారెడ్డి (కమలాపురం) (6) శ్రీ శ్రీ బాలిరెడ్డి (పులివెందల) (7) శ్రీ పి బాసిరెడ్డి (కడప) (8) శ్రీ జి రామిరెడ్డి (రావులపల్లి) (9) శ్రీ ఆర్ మునిరెడ్డి (కడప) (10) శ్రీ వీరబ్రహ్మంగారి సేజరు ఆనందాశ్రమం మైదుకూరు (11) శ్రీమతి కే రామసుబ్బమ్మ శ్రీ కే కోటిరెడ్డిపతి కడప (12) శ్రీ జి వెంకటరామనాయుడు కూచివారిపల్లి

పయ్యోలీ హత్య కేసు

ముద్దాయిలందరు అరెస్టయినట్లు మద్రాసు ప్రభుత్వ ప్రకటన

మద్రాసు, నవంబరు 9: పయ్యోలీ హత్య కేసులో ముద్దాయిలందరిని అరెస్టు చేసినట్లు మలబారునుంచి అధికారుల ద్వారా వచ్చిన సమాచారం తెలుపుతున్నదని చెప్పుతూ మద్రాసు ప్రభుత్వంవారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు చాలా మందిపై 107 సెక్షను పనుపరించి చర్య తీసుకోబడింది దుండగులను అరెస్టుచేసి వారిపద్దనుండి శాస్త్రీయ ధరాదకు నమూనాలు తీసుకోడమైంది జాఘాట్ వద్ద పిల్లల కలహానికి ఆర్ ఎస్ ఎస్ వారు మతకలహాలు జనపక్షంచారు జాయకులపై 107 సెక్షను ప్రకారము చర్య తీసుకొంటున్నారు పాలఘాట్‌లో ముస్లిమ్‌లకున్నూ ఆర్ ఎస్ ఎస్ కున్నూ కలహం జరగకుండా వారింపడమైనది పాల్‌ఘాట్ ముస్లిములపై వెంటనే చర్యతీసుకోడమైనది జిల్లా అంతటా పరిస్థితులు శాంతంగా వున్నాయి

నగరంలోని హిందూ స్త్రీలు జాతి కలను తనిఖీ చేసి జాతి అభివృద్ధికి సూచనలు ఇచ్చే నిమిత్తం ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది శ్రీయుతులు ఇ కృష్ణయ్యర్, ఎ గజపతి నాయకర్, యం సుబ్రహ్మణ్య అయ్యర్ ఎస్ పచ్చిదానందపిళ్లై, కార్పొరేషన్ కమిషనర్, ధర్మాదాయాలబోర్డు కమిషనర్ (కన్వీనరు) సభ్యులుగా నున్నారు.

సోషలిస్టు ప్రజాపార్టీల కలయిక

నెల్లూరుజిల్లా సోషలిస్టు కార్యకర్తలనిరసన

కావలి నవంబరు 8 నెల్లూరు జిల్లా సోషలిస్టుపార్టీ కార్యకర్తలు మొన్న రవివారం యీ తాలూకా సోషలిస్టుపార్టీ కార్యాలయంలో యల్లంటి కొండయ్యగారి అధ్యక్షతన సమావేశమై సోషలిస్టుపార్టీ ప్రజాపార్టీతో విలీనమవటాన్ని నిరసిస్తూ, యీ రెంటి కలయికవల్ల యేర్పాటైన ప్రజాసోషలిస్టుపార్టీతో తమకేమీ సంబంధంలేదని స్పష్టపరుస్తూ తీర్మానంచేశారు నెల్లూరుజిల్లా సోషలిస్టుపార్టీ, ప్రజాస్వామ్య సోషలిస్టుసిద్ధాంతాలపై మనుగడకే తెంచా, కార్యక్రమములతో పనుపుటకు తీర్మానించారు

బొంబాయిలో సెప్టెంబరు 27 వ తాత్కాలిక కేంద్రకమిటీతో, అక్టోబరు 18 వ యేర్పడిన తాత్కాలిక రాష్ట్రకమిటీతో కలసి, జిల్లాలో పార్టీని పునర్నిర్మాణము చేయుటకై, మద్దూరి చిన్నారెడ్డి, (కనీ వరు), యల్లంటి కొండయ్య, షేక్ పాదాహుస్సేన్, ఓర్పు లక్ష్మయ్య, మువ్వా వెంకటసుబ్బయ్యగారలతో ఒక తాత్కాలిక కమిటీని ఎన్నుకొన్నారు కొత్త సభ్యులను కోఆప్టు చేసుకొనడానికి యీకమిటీకి అధికార మివ్వడమైనది ఆంధ్రరాష్ట్ర సోషలిస్టుపార్టీ మాతృసంయుక్త కార్యదర్శి యం రూపరావుగారిపై తీసుకొన్న క్రమశిక్షణను వెంటనే పునర్విచారణ చేయించవలసిందిగా కేంద్రరాష్ట్ర తాత్కాలిక కమిటీలను కోరారు

జిల్లా మెట్రాంతాలలో ప్రతి గ్రామమున ఒక చొక్కడిపో పెట్టిందవలెనని, కొండవలూరుచెరువు భూములను, రాజకీయబాధితులకుగాక, పేద హరిజనులకు యివ్వించాలని, ప్రభుత్వాన్ని కోరుతూ మరికొన్ని తీర్మానాలు చేశారు (ఒ వి)

పగోదావరి ప్రజాసోషలిస్టు పార్టీ

తణుకు, నవంబరు 8 పగోదావరి జిల్లా ప్రజాసోషలిస్టు పార్టీ కార్యకర్తల, సానుభూతిపరుల సమావేశం, ఈ 8 వ తేదీన ఇక్కడ వీరగూచ నేని వెంకటనారాయణగారి అధ్యక్షతన జరిగింది గోకరాజు శ్రీరామరాజు ఎస్ కె వి ఎస్ కృష్ణావతారం పోమంచి లింగయ్య (ప్రభృతులుపహా జిలా వివిధ ప్రాంతాలనుంచి 20 మంది ప్రతినిధులు వచ్చారు గోకరాజు శ్రీరామరాజు, వీరగూచ నేని వెంకటనారాయణగారలు ప్రసంగమున సమావేశ ఆవశ్యకతను వివరపరచారు ప్రజాసోషలిస్టు పార్టీల విలీనకరణకు సభవారు హర్షామోదములు తెలిపారు

జిల్లా పార్టీ నిర్మాణమును గూర్చి, కృష్ణావతారం సిరిపల్లి సత్యనారాయణమూర్తి, నీలిరామారావు,, యం వి సూర్యనారాయణరాజు, ఎం యల్ జేవిడ్ షేక్ నాగూరు, మొదలగువారు ఉపన్యసించారు రాష్ట్రకమిటీవారికి, జిల్లా అడ్ హాక్ కమిటీని సూచించారు

ఈ సమావేశానికి, జిల్లా ప్రజాపార్టీలో ముఖ్యులవదను, శ్రీ యం తులు భూపతిరాజు సుబ్బతాతిరాజు, వసల సూర్యనారాయణరావు, గాదిరాజు జగన్నాథరాజు, కొమ్మారెడ్డి సూర్యనారాయణగారలు రాలేదు స్వ వి

ప్రొద్దుటూరులో వయోజన విద్యావారం

ప్రొద్దుటూరు, నవంబరు 7 తూర్పట్టణంలోని ఆఫీసర్లు ప్రముఖనాయకులు స్థానిక మునిసిపల్ కమీషనరు శ్రీ సి వి శంకరరావుగారి అధ్యక్షతన నిన్న సాయంకాలం హైస్కూలు భవనంలో సమావేశమై యీ 8వ తేదీ నుంచి 12 తేదీ వరకు ప్రొద్దుటూరులోను, తాలూకా అంతటా వయోజన విద్యావారము జరుపుటకు ఒక కమిటీని యేర్పాటు చేశారు జండా ప్రతిష్ఠాపన జండా దినోత్సవము, ప్రదర్శన కేంద్రములు యేర్పాటు చేయుట, వయోజన విద్యా కేంద్రములు ప్రారంభించుట మొదలైన అంశములు కార్యక్రమంలో చేర్చారు. యీ ఉత్సవాలు ఖర్చుల క్రింద మునిసిపాలిటిని 50 రూపాయలు విరాళమివ్వమని కోరుతూ తీర్మానించారు (స్వ వి)

భీమునిపట్నం తాలూకాలో వయోజన విద్యాప్రచారం

భీమునిపట్నం, నవం 8: కాకినాడలోని సంచార వయోజన విద్యాప్రచార బృందంవారు టి ఎస్ రావుగారి నాయకత్వాన అక్టోబరు ఆఖరు వారంలో ఈ తాలూకాలో ప్రచార పర్యటన చేశారు స్థానిక డిప్యూటీకలెక్టరు ఎస్ సూర్యనారాయణమూర్తి గారు ఈ పర్యటనలో పాల్గొని తోడ్పడినారు ఈ పర్యటనలు వీరు చిట్టివలస, రేవిడి, రేడిపల్లి, దాకమర్రి, చింతలవలస, భీమునిపట్నాలలో విద్యాకేంద్రాలు ప్రారంభించటం, ఉపన్యాసాలు చేయుటం, సినిమాలు చూపటం మొదలైనవి చేశారు

నర్సోదయ పత్రిక

మాచేర్లు, నవంబరు 8: కే శివారెడ్డి గోవిందరెడ్డిగారి సంపాదకత్వాన 'నర్సోదయ' అను పేరిట, తెలుగుపత్రికను వచ్చే జనవరి నుంచి ప్రచురించుటకు యీనెల 4వ తేదీన పగోదావరి జిల్లా కలెక్టరు యెదుట దీక్ష కమిషనరు పాంథాన్ గాంధి సిద్ధాంతముల ప్రచారమే యీ పత్రిక ఆశయమట

రాష్ట్రవార్తలు

చిత్తూరు

పట్టణ కాంగ్రెసుకమిటీ ఆఫీసర్ల భవనంలో చంద్రగిరి డిప్యూటీ కలెక్టరు కె ఆర్ శాస్త్రిగారి అధ్యక్షతన గత 29 వ తేదీ సాయంకాలం జరిగినసభలో, పార్లమెంటు డిప్యూటీ స్పీకరు అనంతశయనం అయ్యంగారు విదేశాలలోతిమను అనుభవములను ప్రస్తావించారు [కొమ్మెల్లు పార్లమెంటరీ మహాసభకు భారత ప్రతినిధిగా వెళ్లి, కెనడా, అమెరికా ఇంగ్లాండు ఫ్రాన్సు ఇటలీ మొదలగు దేశాలలో పర్యటించి అనంతశయనం అయ్యంగారు అక్టోబరు 28 వ తేదీ రాత్రి చిత్తూరుకు వచ్చారు] చాలా మంది న్యాయవాదులు, విద్యార్థులు ఉద్యోగులు సభలో పాల్గొన్నారు

ఒక్క ఫ్రాన్సులో తప్ప, తాము చూచిన మిగత దేశాలన్నింటిలోనూ, స్వపరిపాలన దక్కగా అమలు జరుగుచున్నదని చెప్పారు ఆర్థికంగా చాలా బడి ఉన్న దేశాలకు తన సహాయం చేసి తమస్థాయికి తీసుకొని రావలెనే ఆపక్షి, ఆదేశీయులకు ఉన్నట్లు కల్పించలేదని అన్నారు వెనకబడిన దేశాలకు ఘనీయం చేసి పైకి తీసుకొని రానిదే కమ్యూనిజాన్ని ఎలా అరికట్టగలరుఅని తాను ఆనేక సభలలో హెచ్చరించినట్లు చెప్పారు కెనడాదేశం సర్వసంపత్సమృద్ధంగా ఉన్నదని, అయితే దేశానికి తగినంత జనాభాలేదని, స్థిరనివాస మేర్పరచుకొనుటకు ఎవరైనా రాదలిస్తే వాళ్లను రానివ్వడం లేదని చెప్పుకొచ్చారు పర్యటించిన దేశాలలో, భారతదేశ స్థితిగతులు వారికి తెలిసినట్లు కన్పించలేదని, అయితే మెహరాయెడ గౌరవము ఉన్న గాంధీ సిద్ధాంతాలయెడ వారికి మమకారం ఉన్నట్లు లేదని అన్నారు మనదేశంలో వయోజన ఓటింగు పద్ధతిపై జరిగిన ఎన్నికలను వారు శ్లాఘిస్తున్నట్లు తెలియజేశారు

వీరవరం

శాలభక్త తుధార్థ సేవక సంఘం వారు ఈ గ్రామంలో (పెద్దాపురం తాలూకా) అక్టోబరు 10 వ తేదీల గాయతూ, రోజూ మమారు 400మంది పేదలకు గంజిపోస్తున్నారు శ్రీమతి పెద్దుంబేవి తాయారప్ప, శ్రీమతి కొర్లపూడి వరవయ్యమ్మగారల ఆధ్వర్యాన విద్యార్థులు గ్రామంలో చందాలు వసూలు చేసి యీ కార్యక్రమానికి తోడ్పడుతున్నారు

మంగాపురం

ఈ గ్రామంలో (చిత్తూరు తాలూకా) పౌరసత్వ శిక్షణ పొందుతున్న వారి సమావేశం అక్టోబరు 27 వ జరిగింది చిత్తూరుజిల్లా విద్యాధికారి ఆర్ వరసింహులు నాయుడుగారు, పౌరసత్వశిక్షణాపరిశీలకులు విశేషపరుస్తు ఉపన్యసిస్తూ పంచకృతమైన జీవితాన్ని గడపడమెలాగో శిక్షణలు నేర్చుకోవాలన్నారు ఉపాధ్యాయులు, యితరులు తమను అనుకరించేట్లు, ఆదర్శప్రాయులుగా ఉండాలన్నారు శిక్షణాధికారి ఆర్ ఎం రెడ్డిగారు, శిక్షణ శిబిరంలో పాటు వివిధ కార్యకలాపాలను వివరించారు

హోస్నూరు

ఈ గ్రామ (రాయదుర్గ తాలూకా) కరణం వరసింగరావుగారి చెల్లెలు చి॥ బా॥ లక్ష్మీదేవమ్మను, చి॥ శ్రీపతిరావునకిచ్చి అక్టోబరు 27 వ తేదీన వివాహం చేశారు ఈ పందర్భంలో 28 వ తేదీన, కవులు విద్వాన్ రావాడ వెంకటరమణశాస్త్రి, కప్పగల్లు పంజీవమూర్తి, పెలుగోడు ఆశ్వత్థరావు గార్లను సన్మానించారు

గుంటూరు

గోటరీ క్లబ్బువారి యాజమాన్యాన 1 వ తేదీ సాయంకాలం హిందూకళాశాల గ్యాలరీహాలులో పట్టణములోని హైస్కూళ్ళ విద్యార్థులకు వాక్పటు రత పోటీలు జరిగినవి ఈ పోటీలలో మాడేటి గురవయ్య హైస్కూలు, యువల్ సీ యం హైస్కూలు, హిందూకాలేజి హైస్కూలు మూర్తమే పోటీలో పాల్గొన్నవి మొత్తం ఆర్గురు విద్యార్థులు పోటీచేశారు ప్రథమంగా నిర్ణయింపబడిన హైస్కూలుకు మొదటి బహుమతిగా వీల్డు నొకదానిని రోటేరియన్ మృత్యుంజయ రావుగారు బహూకరించారు హిందూ కళాశాల ఉపాధ్యాయులు శ్రీమందలపర్తి ఉపేంద్ర శర్మగారు కళాశాల ఉపాధ్యాయులు శ్రీ శ్రీనివాసరావుగారు జడ్జిలుగా నిర్వహించారు

గోటరీక్లబ్బు అధ్యక్షులు పత్రికారి నికల్ రావుగారు ప్రథమ బహుమతి వీల్డు మాడేటి గురవయ్య హైస్కూలు వకు వచ్చినదనియు, విద్యార్థులలో ప్రథమముగా మాడేటి గురవయ్య హైస్కూలు విద్యార్థి వచ్చాడనియు, రెండవ బహుమతి హిందూకాలేజి హైస్కూలు విద్యార్థికి వెళ్లినదని ప్రకటించారు డా॥ యస్ మల్లికార్జునరావుగారి వందనములతో పోటీలు ముగిసినవి

కోమటిపల్లి

ఈ గ్రామంలో (పాలకొల్లు తాలూకా) అక్టోబరు 30 వ తేదీన యువజన గ్రంథాలయం స్థాపించబడింది ప్రారంభోత్సవ సందర్భంలో, టి వెంకటేశ్వర్రావుగారు పతాకావిష్కరణ చేశారు చెలికాని సూర్యప్రకాశరావుగారు గ్రంథాలయం తెరచారు కొల్లి వెంకటకూర్మనాయుడుగారు అధిక అభ్యుదయ వహించారు ఎభిలు (గ్రంథాలయానికి 180 రూ॥ లు విరాళాలుగా లభించినవి ప్రకాశరావు కూచుల వెంకట్రావు, పాలా సూర్యారావుగారలు సభలో ఉపన్యసించారు

వజ్రకరూరు

ఈనెల 3 తేదీ రాత్రి డాక్టరులక్ష్మీనరసింహగారి అధ్యక్షతక్రింద యువజనసంఘ వర్షపత్యభ్య సమావేశము, కార్యవర్గ ఎన్నికలు జరిగినవి

యువకులు అత్యుత్సాహముతో, కార్యదీక్షతో, సామరస్యతతో పనిచెయ్యాలని శ్రీ కె నూకిన్య నారాయణరావుగారు సలహాయిచ్చారు నూతన ఎన్నికలలో అధ్యక్షులు పట్టా యూపక్ గారిని కార్యదర్శిగా యస్ హనూన్నూరిప్పగారిని యోగ్రేసముగా యెన్నుకొన్నారు

ఎన్నికైనతర్వాత నిరక్షరాస్యతా నిర్మూలనకు కృషి, యువకులను రాజకీయంగాను, కారికక మానసికంగాను, వైజ్ఞానికంగాను అభివృద్ధి పరచడానికి కృషిచేయాలని తీర్మానించుకొన్నారు

తాడేపల్లిగూడెం

అఖిల భారత క్రీడా యూనియన్ కాంగ్రెస్ దినోత్సవం అక్టోబరు 30-వ తేదీన ఇక్కడ పగో జిల్లా బస్సు వర్కర్ల యూనియన్ కార్యదర్శి మీరాగారి అధ్యక్షతన జరిగింది ఎం వి ఎస్ కపర్దీ, గారపాటి సత్యనారాయణ, ఎస్ ఆర్ బాట్లుగార్లు కార్మికోద్యమం నిర్మాణం గురించి ప్రసంగించారు కార్మికుల యోగక్షేమాలకోసం కృషిచేస్తున్న సంఘాలను సంఘటితపరుచుటకు కార్యకులు కృషిచేయాలని తీర్మానించారు నిర్వాహక ప్రాంతాలలో ఆంధ్రరాష్ట్రం వెంటనే ఏర్పాటుచేయాలని, ప్రభుత్వం తన పెట్టిన కొత్త పన్నులు విరమించాలనీ కూడా తీర్మానించారు

పెనుగలేరు

ఈగ్రామంలో (పగోదావరిజిల్లా) యాజ్ఞవల్క్య మహర్షి జయంత్యుత్సవము వైభవముగా జరుపబడినది అన్ని జిల్లాలనుండి 200 మంది ప్రతినిధులు వచ్చారు ఉదయం పూజాపురస్కారములు, మధ్యాహ్నం సభ జరిగినది నూతన సంఘ కార్యవర్గమునకు ప్రధానాజ భానుమూర్తిగారిని అధ్యక్షులుగను, పెలువలి వెంకటసుబ్బారావుగారిని కార్యదర్శిగను, తోలేటి కృష్ణమూర్తిగారిని కోశాధిపతిగను ఎన్నుకున్నారు

బందరు

ఈ నెల 2 వ తేదీ సాయంకాలము శ్రీ పి లక్ష్మీపతిశాస్త్రిగారి అధ్యక్షతన స్థానిక జాతీయ సేవాసంఘంవారి సభ జరిగినది

సుప్రసిద్ధ కవర్నరు డా॥ పట్టాభి సీతారామయ్య పంతులుగారు యిటీవల నాగపూరుసభలో ఉపన్యసిస్తూ సంస్కృతభాష, గురించి హెచ్చరించిన పందర్భమును పురస్కరించుకొని దక్షిణదేశములో జాతీయ భాషగా సంస్కృతమును అమలు జరుపాలని మద్రాసు ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు

సభవారు రాసున్న పంచాయతీల ఎన్నికలలో బహిరంగ ఓటింగుపద్ధతిని పనికిరాదని ఖండించారు ఆంధ్రరాష్ట్రముకొరకుపని చేశాతము నిరాహారదీక్ష వహించిన శ్రీ బాటి శ్రీరాములు గార్కి సభవారు అభినందించారు ఇటీవలి కరైకుడిలోని సభలో శ్రీమాన్ సి రాజగోపాలాచార్యులు గారు తమిళులు రాముకు ఆంధ్రులు రావణులు అని పోల్చిచెప్పటను, రాజాజీ మద్రాసుప్రభుత్వ నాయకుడుగాయుండి మద్రాసు నగరము తమిళులదేయని చెప్పటను సభవారు తీవ్రముగా గర్హిస్తూ తీర్మానముచేశారు

విల్లివాకం

ఈ గ్రామంలోని తెలుగుపాఠశాల సొసైటీకి యీ 3 వ తేదీన యీ దిగువవారు కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకోబడిరి ఎ ఎస్ సి రావు (అధ్యక్షులు) ఎ వేలుగోపాల రెడ్డి (కార్యదర్శి) జి కోటయ్య (సహాయ కార్యదర్శి) పి చంద్రరావు (కోశాధికారి) ఎ రామసుబ్బారెడ్డి (కరస్పాండెంటు) కె ఎస్ వెంకటరాఘవులు రెడ్డి, డి హెచ్ వి ఆర్ సుబ్బరాయశాస్త్రి, ఎం ఎస్ నారాయణమూర్తి, ఇ ఎల్ జనార్దనరావు గారలు

సభలు-సమావేశాలు

ఈ 18 వ తేదీ మధ్యాహ్నం పశ్చిమగోదావరిజిల్లా సంఘ సేవకుల మహాసభ జరుగును

గుంటూరుజిల్లా గ్రామోద్యోగసంఘం 15 వ వార్షిక మహాసభలు, నవంబరు 29, 30 తేదీలలో, గుంటూరులో ఏకాదండయ్యపంతులు హాలులో జరుగును నడింపల్లి నరసింహారావుగారు అధ్యక్షతవహిస్తారు జిల్లాకలెక్టరు ఎ కృష్ణస్వామి మహాసభను ప్రారంభించెదరు మహాజనసభకు తీర్మానములు పంపదలచుకొన్నవారు 26 వ తేదీలోపుగా కార్యదర్శి పేర పంపవలెను

వ గోదావరిజిల్లా విద్యార్థి ఫెడరేషన్ కాకినాడలో, పాలకొల్లు నుండి భీమవరం మార్చబడింది

గోషల్ అండ్ కల్చరల్ క్లబ్

మదరాసు, నవంబరు 9 స్వామి సీతారాం 11 తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటలకు 34 పర్త్యాగరాయరోడ్‌లోని పోషల్ అండ్ కల్చరల్ క్లబ్ వద్ద "ఢిల్లీకి మా ప్రయాణం" అనే విషయమై ఉపన్యసిస్తారు

విదేశవిద్యావిధానాల పరిశీలనావకాశం

ఉపాధ్యాయులకు కలిగించాలని కోరిక

నిడదవోలు, నవంబరు 6 ఈ తాలూకా ఉపాధ్యాయ మహాసభ ఈ మధ్య జరిగింది జిల్లా ఉపాధ్యాయ సంఘాధ్యక్షులు బి గోపాలయ్యగారి అధ్యక్షతన రిటైర్డు డిప్యూటీ కలెక్టరు యస్ వి నాయుడుగారు సభను ప్రారంభించారు ఆహ్వాన సంఘాధ్యక్షులు టి సుబ్బయ్యగారు సభికులకు స్వాగతం చెప్పారు కార్యదర్శి బి శ్రీరాములుగారు నివేదికను సమర్పించారు వి విజయరామరాజు, వి సుబ్బన్న నరసింహారెడ్డి, మహబూబ్, ఇనిస్పెక్టరు కె జాశేరుగార్లు ఉపన్యసించారు అధ్యక్షోపన్యాసంలో గోపాలయ్యగారు ఉపాధ్యాయులు కేవలం జీతాలకై ఆందోళన చేస్తూన్నారని భావించుట పొరపాటనీ, ప్రజానుకూలమైన విద్యావిధానాన్ని పాటించుటకుకూడా సంఘాలు తీవ్రకృషి చేస్తున్నవనీ, దేశాభ్యుదయోన్ముఖులు తులగోరు సహృదయులందరీ పుణ్యమానికి సహకరించాలనీ అన్నారు తర్వాత నిర్బంధప్రాథమికవిద్య జయప్రదం కావాలంటే పేదవిద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం పెట్టాలనీ, విదేశాలలోవిద్యావిధానాన్ని పర

క్షామ పీడితులకు రామకృష్ణ మిషన్ సేవ

ధాన్యదాన కేంద్రాల స్థాపన

కడప, నవంబరు 7: ఈ జిల్లాలో కొనుపీడితుల సహాయార్థం రామకృష్ణ మిషన్‌వారు యిదివరకే చాలాకాలం ఉచితంగా బీదలకు ధాన్యం పంచడానికి కొన్ని కేంద్రాలు పెట్టారు ఇటీవల, పద్దిరాల, గ్రామంలో, ఒక కేంద్రము, తలమాచి పట్నంలో ఒక కేంద్రము పెట్టారు ఈ రెండు కేంద్రాలలోనూ సుమారు 1360 కుటుంబాలకు ధాన్యం పంచి పెడుతున్నారు కాయకూలి కాలూకాలూ సూలిపేరు గ్రామంలో ఒక కేంద్రం పెట్టి 600 కుటుంబాలకు ధాన్యం పంచి పెడుతున్నారు గాలివేడు గ్రామంలో 200 మంది పేద విద్యార్థులకు మధ్యాహ్నం అన్నం పెడుతున్నారు దాప్పేపల్లి, లక్కిరెడ్డిపల్లి పెట్టిపల్లి (రాయచోటికాలూకా) గ్రామాలలో, మిషన్‌వారు కడుపుతున్న ధాన్యదాన కేంద్రాలను ఆ ప్రాంతాలలో నుంగారు పంటలు చేతికివచ్చినందున - మూసివేశారు కాయలసీమ మూడు జిల్లాలలోనూ ప్రస్తుతం మిషన్‌వారు 19 ధాన్య దాన కేంద్రాలను, 4 పంగటి కేంద్రాలను, స్కూలు పిల్లలకు మధ్యాహ్నం భోజనం పెట్టే 4 కేంద్రాలను, కడుపుతున్నారు

తిరుత్తని తాలూకా రైతుల దుస్థితి

తిరుత్తని, నవంబరు 7: విశాఖ కార్తె ప్రవేశించినా, ఋతుపవనాలు పూర్తిగా ప్రతికూలంగా మారుటచేత, పెరువులు, కాల్వలు, బావులు మట్టులుశూన్యంగా తయారైనవి ఇటీవల కొద్దిపాటి వర్షంకురిసినా, యిందుకాకారగాపడదు, పరిస్థితి అసలు వర్షం కురవనట్లుగానే ఉన్నది ఈ కొద్దిపాటి వర్షానికి, చిన్నా పెద్దరిజర్వాయర్ అధికారులు తిరుత్తని, పుత్తూరు, కాళహస్తి ప్రాంతాలలో కరవు తీరిందని, పడమటి తాలూకాలైన, చిత్తూరు పలమనేరు, బాయిల్పాడు, మదనపల్లి తాలూకాలలో మాత్రమే కరవున్నదని ప్రకటించడం, తిరుత్తని తాలూకాలో, కరవుపత్యాలు, తక్కావి ఋణములు యిచ్చే పద్ధతికి స్వస్తి చెప్పించడం, యీ ప్రాంతంలోని రైతులకు గోరుచుట్టుపై రోకంటిపోటు కలిగి ఉన్నది

ఈ నాడు యీ తాలూకాలో రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతం తాలూకాలో పేలకొలది ఎకరాల భూమి, విడుపడిఉన్నది రైతులకు కరవతి సులభంగా దొరకుటలేదు పట్టీలు విపరీతంగా పెరిగిపోతున్నవి పండి బంగారు పగలు కురువకపోతే గాని అప్పుపుట్టడం లేదు ధాన్యాల ధరలు గూడా రోజు రోజు పెరిగిపోతున్నవి రైతుల గోడవలు యిలా ఉండగా, కూలి జారిజనం పనులు లేక అల్లాడుతున్నారు ఈ పరిస్థితులు 1359 ఫసలీ భూమిశిస్తు వసూళ్లకు 1958 మార్చి కరణం బాయిదా ఉండిగూడా తిరుపతి దేవస్థానం ఎస్టేటు మేనేజిమెంటువారు, యిప్పటికీ తీవ్రప్రయత్నాలు సాగిస్తున్నారు

బీద విద్యార్థులకు గ్రంథాలయం

రామకృష్ణ మిషన్ సహాయం

కడప, నవంబరు 7 ఇక్కడి నవర్న మెంటు అర్ట్సు కళాశాలలో, బీద విద్యార్థుల కోసం ఏర్పాటుచేసివారామకృష్ణ పరమహంస, గ్రంథాలయానికి గత 80 రోజ్యాపత్యం జరిపారు ప్రారంభోత్సవం చేశారు. ఆనందదృశ్యంలో జరిగిన విద్యార్థులు, ప్రొఫెసర్లు సమావేశంలో స్వామిజీ ఉపన్యసిస్తూ, మానవసేవ లేకుండా మానవ సేవ అంటూ ఉండదని అన్నారు వివేకానంద ప్రచార సంస్థలతో పోల్చిమాస్తే, తమ సంస్థ చిన్నదిగానే కన్పిస్తుందని అయితే కొద్ది కాలంలో తమ సంస్థ గూడా దేశవ్యాప్తం కాగలదని ఆశిస్తున్నారని చెప్పారు

రాయలసీమలో రామకృష్ణ మిషన్ చేసిన సహాయ కార్యక్రమాన్ని వివరిస్తు, ప్రభుత్వం జ్వారాగాని ఉదాసులైన ప్రజలనుండిగాని, మిషన్‌వారికి ధనధాన్యం రూపేణా కక్షలు రూపాలనుగల సహాయం లభించిందని పల్లడించారు ఈ దబ్బులో పేద విద్యార్థులకు 10 వేల రూపాయలు ఎక్కువ ఖర్చయిందదానికి వీలుపడ లేదని, ఈ 10 వేలలోనూ, కడప పేద విద్యార్థుల గ్రంథాలయానికి, పాఠ్య పుస్తకాలు కొనడానికి, కయ్యి రూపాయ మాత్రమే ప్రత్యేకించడం జరిగిందని చెప్పారు

సభకు అధ్యక్షత వహించిన, టి శేషాద్రిగారు, ఈ గ్రంథాలయానికి రామకృష్ణ పరమహంస పేరు పెట్టడం సముచితమని అన్నారు కళాశాల క్రిస్టియానాల మిలుల్లా స్వామిజీ యిచ్చిన పుస్తకాల వివరాలను స్వీకరించి, రామకృష్ణ పరమహంసకు అంకితచేశారు స్వ వి

ఐదుగురికి ద్వీపాంతర వాసశిక్ష

చిక్కేపల్లి హత్య కేసులో జిల్లాజడ్జి తీర్పు

అనంతపురం, నవంబరు 7: చిక్కేపల్లి హత్య కేసులో పెద్ద అలెప్పమొదలను ఐదుగురకు జిల్లాజడ్జి డి రంగయ్యశెట్టిగారు నిన్న ద్వీపాంతర వాసశిక్ష విధించారు మరి 8 మందిని వదిలివేశారు

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ఆ పూరిలోని అళ్వత్తరెడ్డికిని అలెప్పకును ద్వేషము ఉన్నది గత ఏప్రిల్ 28-న అళ్వత్తరెడ్డి పొలమునుండి వాపసు వస్తుండగా ఆ ద్వేషమువల్ల అలెప్ప మొదలనవారు అతనిని అడ్డగించారు అతనికి సహాయముగా వచ్చిన జి ఎరికలప్పను హత్య చేశారు (స్వ వి)

చెరుకుపల్లి ఫిర్కా గ్రామోద్యోగుల సభ

చెరుకుపల్లి, నవం 6: ఈ ఫిర్కా గ్రామోద్యోగుల సమావేశము కవగాలలో జరిగింది ఎస్ టి పి లకు కలిగించిన పదుపాయాలను గ్రామోద్యోగులకు కూడా కలిగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు ఈ సంవత్సరం అధ్యాతుడుగ గోగినేని వెంకట సుబ్బయ్య చౌదరి, కార్యదర్శిగ ఆకంబాకం కరణంగారిని ఎన్నుకొన్నారు

పౌరసౌకర్యాలయెడ నిర్లక్ష్యం

భీమవరం పురపాలక సంఘ పాలనపై కలెక్టరు విమర్శ

భీమవరం, నవంబరు 6: భీమవరం పురపాలక సంఘం పౌరులకు పౌరకార్యాలేమీ కలిగించడంలేదు ఆర్థిక పరిస్థితిని బట్టిచూస్తే వారు తర్వాత దేశోపకలపిక ప్రయోజనకరమైన పనుల చేశారు పున్నాయి' అని పశ్చిమగోదావరిజిల్లా కలెక్టరు జె ఎల్ స్వీన్ ఈ పురపాలక సంఘ 1951-52 సంవత్సర పరిపాలనా నివేదిక విమర్శిస్తూ అభిప్రాయం వెలిపుచ్చారు వారి విమర్శలో ఈ దిగువ అంశాలు పున్నాయి యీ పురపాలక సంఘం ఆజమాయిషీలో 10 ప్రాథమిక పాఠశాలలు, ఒక ప్రాథమికోన్నత పాఠశాలవున్నాయి అయితే ప్రాథమిక విద్యాబోధన పిరు అమలు చేయలేదు ఈ విషయంలో సంఘం తన విధ్యుక్తాన్ని నిర్లక్ష్యం చేస్తున్నది విద్యార్థుల ఉపయోగం నిమిత్తం క్రీడా స్థలాలు ఏర్పాటు చేయవలసి ఆగత్యం పాయిఖానాలు కూడా మూర్చించనుని విదుకు కూచించి బాధ్యత తీసుకోలేదు. మురుగు బోదెలు పరిగ్గాలేవు దోమల్లోని మురుగునీటిని బయటికి తీసుకుపోయే పొర్యంకూడా లేదు బళ్ళదొడ్డి, బస్సుస్టాండులో ప్రజలకు సౌకర్యంగాలేవు ప్రయాణీకులకు విశ్రాంతిశాలలు కట్టించాలి (స్వ వి)

గుంటూరుజిల్లా కవుల సన్మానం

(స్వకీయ విలేఖరి)

నర్సరావుపేట, నవంబరు 8 స్థానిక కవితా సమ్మేళన కవితాగోష్ఠివారు, తమ సంస్థయొక్క యూడవ వార్షికోత్సవ సందర్భమున, నర్సరావుపేట, చినకొండ, పల్నాడు తాలూకాల వాస్తవ్యులైన శిష్టకవులను ఆహ్వానించి, 2 3 తేదీన, ఉచితరీతి వారిని సన్మానించారు ఈ కవి సన్మానసభలో, ఆస్థానకవి శ్రీ త్రిపాదికృష్ణమూర్తి శాస్త్రి, జి జానూరు, బాయని సుబ్బారావు, కొప్పరపు సోదరకవులు పల్నాటి సోదరకవులు మున్నగువారు పాల్గొన్నారు

మున్సిపల్ హైస్కూలు ఆవరణలో స్థానిక సబ్‌జడ్జి కలెక్టరు సుబ్రహ్మణ్యం చౌదరిగారి అధ్యక్షతన జరిగిన సభకు మూడు జాలుకు వేలమంది జనం వచ్చారు శ్రీ పాద కృష్ణమూర్తిశాస్త్రిగారు, ఆంధ్ర సాహిత్యమును గురించి ఉపన్యసించారు మిగతి కవులు, తమ తమరచనలలో కొన్ని పద్యములను చదివి వినిపించారు శ్రీపాద కృష్ణమూర్తి, తదితర కవులకు, శాలువలు, కొంత డబ్బు యిచ్చి సత్కరించారు సభాధ్యక్షులు చౌదరిగారు, కృష్ణమూర్తిశాస్త్రిగారు తెలుగు వాఙ్మయానికి చేసిన సేవను ఉగ్గడించారు ఆహ్వానసంఘం తరపున భాగవతుల సుబ్బారావుగారు, శాస్త్రిగారికి పద్య పంచరత్నములను సమర్పించారు తిరువీధుల సమితిమధ్యక్షుడు రామకృష్ణయ్యగారు, యీ కార్యమునకు తోడ్పడిన దాతల పేర్ల చదివి, ప్రతిసంవత్సరము, యీవిధంగా కవితాగోష్ఠిని జరుపవలసిందిగా పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

డిటెన్షన్ విధానం

విద్యార్థుల నిరసన

కుండితవిల్లూరు, నవంబర్ 8 కణుకు తాలూకా విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తలు యీనెల 2-వ తేదీన పెనుగొండలో కాకరపర్తి హైస్కూలు విద్యార్థి కె సత్యనారాయణరాజు అధ్యక్షతన సమావేశమై, హైస్కూళ్లకు మద్రాసుప్రభుత్వం మరల డిటెన్షన్ విధానం ప్రవేశపెట్టనందుకు నిరసిస్తూ తీర్మానంచేశారు 'డిటెన్షన్‌విధానం' కేవలం విద్యకుప్రతిబంధకమేనని గత అనుభవంవల్ల తేలింది కాబట్టి యీ విధానాన్ని ఉపసంహరించుకో వలసిందిగా కోరుతున్నాము" అని తీర్మానంలో ఉదహరించారు

తాలూకా విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి వి సూర్యనారాయణగారు నివేదిక సమర్పించారు జిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి వి వీరాస్వామిరాజా విద్యార్థి ఫెడరేషన్ కార్యక్రమం వివరించారు

నవంబర్ 29, 30 తేదీలలో కణుకులో జరిగే జిల్లా విద్యార్థి ఫెడరేషన్ మహాసభలకు అహ్వానిస్తూ సమావేశంలో తీర్మానించారు వివాదగ్రస్త ప్రాంతాలను మధ్యపక్షి పరిష్కారానికి, లేదా జనవాక్యనిర్ధారణకు పదరి నిర్వివాద ప్రాంతాలతో పాటుగ ఆంధ్రరాష్ట్రం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానంచేశారు

కార్పొరేషన్ క్షయ ఆస్పత్రి

రూ 30,000/-లు అప్పు ఇవ్వడానికి ప్రభుత్వ అంగీకృత

మద్రాసు, నవం 7: ఓటేరిలోని కార్పొరేషన్ క్షయాస్పత్రిలో ఎలక్ట్రిక్ లిఫ్టు ఏర్పాటు చేసేందుకు కార్పొరేషన్ కోరిన రూ 80,000/ల అప్పు ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకృతి తెలిపింది. ఈ అంశాన్ని 1953-54 బడ్జెట్‌లో చేర్చవలసిని తెలుపుతూ ప్రభుత్వం కమీషనరుకు తెలియచేశారు.

రాజమండ్రి 11 వవార్డు స్త్రీల రిజర్వుడు స్థానం

శ్రీ మతి జనమంచి రూన్సీ కృష్ణవేణి ఎన్నిక

రాజమండ్రి, నవంబరు 8 స్థానిక పురపాలక సంఘంలోని 11 వ వార్డు స్త్రీల రిజర్వుడు స్థానమునకు ప్రజాసోషలిస్టు పార్టీచే బలపరుపబడిన, శ్రీమతి జనమంచి రూన్సీ కృష్ణవేణిగారు ఎన్నికైనారు కమ్యూనిస్టులచే బలపరుపబడిన శ్రీమతి చింతలపూడి కంగరాజు గారికి 68 ఓట్లు తక్కువ వచ్చి ఓడిపోయారు

ఈ స్థానమునకు పోలింగు నిన్న జరిగింది ఈ ఉదయం, కమీషనర్ కృష్ణయ్య చెట్టిగారు ఓట్లు లెక్కించి ఫలితం ప్రకటించారు

సాలూరు మున్సిపల్ ఛైర్మన్

టి రామారెడ్డిగారి ఎన్నిక

పాలూరు, నవంబరు 7: స్థానిక పురపాలక సంఘానికి శ్రీ టి రామారెడ్డిగారు అధ్యక్షులుగా ఎన్నికైనారు వీరికి 12 ఓట్లున్నూ, ప్రత్యర్థి అల్లు ఎరుకు బాయుడు గారికి 6 ఓట్లున్నూ వచ్చినవి

పురపాలక సంఘాల అధ్యక్ష ఎన్నిక

మద్రాసు, నవం 7: వరపాలావు పేట పురపాలక సంఘాధ్యక్ష ఎన్నిక ఈ 15-న, ఓంగోలు పురపాలక సంఘ అధ్యక్ష ఎన్నిక ఈ 11-న జరుగనున్నవి

3 వ తరగతి టిక్కెట్లతో 2 వ తరగతిలో ప్రయాణం

బందరురైలులో పోలీసుల చర్య

బందరు, నవంబరు 6 కొన్నకుధ్యాన్నం 3 గంటలకు కొవవాడినుంచి బందరువచ్చే పాసెంజరు రైలులో కొందరు పోలీసులు సేరస్తులను వెంట పెట్టుకొని 3 వ తరగతి టికెట్లతో 2 వ తరగతిలో ప్రయాణంచేసి బందరు స్టేషనులో దిగారు టికెట్ కలెక్టరుకు 3 వ తరగతి టికెట్లు చూపగా 2 వ తరగతిలో ప్రయాణం చేసినందుకు పోలీసుచార్జీ కట్టాలని కోరారు 3 వ తరగతిలో స్థలంలేనందున 2 వ తరగతిలో ప్రయాణంచేశామని వాదించారట ఈ ఉదంతం విని స్టేషన్‌మాస్టరుగూడా వచ్చాడు కాని పోలీసులు పోలీసు చార్జీలు కట్టకుండానే వెళ్లిపోయినట్లు స్టేషనుమాస్టరు పై రైల్వే అధికారులకు ఫిర్యాదు పంపినట్లు తెలియవచ్చింది (స్వ వి)

కృష్ణాజిల్లా గ్రామాభ్యుదయసంఘసమావేశం

రైతుల సహకార లోపంవల్ల రోడ్డు వేయటానికి ఆటంకం

నూజివీడు, నవంబరు 8 కృష్ణాజిల్లా గ్రామాభ్యుదయ సంఘసమావేశము బెజవాడ పబ్లిక్ కలెక్టరు కిషను బ్రహ్మయ్యగారి అధ్యక్షతన తూర్పు తిరువూరులో జరిగింది జిల్లాబోర్డు అధ్యక్షుడు కాకాని వెంకటరత్నం, గోపరాజు రామచంద్రరావు, యిర్నేనిదేవయంతీదేవి, డిప్యూటీడైరెక్టరు తంగిరాల రఘురావు, గుంటూరు దివిజనల్ యిన్స్పెక్టరేటు యింజనీరు, జిల్లా వ్యవసాయోద్యోగి, జిల్లా వెల్ఫేరు ఆఫీసరు, జిల్లామెడికలుఆఫీసరు, జోనల్ రేటేవు పబ్లిసిటీ ఆఫీసరు, ఆహారోత్పత్తి అసిస్టెంటు యింజనీరు మున్నగువారు హాజరైనారు. జిల్లా గ్రామాభ్యుదయోద్యోగి కి సత్యనారాయణరావుగారు గత సమావేశానంతరం జరిగిన పనులను వివరించారు నూజివీడుతాలూకాలో పుల్లవల్లినుండి రంగవరగూడెంకు రోడ్డు వేయుటకు నిర్ణయింపబడియున్నదనీ, కాని రంగవరగూడెపు రైతులు పలుగురు తమ భూములు ఇవ్వజాలమన్నారనీ, అందువల్ల పని నిలిచివున్నదనీ తెలిపారు అక్టోబరు 7-వ నూజివీడు డిప్యూటీ కలెక్టరు టి వేదాంతమూర్తిగారు ఆ రైతులను పిలిపించి భూములను ఇవ్వవలసిందిగా అనేక విధముల కోరినప్పటికీ వారు విన లేదనీ, రైతులను ఒప్పించుటకు యింకా ప్రయత్నములు జరుగుతున్నాయనీ తెలిపారు వారు ఒప్పుకోవటంతోటే పని ప్రారంభించడానికి ఏర్పాట్లుజరుగుతున్నవన్నారు పోలీశిట్టిపాడు, ఆర్లపాడు, రోలుపడి, చాట్రాయి, ఇమ్మడిగూడెం, పోలవరం, యనమదల, అడివిపెక్కలం, ముల్లపల్లి గ్రామాలలో క్రాంచిపోస్టాఫీసులు పెట్టుటకు సిఫార్సు చేయదగిన దన్నారు ఈ సమావేశంలో కవమూరు హరిజనవాడలో బాలికల్ విషయం గురించి తర్వాతి ఆలోచించవచ్చునని, భగవాన్‌పురం బాలికి పల్లంకట్టుదుపని కంట్రాక్టరు అప్పగించుటకు నిర్ణయించారు గంపలగూడెం పంచాయతీ బోర్డు జగంఖర్చు భరించేపద్ధతిని ఆ పూరిలో పెద్దవీధికి కంకరరోడ్డు వేయుటకు నిశ్చయించారు. తిరువూరునుండి రాజపురం (18 మైలు) కు బస్సు సర్వీసు నడపవలసినదని ప్రతిపాదన రాగా కృష్ణాజిల్లా రోడ్డు ట్రాఫిక్కు బోర్డు మెంబరు కాకాని వెంకటరత్నంగారు యీ లైన్ మీద 3 బస్సులకు యిచ్చినట్లే [illegible] తెలియపరుచు [illegible]

పాకిస్థాన్ పట్ల భారతప్రభుత్వ వైఖరి

డా॥శ్యాంప్రసాద్ ముఖర్జీ విమర్శ

జలంధర్, నవంబరు 8: పాకిస్థాన్ పట్ల తుచ్ఛ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని చూస్తే ఏడుపువస్తూ పుంటుంది ఎందుకనగా ఈ విధానం చాలా బలహీనమైంది పాకిస్థాన్ ఏ విధంగా సౌజన్యాన్ని చూపినా కూడా కర్కశంగా ప్రవర్తిస్తూనే వుంటే ఖరీదు కట్టింది చేతకాని తనాన్ని గాంధీవాదం చాటున దాచుకుంటున్నట్టుకనబడేది తూర్పు బెంగాలు కాందిశీకుల విషయంలో చూచినా, కాశ్మీర్ వ్యవహారంలో చూచినా, ఈ ప్రభుత్వం విధానం ఇట్లాగే బలహీనంగా కన్పిస్తున్నది అని పంజాబు రాష్ట్ర జన సంఘం కార్యకర్తల సమావేశాన్ని ప్రారంభిస్తూ డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ నేడిచ్చట ఉద్దేశించారు పాకిస్థాన్ విధానం ఎంత అర్థం లేకుండాపోతే ప్రభుత్వం విధానం అంత బలహీనం అయిపోతున్నది పాకిస్థాన్ విధానాలు పిచ్చితలలు వేస్తుంటే మన ప్రభుత్వం గజగజ లాడిపోతున్నది అని ఆయన కార్యకర్తలకు చెప్పారు పాకిస్థాన్‌నుంచి వచ్చిన కాందిశీకుల పునరావాసం ఎట్లా జరిగిందో, ఇక ముందు ఎట్లా జరగాలో విచారించి, తగిన సిఫార్సులు చేయడానికి ఒక కమిషన్‌ను నియమించాలని డా॥ ముఖర్జీ ఈ ఉపన్యాసంలో సూచించారు

కాశ్మీర్ విషయం గూర్చి మాట్లాడుతూ డా॥ ముఖర్జీ ప్రస్తుతం భారతీయ సంఘం ముందున్న ఆంగ్లో-అమెరికన్ తీర్మానాన్ని విమర్శించారు దుర్మార్గమైన దాటులకు, సంరక్షణలకు ఒక ప్రతిపత్తి కల్పించడం తీర్మానంలో కాశ్మీరు చూస్తున్నాం ఇంతకన్నా అసహ్యమైంది ఇంకొటేలేదు ఈ సమస్యను సమీక్షించి ఉన్న సంకీర్ణతనం మంచిది అని ఆయన అన్నారు

ప్రస్తుతం పాకిస్థాన్ క్రింద వున్న కాశ్మీరును ఇండియాలో చేర్చుకోవడం సాధ్యాలో అసాధ్యమో అన్న విషయాన్ని గూర్చి గూడా డా॥ ముఖర్జీ ఈ సభలో మాట్లాడారు ప్రస్తుతం మన క్రిందవున్న కాశ్మీర్ ఇండియాలో చేరినట్లు కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు తీర్మానం చేసేట్లు చూచి, తర్వాత, పాకిస్థాన్ క్రిందవున్న ఆజాద్ కాశ్మీర్ ప్రాంతాన్ని మన ఆధీనంలోకి తెచ్చుకోడానికి ప్రయత్నం జరగాలని ఆయన సూచించారు, కాని ఈ విషయం అంత తేలిగ్గా అయ్యేపని అని ఆయనకేతెలుసుకంలేదు' ఈ పాకిస్థాన్ క్రిందవున్న ప్రాంతాన్ని గూర్చి మాట్లాడుతూ ఎందుకు మాట్లాడకు! అందులో పెద్ద అర్థంవుంది సమితి తీర్పులు వలనగాని, మన ప్రభుత్వం పాకిస్థాన్‌తో జరిపే పొంతనవల్లగాని అది మనకు రాదు ఇక ఈ ప్రభుత్వ ఆ ప్రాంతాన్ని పక్కచుకోడానికి ప్రయత్నం చేస్తుందా అంటే అనుమానమే అని ఆయన అన్నారు

4 గురు బందిపోటు దొంగలు హతం

జయపూరు, నవంబరు 8: నిన్న యిక్కడికి సమీపమున వున్న దాపా గ్రామంలోను, బికనీర్ డివిజన్‌లోని మరొక గ్రామంలో బందిపోటు దొంగలకున్నూ గ్రామస్థులకున్నూ పోరాటం జరిగింది ఈపోరాటాలలో నలుగురు బందిపోటు దొంగలు హతులైనారు గ్రామస్థులకు ఒకరు పట్టుబడ్డారు దాపాగ్రామంలో కొంతమంది బందిపోటు దొంగలు వస్తరుల యిండ్లపై దాడి చేయగా గ్రామస్థులవారిని తీవ్రంగా ప్రతిఘటించారు గ్రామస్థులు యిద్దరు దొంగలను చంపారు. ముగ్గురిని పట్టుకున్నారు ఒకదొంగకు తీవ్రగాయాలు తగిలాయి ఆతడు ఆసుపత్రిలో వున్నాడు నలుగురు గ్రామస్థులకు రుపాకి గుండుదెబ్బలు తగిలాయి నేడు పోలీసులు మరియిద్దరు దొంగలను పట్టుకొన్నారు ఖురోక్ గ్రామంలో జరిగిన సంఘర్షణ విషయమై వివరాలు తెలియలేదు భీమ్‌పూర్ గ్రామస్థులు గతవారం ఇద్దరు బందిపోటు దొంగలను వారి వొంటెలను పట్టుకొన్నారు

ప్రపంచ ప్రభుత్వం

కలకత్తా, నవంబరు 7: ప్రపంచ ప్రభుత్వ సంస్థాపనార్థం ఏర్పడిన ఆసియా కాంగ్రెసు, హిరోషిమాలో ప్రభుత్వ పర్యాయంగా సమావేశమైంది, ప్రపంచ శాంతి సంరక్షణలో అఖిల ప్రపంచ ఫెడరేషన్‌ను నిర్మించడమే మోక్షోపాయమనీ, యుద్ధాన్ని నివారించడమే ఈనాడు మానవజాతి ప్రధమ కర్తవ్యం అనీ మహాసభలో తీర్మానం చేయబడింది మహాసభకు డా॥ రాధాబినోద్ పాల్ గారు అధ్యక్షులుగాను, సంతోష చౌదరిగారు ఉపాధ్యక్షులుగాను ఎన్నుకోబడ్డారు.

బ్రిటిష్ ఉక్కుపరిశ్రమ జాతీయకరణం రద్దు

లండన్, నవంబరు 6 లేబర్ ప్రభుత్వంవారు గత సంవత్సరం ఉక్కుపరిశ్రమను జాతీయంచేశారు ఈ జాతీయకరణాన్ని రద్దుచేసే బిల్లు కొద్దిరోజులకు బ్రిటిష్ మంత్రివర్గం వారు ఆమోదించారు వచ్చే పార్లమెంటుసమావేశంలో ఈబిల్లుపై వాదోపవాదాలు చెలరేగుతవి. ఇనుము-ఉక్కు పరిశ్రమను ప్రయివేటు పారిశ్రామికుల నిర్వహణలో సంఘటితపరచ ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది కాని తగినంత ప్రభుత్వ అలమారుణ [illegible]

పాలస్తీనా కాందిశీకులకు సహాయం

సమితి సర్వసభ్య సమావేశ నిర్ణయం

బిక్యరాజ్యసమితి, నవంబరు 6:- 1958 పం॥ జూన్ 60 తేదీతో అంతమయ్యే సంవత్సరమునకు పాలస్తీనా శరణార్థుల సహాయానికి యివ్వవలసిన ద్రవ్యాన్ని 50 లక్షల డాలర్లు పెంచే మామవను బిక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ఆమోదించింది ఈ మొదటకు అనుకూలంగా 48 ప్రతికూలంగా లేదు 5 దేశాలవారు వోటు చేయలేదు దీనితో పాలస్తీనా శరణార్థుల సహాయానికి వినియోగమయ్యే మొత్తం 280 లక్షల డాలర్లు

నైతిక పునరుద్ధరణ ఉద్యమం

దేశానికి తిరిగి వచ్చిన భారత రాయబారవర్గ విశ్వాసం

బొంబాయి, నవంబరు 8 కృషి సమస్యలను, పారిశ్రామిక సమస్యలను పరిష్కరించడంలో నైతిక పునరుద్ధరణోద్యమము చాలా తోడ్పడుతుందనే విశ్వాసంతో తిరిగి వచ్చాము అని కొలంబోలో జరిగిన ఆసియా నైతిక పునరుద్ధరణ సభనుంచి తిరిగి వచ్చిన భారతీయ రాయబారవర్గంవారు పత్రికా ప్రతినిధులతో చెప్పారు ఈ నైతిక పునరుద్ధరణోద్యమము భారత దేశంలో యిజమాని - కార్మిక సంబంధాలు సమరసంగా వుండడానికి తోడ్పడతదని రాయబారవర్గంవారు ఆశించారు సిండియాస్టీమ్ నేవిగేషను కంపెనీ మేనేజరు నాయకత్వమున వెళ్లిన ఈ రాయబారవర్గంలో పారిశ్రామిక, విద్యా, సాంఘిక సంస్థల ప్రతినిధులు 27 మంది సభ్యులుగా వున్నారు నైతిక పునరుద్ధరణోద్యమ నాయకుడు డా॥ ఫ్రాంక్ బుక్‌మాన్ భారత రాజకీయ, పారిశ్రామిక సంస్థల ఆహ్వానంపై 25 దేశాలకు చెందిన 180 మంది ప్రతినిధులతో వచ్చేవారం బొంబాయికి వస్తారు

సంగీతకళ ప్రాధాన్యం

రిపబ్లిక్ అధ్యక్షుడు రాజేన్‌బాబు ఉద్బోధ

లక్నో, నవంబరు 8 "భారతజాతి మరి సంగీతాన్ని ప్రేమించే జాతి ప్రపంచంలో మరి ఒకటి లేదని మెగస్థనీస్ అన్నాడు మన దృష్టిలో సంగీతం కేవలం వినోదప్రధానం కాదు అది ఒక అధ్యాత్మిక శిక్షణ" అని అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఈ నెల 6 జరిగిన మార్ఖండీ సంగీత సభ వారి కళాశాల రజతోత్సవ సందర్భాన ఉద్ఘాటించారు

ఈ రజతోత్సవాలను ప్రారంభించే ఉద్దేశ్యంతో అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఈ ఉదయం లక్నో వచ్చారు, కాని మహాత్మగా శైత్య భారం చేయటంవల్ల, ఆయన స్వయంగా వచ్చి ఉపన్యాసం చేయడానికి వీలు లేకపోయింది ఆయన పంపిన సందేశాన్ని సభర్మతి కె ఎమ్ మున్షీగారు సభా సమావేశంలో చదివి వినిపించారు

అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌గారు తమ సందేశంలో ఇలా తెలియజేశారు

"భారతీయ సంగీతకళకు ప్రజలతో సంబంధం పూర్తిగా తెగిపోయి కొద్దిమంది పండితులవాళ్ళకు భుక్తంగా తయారయింది జాతీయజీవనంలో దానికి తిరిగి దాని అర్హస్థానాన్ని కల్పించవలసివుంది జానపదులు శాస్త్రోక్తంగా పాడే సంగీతాన్ని విని ఆనందించలేరంటే నేను నమ్మను"

తులసీకవార్లు తమ కవిత్వంద్వారా ఉత్తర హిందూస్థానమంతటా ఆధ్యాత్మిక వాదనలను ఎలా వెదజల్లారో ఆలాగే గానకళా కోవిదులైన మీరు మీ గాన ప్రభావాన్ని పూర్వతికంగా వ్యాపింపజేయ్యాలి గాన కళాబాధ్యతను కొంతపోషించే బాధ్యత ప్రభుత్వంవారిది వున్నప్పటికీ, పూర్వకాలంలో రాజులవలె ప్రభుత్వం ఇప్పుడు గాయకులను ఆదరించి సంరక్షించటానికి వీలుండదు కాబట్టి దొరికినంత మట్టుకు ప్రభుత్వ సహాయాన్ని ఆలంబనంగా తీసుకొని ప్రజలతో తిరిగి సన్నిహిత సంబంధాలను నెలకొల్పుకోవడానికి గాయకులుకృషి చేయాలి మన పురాతన సంప్రదాయాలనుబట్టి చూస్తే, గానం యొక్క ప్రయోజనం నైతికంగాను మానసికంగాను వ్యక్తికి వికాసం క్రమశిక్షణ కలగ జేయటమేకాని, కేవలం ఇంద్రియ వ్యాపారంగా దానిని ఎవరూ పరిగణించినట్టు కనపడదు

విద్యాధిదేవత అయిన సరస్వతిని ఒక చేతిలో పుస్తకాన్ని రెండవ చేతిలో వీణ ధరించి వున్నట్లుగా మనం చిత్రించుకుంటాము ఈ చిత్రణ ఎంతో యుక్తియుక్తంగా వుందని నేను అనుకుంటా, వ్యక్తి యొక్క మానసికాభివృద్ధికి విద్య యెంత అవసరమో గానమూ అంతే అవసరం హృదయాన్ని మనస్సునీ మేళవింపజేయగల్గినప్పుడే వ్యక్తికి సంపూర్ణ వికాసం లభిస్తుంది"

పురాతన హిందూ దేవాలయ శిథిలాలు

కలకత్తా, నవంబరు 7: కలకత్తాకు 40 మైళ్ళలో వున్న పాండువా వద్ద 18 వ శతాబ్దంనాటి పురాతన హిందూ దేవాలయ శిథిలాలు కొరికపట్టి తెలియవచ్చింది.

నన్నయభట్టారకుని కవితాశైలి

ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి గారి ప్రసంగం

అత్రేయపురము, నవంబరు 7 స్థానిక మహాత్మాగాంధి హైస్కూలు హారవ్యతి సమితి యూబిలీవుత్సవాలలో 1 వ తేదీ పాయంకాలం ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారి ఆధ్యక్షతన నన్నయజయంతి మహోత్సవము జరుపబడెను పేరూరు హైస్కూలు మాజీ ప్రధానోపాధ్యాయులు శ్రీ కొలచిన వెంకటరత్నంగారు పాఠశాల పతాకం ఎగరవేసిన తరువాత సభ ప్రారంభమైంది విద్యార్థులు అధ్యక్షుని సత్కరించారు కొందరు ఉపాధ్యాయులు, విద్యార్థులు నన్నయను ప్రశంసిస్తూ పద్యాలు పఠించారు అధ్యక్షులు నన్నయభట్టారకుని కవితాసౌష్ఠవాన్ని కొనియాడుతూ ఇల్లా ఉపన్యసించారు ఆంధ్రవాఙ్మయంలో నన్నయది ఒకశకం, తిక్కనది ఒకశకం వర్ణిల్లాయి శ్రీనాథుడు, తిమ్మన, పెద్దన మొదలైనవారు నన్నయ అనుయాయులు పింగళి సూరన, చేతూరి వెంకటకవి ఇత్యాదులు తిక్కన సూరాపలంబులు ఆదర్శప్రాయమైన అనువాదఫక్కికి మార్గదర్శి నన్నయ, ఆ ఫక్కిని పడచిన అనువాదాలే ప్రజాహృదయంపొంది తక్కినవి ప్రజాహృదయాలకి దూరంగానే ఉండిపోయాయి తెనుగు భాషలో భారతానువాదం ప్రక్తి రామాయణానికి లేకపోవడానికి అదే కారణం కవితానుగుణంగా వృత్తాలు పడికిందడంలోను, ఔచిత్యాన్నిబట్టి గద్యమూ, పద్యమూ వాడటంలోనూ నన్నయ సిద్ధహస్తుడు సంస్కృత సమాసాలు పడికిందడంలో నన్నయది కాన్యశైలి; తిక్కనది నాటకశైలి తెనుగు జాతీయం విమర్శనా పూర్వకంగా అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతో వుంది ప్రపంచ వాఙ్మయాల్లో

రేడియో

బుధవారం నవంబర్ 12 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7.0 తెలుగు వార్తలు 7-15 మద్రాసు (వి) వరకు 7-30 మద్రాసు వరకు 8-0 ఆంగ్లమున వార్తలు

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1-0 మద్రాసు (వి) వరకు 1-40 మద్రాసు (ఎ) వరకు 1 40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2 0 మద్రాసు (వి) వరకు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సా॥ 5-30 వి యస్ వెంకటపతిరావు (గాత్రం) 5-50 కనకారావు వీణ వార్ 6 10 స్థానిక ప్రకటనలు వార్తా వరణం 6 15 సంగీత కీర్తన 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-0 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 కల్పలత (రేడియో రూపక నాటకం (రే) 7-45 మద్రాసు (వి) వరకు 9-0 ఆంగ్లమున వార్తలు 9-15 కథా కథ కార్నాడ్ వయోలిన్

మద్రాసు (ఎ)

ఉ॥ 7-0 హ్యాగకం 7-15 తమిళ మున వార్తలు 8-0 ఆంగ్లమున వార్తలు

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం), 1 మహిళా మండలి (తమిళం), 1-30 గీతమంజరి (రే) 1-40 హిందీలో వార్తలు, 1-50 గానమంజరి (రే) 2 తమిళమున వార్తలు 2-10 మద్రాసు (వి) వరకు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు

సా॥ 4-30 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 4-30 పాశ్చాత్య సంగీతం (రే)

సా॥ 5-30 టి అన్నపూర్ణాదేవి సితార్ 6 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు వార్తావరణం (ఆంగ్లం) 6-20 రామా, కారద 7 కాటన్ మేడైపాట్టుగళు 7-15 తమిళమున వా॥ 7-30 జంత్రవాద్యోళవడం 7-45 మహా మున్నేట్రం (తమిళం) 8 ఎం ఎస్ కుండపాణిదేశికర్ (రే) 8-15 కుళ్ళలి వాణి గోపాలన్ (గాత్రం) 9 ఆంగ్లమున వా॥ 9-15 అందరికీ ఉన్నతవిద్య (రేడియో పరీక్షలు) (ఆంగ్లప్రసంగం)

మద్రాసు (వి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 అనంత అమ్మల్ కథగోష్ఠి (రే) 7-30 మద్రాసు (ఎ) వరకు

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12 30 మాధ్యమికపాఠశాలా విద్యార్థులకు 1 గీతమాలిక (రే) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గీతమంజరి (రే) 1-50 తెలుగున వా॥ 2 గోటుపాడ్యమ నివయదివ్యాంశుడు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

సా॥ 5-30 మద్రాసు (వి) వరకు 6-30 వీణ (రే) 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7 30 మద్రాసు (ఎ) వరకు 7-45 రాష్ట్ర పరిపాలనా విషయాలు 8 శ్రీ మంత్రి రమణ (వాణిక) 9 మద్రాసు (ఎ) వరకు 9 30 టి పెరుమాళ్ బాయదు క్లారినెట్ 10 శాస్త్రీయసంగీతం (రే)

హైదరాబాదు

ఉ॥ 7 తెలుగున వా॥, 7-15 శాస్త్రీయ సంగీతం, 7-45 భజనలు, 8 కవితలు పులకర్తి, 8 ఆంగ్లమున వా॥ 8-15 భజనలు: అబ్దుల్ ఘని, 8-25 తబాకర్ x శ్రీ శోభా: శోభాణ్, 8-35 ఖయాల్ గేమ్: కాపంతలాపులకర్తి, 8-50 గీత్, 9 ఉర్దూలో వా॥

మ॥ 12-30 భజన్ (రే), 12-30 మహారాష్ట్రమున వా॥, 1 తులసీ మహమూద్ (రే), 1-10 రాగసుధ (రే), 1-30 ఆంగ్లమున వా॥, 1-40 గీతమాల, 1-50 తెలుగున వార్తలు

సా॥ 5-30 పిల్లల కార్యక్రమం, 6 ఆంగ్లమున వా॥, 6-10 స్థానిక ప్రకటనలు, 6-15 గ్రామసీమ (స్త్రీల కార్యక్రమం), 6-45 గ్రామసీమ, 7 తెలుగున వా॥, 7-15 సంస్కృత కార్యక్రమం, 7-30 భజన్: అబ్దుల్ ఘని, 7-45 కన్నడమున వా॥, 8 ఉర్దూలో వా॥, 8-15 ప్రసంగం, 8-30 ఎస్ నాగేశ్వరశాస్త్రి, 9 ఆంగ్లమున వా॥, 9-15 హిందీలో వా॥, 9-30 అహుతి (హిందీనాటిక), 10 ఖయాల్ అదాసా కాపంతలా పులకర్తి

నార్తు రేంజి పోలీసుల ఆట పోటీలు

రాష్ట్ర గ్రామోద్ధరణ మంత్రి ప్రశంస

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, నవంబరు 8: నార్తు రేంజి పోలీసు వారిచే యిక్కడ యీ 4వ తేదీన ప్రారంభింపబడిన ఆటల పోటీలు నేటి సాయంకాలం ముగిసినవి ఈ సాయంకాలం రాష్ట్ర గ్రామోద్ధరణ శాఖామంత్రి, ఎస్ వి పి పట్టాభి రామారావుగారు అధ్యక్షతన సభ జరిగింది ఆటల పోటీలలో విశిష్టత చూపుటేగాక, తమ విశ్యుక్త ధర్మాలను కూడా పోలీసులు అద్భుతంగా నిర్వహిస్తున్నారని మంత్రిగారు శ్లాఘించారు.

ఆటల పోటీలలో, ఉత్తమశ్రేణి సందుకొన్న జిల్లాకు, ప్రత్యేకం ఒక పోలింగు కీల్డు బహూకరింపబడునని, మంత్రిగారు చెప్పడించారు తుపాకి కాల్పులలో నైపుణ్యం ప్రదర్శించే జట్టుకు ఒక కీల్డు బహూకరింపబడునని, డి ఐ జి బంబియార్ ప్రకటించారు. ఈ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి, శ్రీమతి లక్ష్మీబంబియార్ బహుమతులు పంచిపెట్టినది

పోటీల ఫలితాలు

హాకీ: తూర్పుగోదావరి జిల్లా

ఫుట్ బాల్: దక్షిణ విశాఖపట్టణం జిల్లా టీమ్ షూటింగ్ ఉత్తర విశాఖ జిల్లా

టీం అబ్బాయిలన్: కృష్ణాజిల్లా

టగ్ ఆఫ్ వార్ (1) నెల్లూరుజిల్లా (2) పశ్చిమగోదావరి జిల్లా

పరుగులు

10000 మీటర్లు (1) యస్ వెంకటయ్య (నెల్లూరు) 34-2 నిమిషాలు (2) బి శ్రీనివాసరావు (నెల్లూరు)

5000 మీటర్లు (1) కె. వి యస్ రాజా (ఉ విశాఖ) 16 నిమిషాలు 36 సెకండ్లు (2) యస్ వెంకటయ్య (నెల్లూరు)

మైలు పరుగు: (1) జి లక్ష్మణన్ (రైల్వే) (2) పి హనుమంతప్పయ్య (యస్ ఆర్ ఆర్ కాలేజ) (3) పి చలపతిరావు (ఆంధ్ర వ్యాయామ కళాశాల)

8000 మీటరు: (1) అబ్దుల్ ఖాదర్ (నెల్లూరు 11-28 నిమిషాలు (స్టీపిల్ ఛేజ్): (2) కె కోటిరెడ్డి (నెల్లూరు)

1500 మీటర్లు (1) యం. కనకం (వ గోదావరి) 4 48 సెకండ్లు (2) వెంకటరావు (తూ గోదావరి)

800 మీటర్లు (1) కె కోటిరెడ్డి (నెల్లూరు) (2) బి రామమూర్తి (ప గోదావరి)

400 మీటర్లు (1) కె యస్ ఆర్ స్వామి (ప గో) (2) పాల్ (ప గో)

200 మీటర్లు (1) పాల్ (ప గో) (2) కె యస్ ఆర్ స్వామి (ప గో)

100 మీటర్లు (1) డి యస్ యన్ మూర్తి (తూ గో) (2) కె యస్ ఆర్ స్వామి (ప గో)

400 మీటర్లు (1) కె యస్ ఆర్ స్వామి (ప గో) (హర్డిల్స్) (2) రంజితసింగ్ (దక్షిణ విశాఖ)

110 మీటర్లు: (1) యం పి రాయుడు (దక్షిణ విశాఖ) (హర్డిల్స్) (2) రంజితసింగ్ (దక్షిణ విశాఖ)

(లాంగ్ జంప్ (1) జరూదార్ వేణుగోపాల్ (నెల్లూరు) 17 అడుగుల 8 అంగుళాలు (2) సాలమన్ (గుంటూరు)

ఎత్తుదూకుట. (1) రమణ (ఉ తూర విశాఖ) (2) హార్డింగ్ జె కోటి (కృష్ణా)

పోల్ వాల్ట్: (1) హార్డింగ్ పద్మనాభయ్య (ఉ విశాఖ) (3 అ) (2) జి శేషారావు (తూ గో)

టోప్ స్టెప్ అండ్ జంప్ (1) జరూదార్ వేణుగోపాల్ (నెల్లూరు) (2) పాల్ (ప గో)

షాట్ పుట్ (1) హార్డింగ్ పియర్సన్ (వ విశాఖ) (2) యస్ కె కామ్యాల్ (వ. విశాఖ)

హామర్ త్రో (1) యస్ ఆర్ పి మోహన్ రాజు (ఉ విశాఖ) (2) బి వరసింహులు (ప గో)

డిస్కస్ త్రో: (1) పి యస్ యన్ మూర్తి (ప గో) (2) లక్ష్మణ రావు (ఉ విశాఖ)

జావలిన్ త్రో (1) హార్డింగ్ పియర్సన్ (వ విశాఖ) (2) జి కె మూర్తి (ఉ విశాఖ)

డికాథ్లన్: (1) అదమ్ (గుంటూరు) (2) రమణ (ఉ విశాఖ)

స్టీపుల్ ఛేజ్ (1) హార్డింగ్ దామోదరయ్య (గుంటూరు) (2) కె పరాంకుశం (కృష్ణా)

టాండెమ్ రేస్: (1) హార్డింగ్ మేజర్ నిశ్శేషమస్ (తూ గో) (2) హార్డింగ్ మేజర్ క్యూపెక్ (కృష్ణా)

పిల్లలకు క్యూజికల్ రేస్సు: (1) జి త్రిరామమూర్తి (2) కె పి క్యూపెక్

విచిత్రవేషాలు: (1) 'పేటగాని పేమం' వేసిన బి శ్రీరాములు (ప గో) (2) 'పెద్దపులుండు' వేషంవేసిన ఎ వి కుప్పారామయ్య (కృష్ణా)

కాండ్ రేస్ (1) జి గాబ్రియేలు (2) పి వెంకటేశ్వరరావు

ఆహ్వానితుల పందెము: (1) మిస్టర్ జాన్సన్, మిస్ క్యాడ్రోస్ (2) మిస్టర్ వర్గిస్, శ్రీమతి అడిగా

40 × 400 మీటర్ల రిలే: (1) నెల్లూరుజిల్లా (2) పశ్చిమ గోదావరి జిల్లా

4 + 100 మీటర్ల రిలే (1) పశ్చిమగోదావరి జిల్లా (2) నెల్లూరుజిల్లా

ఈ ఆటలపోటీల మొత్తంలో పశ్చిమగోదావరి జిల్లాకు 58½ పాయింట్లు, నెల్లూరుజిల్లాకు 53½ పాయింట్లు వచ్చినవి

టీమ్ ఛాంపియన్ షిప్ విషయంలో పశ్చిమ గోదావరి, నెల్లూరు జిల్లాలకు చెరి 15 పాయింట్లు వచ్చినవి అయితే యీ విషయంలో తుదినిర్ణయం తరువాత ప్రకటింప బడుతుంది

ఎక్కువ పాయింట్లు సంపాదించిన కొన్న జిల్లాకు బహూకరింపబడు షీల్డుగా ఒక 'రోలింగు షీల్డు'ను బహూకరించునని శ్రీ పట్టాభి రామారావుగారు ప్రకటించారు పై విషయంలో తుదినిర్ణయం జరిగిన తరువాత ఈ షీల్డును ఆ జిల్లాకు సంపబడగలదని పోలీసు డి ప్యూటీ యిన్స్పెక్టరు జనరలు శ్రీ పి కె పన్నిరామన్ బంబియార్ గారు ప్రకటించారు

పూటింగులో ప్రథమంగా వచ్చిన టీమునకు ఒక రోలింగుషీల్డును శ్రీ బంబియార్ గారు ప్రకటించారు

కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఆర్ పి పెనాయ్ గారు బందనములు సమర్పించారు.

జి.సి.ఐ.యం. కోర్సు

పాఠ్యక్రమం మార్పులు

మదరాసు, నవంబరు 7 మద్రాసులోని జీవీయ వైద్య కళాశాలలో బోధించ బడుతున్న జి సి ఐ యం కోర్సు పాఠ్యక్రమంలో కొన్ని మార్పులు-చేస్తూ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

అయా శుష్టులను బోధించడానికి కింద పేర్కొన్న గంటలు నిర్ణయించబడినవి:-

1 బోటనీ, జియాలజీ, హైజీన్ - ఈ వారికి - క్లినికల్ జనరల్ సర్జరీలకు 1,000 గంటలు నిర్ణయించ బడినవి

2 జీవియ వైద్యానికి 2,000 గంటలు, 'ఎ' కాటాపరేషన్ మెడిసిన్, తియరెటికల్, ప్రాక్టికల్ సర్జరీలకు 2,700 గంటలు నిర్ణయించ బడినవి

ఈ సర్జరీలకు బోధించడానికి నీటిలో మంచి అర్హతలుగల విశ్వవిద్యాలయ పట్టభద్రులనే ఉపాధ్యాయులుగా నియమించాలనీ, విద్యార్థులందరికీ మద్రాసులోని జీవీయ వైద్య అనుబంధశాలలో ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడానికి తగిన ఏర్పాట్లను చేయాలనీకూడ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

ఈ కోర్సు ప్రవేశానికి విద్యార్థులు కనీసం పైన్సు సబ్జెక్టులలో ఇంటర్ మీడియట్ పరీక్ష పాస్ అయి ఉండాలనీ నిబంధన ఇక ముందుకూడా అమలులో ఉంటుంది.

రంగుఅద్దకపు పనులు

అమ్మకపుపన్ను మినహాయింపు

మద్రాసు, నవంబరు 7: బట్టలరంగు అద్దకపు పనులపై 1952 ఏప్రిల్ 1 తేదీ నుంచి 1 నుంచి కాలం వరకు అమ్మకపు పన్నును మినహాయించవలసిందని, అట్టి కం ట్రాక్టుల విషయంలో 1953 ఏప్రిల్ 1 తేదీ నుంచి టర్నోవర్ అండ్ అసెస్మెంటు నియమాల 4(8)వ నియమంకింద పనివారల ఖర్చుకింద 100 కి 50 పాళ్లు తగ్గించవలసినదని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

చేనేత రక్షణవారం

మద్రాసు, నవంబరు 9: చేనేత రక్షణవారం జరిపినట్లు మరికొన్ని ప్రదేశాలనుంచి వార్తలు వచ్చాయి

గుంటూరులో 4 వ విట్రా వెంకట సుబ్బారావుగారి అధ్యక్షతన సభ జరిగింది జిల్లా చేనేత కాంగ్రెసు సహాయ కార్యదర్శి అకురాతి అంజనేయులు గారు ప్రసంగించారు భూలిపూడిలో రాచాబత్తుని హనుమంతరావుగారి అధ్యక్షతన సభ జరిగింది రాబాబత్తుని సురుమూర్తిగారు ప్రసంగించారు పుల్లయ్యగారి అధ్యక్షతన సభ జరిగింది సుర్రం వెంకటాచలం, వీరగంటి అప్పారావు, పడ్డపల్లి పుల్లయ్యగార్లు ఉపన్యసించారు డిల్యాట్టి శాసిల్లారుగారి అధ్యక్షతన పెద్దపులపల్లి తీర్థశాలల అందచేశారు రాజాంలో కొడవలి శాస్త్రయ్యగారి అధ్యక్షతన జరిగిన సభలో మెర్రి చంద్రశేఖరరావు, దాసరి శుభలింగంగార్లు ప్రసంగించారు పుల్లంపేటలో కె శివరామయ్యగారి అధ్యక్షతన జరిగిన సభలో ఎం వెంకటసుబ్బయ్య, కే సుబ్బయ్య, పి సుబ్బరాయయ్య, ఎస్ వెంకటయ్య ప్రభృతులు ప్రసంగించారు. పాదుపలో కే వి అల్లాడ లక్ష్మీకాంతగారి అధ్యక్షతన జరిగిన సభలో కాశిన బసవరాజు, యర్రా జంపయ్యగార్లు ప్రసంగించారు. పోంపేటలో కే వి అల్లం వెంకటస్వామిగారి అధ్యక్షతన సభ జరిగింది కాశిన బసవరాజు, పుట్ల వీరయ్య, అరవ బసయ్య, కందాళం అప్పన్నగార్లు ప్రసంగించారు ఇచ్చాపురంలో కే వి కాశర్ల అప్పన్నగారి అధ్యక్షతన సభ జరిగింది కాశిన బసవరాజు, కొమ్మన విశ్వేశ్వరంగార్లు ప్రసంగించారు ఆకీడులో శీలా సుబ్బారావుశాయంగారి అధ్యక్షతన సభ జరిగింది పీలి రామారావు, పొరా వీరభద్రుడుగార్లు ప్రసంగించారు. ఈతముక్కలలో అడిగోపుల వెంకటరంగంగారి అధ్యక్షతన జరిగిన సభలో పణితపు భాగభూషణం, గాత్రం జాలయ్య మూర్తల లక్ష్మయ్యగార్లు ప్రసంగించారు పాలమంగలం ఉత్తరపు కంట్రికలో కంగెళ్ల జాగయ్యశెట్టిగారి అధ్యక్షతన సభ జరిగింది పలువురు ఉపన్యసించారు తంగెళ్ళ యల్లమందయ్యశెట్టి అధ్యక్షుడుగ, గూటూరు రంగయ్యశెట్టి కార్యదర్శిగ సంఘము ఏర్పాటు చేసికొన్నారు

మద్యపాన నిషేధశాఖ

ఉద్ధరణ కృషి

1952 మార్చి 31 వ తేదీతో అంతమైన ఆరు నెలల్లో మద్యపాన నిషేధ (ఉద్ధరణ) శాఖ చేసినకృషి గురించి ప్రభుత్వం ఇల్లా ప్రకటించింది:

మాజీగీతగాండ్రకు పనివసతి: ఈ ఆరు నెలల్లో మాజీగీతగాండ్ర సౌకర్యం కోసం జిల్లాల్లో మొత్తం 88 చెట్లం తయారీ సహకార సంఘాలు 19 పాల సహకార సంఘాలు, 1 లాండ్ కాలనైజేషన్ సహకార సంఘమూ ఏర్పాటు చేయబడినవి చెట్లం సంఘాలు ఈ ఆరు నెలలకాలంలో 18,45,000ల మణుగుల చెట్లాన్ని తయారుచేసినవి ఈ చెట్లం విలువ రూ 45,68,000 లు

18,274 మంది మాజీ గీతగాండ్రకు సహకారసంఘాల ద్వారా పనివసతి కూపబడింది వ్యవసాయపు పనుల్లోను పారిశ్రామిక సంస్థల్లోను, వివిధమయిన ఇతర వృత్తుల్లోను 1,246 మాజీగీతగాండ్రకు పనిచూపబడింది

తాటిచెట్లం తియారీ - చెట్లం తయారీ శిక్షణ 1232 మాజీగీతగాండ్రకివ్వబడింది ఉత్పత్తికేంద్రాల్లో శిక్షణలు కాక 28,402 మంది మాజీగీతగాండ్రు పనిలో నియోగింపబడ్డారు జిల్లాల్లో 880 ప్రదర్శనలు జరుపబడినవి

నీరాపానశాల: 1951 డిసెంబరు 10 వ తేదీన మద్రాసు నగరంలో ఒక నీరాపానశాల ఏర్పాటు చేయబడింది 1951 డిసెంబరు 1952 జనవరి నెలల్లో మద్రాసు నగరంలో ఏర్పాటు చేయబడిన మద్రాసు పార్కు ఫెయిర్ అండ్ ఎగ్జిబిషన్‌లో మరొక నీరాపానశాల తెరవబడింది నీరాపానశాలలు నూరాంగా మాజీగీతగాండ్రకు పనికొస్తున్నవి తిరువల్లేరి రామనాథ్ జిల్లాలోని చెట్లం తియారీ సహకార సంఘాలు చిన్నరి మూడు నెలల్లో 8,60,000 ల మద్రాసు పరుపు నీరాను అమ్మగలిగినవి

గ్రామసంఘాలు: ప్రొత్తగా 44 గ్రామ సంఘాలు ఏర్పాటు చేయబడినవి ఈ ఆయుధాలు ఆ ఖర్చు కొత్తం 8,061 సంఘాలు పనిచేస్తున్నవి మద్యపానాన్ని అంచి మనస్సును మళ్లించటానికి చేసే ఆకర్షణలను ఏర్పాటుచేయటమేకాక, గ్రామ సంఘాలు ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం రవాణా, విద్య, స్త్రీజనోద్ధరణ వగైరా కార్యక్రమాలు కూడా నిర్వహించినవి.

క్రీడా రంగం

రన్‌జీట్రోఫీ క్రికెట్

త్రివేంద్రం, నవంబర్ 9 నిన్న ఇక్కడ ప్రారంభమయిన రన్‌జీట్రోఫీ క్రికెట్ టూర్నమెంటులో తొలి రౌండులో మైసూరు జట్టు తిరువాన్కూర్ కొచిన్ జట్టును ఒక ఇన్నింగ్సుకు పైన 48 పరుగుల తేడాతో ఓడించింది

మైసూరు మొదటి ఇన్నింగ్సు 320 తిరువాన్కూర్ కొచిన్ మొదటి ఇన్నింగ్సు 86, రెండవ ఇన్నింగ్సు 86

హైదరాబాద్‌తో పోటీచేసే మదరాసు జట్టుకు మాజీ టెస్టు ఆటగాడు కె ఆర్ రంగాచారిపాయకత్వంవహించాలని మద్రాసు క్రికెట్ ఎసోసియేషన్ నిశ్చయించ బడ్డది

నవంబర్ 18 వ ఇండియా, పాకిస్తానుల మధ్య జరిగే మూడవ టెస్టు సమయానికి మైసూరు ప్రతినిధి ఎల్ టి ఆదిశేషను బొంబాయిలో హాజరుగా ఉండవలసిందని ఇండియా క్రికెట్ కంట్రోలుబోర్డు కోరింది

డ్యురాండ్‌కప్ ఫుట్‌బాల్

న్యూఢిల్లీ, నవంబర్ 9: డ్యురాండ్ కప్ ఫుట్‌బాల్ పోటీలలో పదరన్ కమాండ్ జట్టు కాశీఘాట్ క్లబ్బును మూడు గోలులతో ఓడించి (3-0) రెండవ రౌండులోకి వచ్చింది నిన్న డా చేసిన రాష్ట్రపతి ఎస్టేట్ జట్టు 39వ సూర్యా రెజిమెంట్ జట్టు ఈతేళ మళ్లీ డ్రా చేసినవి ఎవ్వరూ గోలుచేయలేదు

నేషనల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

జాతీయ తుపాకి ఛాంపియన్‌షిప్ పోటీలు పేడిక్కడ పార్లమెంట్ స్పీకర్ జి వి మవ్లాంకర్ గారిచే ప్రారంభించబడ్డది ఇవి వారంరోజుల పాటు జరుగుతవి

ఈతేళ పన్నబోర్ రైఫిల్ పోటీలు జరిగినవి. 875 మంది పాల్గొన్నారు రేపు 50 మీటర్ల దూరంనుంచి నిలబడి మోకాళ్లమీద కూర్చుని, బోర్లా పడుచు పని కాల్చే పోటీలు జరుగుతవి

నేటి పోటీలను మవ్లాంకర్ గారు ప్రారంభిస్తూ మొదటి కాల్పు పోటీలో లక్ష్యాన్ని (బుల్స్ ఐ) భేధించారు. పోటీలో రాబోవునికి అవకాశం ఉన్న 100 పాయింట్లను ఎస్ గంగూలీ, ఎ చటర్జీలు సంపాదించారు అయితే అన్నిటి కన్నా లోపల ఉంటే గిరిలోకి గంగూలీ 7 పాళ్లు కొట్టగా, చటర్జీ 5 పాళ్లుమాత్రమే కొట్టినందువల్ల గంగూలీకి మొదటి స్థానం, చటర్జీకి రెండవస్థానం ఇవ్వబడ్డవి.

మూడవ స్థానానికి కూడా ఇద్దరు బెంగాలీలే భవూనంగా వచ్చారు. అర్ చంద్రదాస్‌గుప్త, ఎస్ ఎస్ చటర్జీ ఇద్దరూ 98 పాయింట్లను సంపాదించటంవల్ల, వీరిద్దరి మధ్యనూ తిరిగి పోటీ జరుగుతుంది, ఆయిరు, అరుస్థానాలను కూడా బెంగాల్ ప్రతినిధులయిన మిసెస్ గీతారాయ్ (97) విమలేందు దాసు (96) సంపాదించారు.

ఎమెచూర్ కుస్తీ పోటీలలో హైదరాబాదు చాంపియన్ షిప్

మద్రాసు నవంబర్ 9 ఈ నెలలో తేదీ నుంచి పై జాతీయ కుస్తీ పోటీలు జరుగుతున్న విశాఖపట్నపు స్త్రీ (ఎమెచూర్) చాంపియన్‌షిప్ పోటీలు నిన్న పాయంత్రం జరిగినవి హైదరాబాద్ జట్టుకు టీం చాంపియన్ షిప్ గౌరవం లభించింది వెల్టర్ వెయిట్ తరగతిలో నెల్లూరు ప్రతినిధి కాంతారావు ఫైనల్స్ పోటీదార్లందరిలోకి అతి శీఘ్రంగా (16 సెకండ్లలో) ప్రత్యర్థిని ఓడించాడు

నేటి ఫలితాలు:- ఫీదర్ వెయిట్ (100 పౌన్లకులోపు)-మల్లన్న (బెంగుళూరు) టి కామ్యూల్ (నెల్లూరు) ను ఓడించాడు, ఫ్లయి వెయిట్ - పాటీ మియ్యా (హైదరాబాద్) చిట్టిబాబు (మద్రాసు)ను, బాంటం వెయిట్—దానయ్య (హైదరాబాదు) పి శ్యామి దాస్ (నెల్లూరు)నూ, ఫెదర్ వెయిట్—శీతల్ సింగ్ (హైదరాబాద్) మహమ్మద్ అలీ (మద్రాసు)నీ, శీతల్ సింగ్ మచ్చీంద్రనాథ్ (మద్రాసు)ను, లైట్ వెయిట్—తులజారాం (హైదరాబాద్) లింగప్ప (మద్రాసు) నూ, వెల్టర్ వెయిట్—కాంతారావు (నెల్లూరు) తిరుజ్ఞాన సంబంధం (మద్రాసు) నూ ఓడించారు

వివిధ తరగతులలోను ప్రాథమ్యాక్రమం తదితరంగా నిర్ణయించబడ్డది

ఫీస్ వెయిట్-(1) మల్లన్న (బెంగుళూరు (2) టి కామ్యూల్ (నెల్లూరు) బాంటం వెయిట్-(1) దానయ్య (2) పి శ్యామిదాస్ (నెల్లూరు); ఫెదర్ వెయిట్-(1) శీతల్ సింగ్ (హైదరాబాదు) (2) మచ్చీంద్రనాథ్ మద్రాసు లైట్ వెయిట్-(1) తులజారాం (హైదరాబాద్ (2) అరవప్ప (బెంగుళూరు) వెల్టర్ వెయిట్-(1) కాంతారావు (నెల్లూరు) (2) అహమ్మదుల్లా (మద్రాసు)

తదితర పోటీల అనంతరం ఎ జి బి మహా పోటీలలో పాటీ మియ్యా (హైదరాబాద్) బెంగళేశమూర్తిని (బెంగుళూరు); కాంతారావు, తులజారాం-(హైదరాబాద్)ను ఓడించారు 46 పౌన్ల తూకంగల మద్రాసు మాస్టరు కృష్ణాలాల్ బి కోదండంగా 98 పౌన్ల బరువుగల జమ్మూలాల్‌తో పట్టినకు ప్రాచాలా ఆనందం కలిగించటమే కాక, మద్రవాడి నైపుణ్యాన్ని చెల్లించింది

వెల్టర్ వెయిట్ కుస్తీ పోటీలు కుతుబుద్దీన్ మంచిపెట్టారు క్రిస్టోఫర్ కి కి అబ్రహాంగారు మాట్లాడుతూ ఒలింపిక్ పోటీలలో భారత ప్రతినిధి జాధవ్ విజయమే దేశంలో కుస్తీలపట్ల ఉత్సాహం పెరగటానికి కారణమన్నారు పోటీల నిర్వాహకుడు ఎస్ కి పొరన్నగారు పోటీలలో పాల్గొన్న వారిని అభినందిస్తూ, హైదరాబాద్‌లో జరిగే అఖిలభారత పోటీలలో మద్రాసు పోటీ చేస్తుందనీ, అందులో గెలిచిన రాష్ట్ర జట్టుకు హైదరాబాద్ కార్మికమంత్రి వి వి రాజారావు ఒక రోలింగ్ ట్రోఫీని బహూకరిస్తారనీ తెలియజేశారు

అంతర్జాతీయ కుస్తీపోటీలు

విన్నరాయపేట జి యం కి డి (ఎక్సుండ్సులో జరిగిన అంతర్జాతీయ కుస్తీపోటీలలో భారత ప్రతినిధి దారా సింగ్ పాల్గొన్నారు కెనడా గోల్డ్ స్టయిన్ మ్యూ, రష్యన్ థల్లూకంజర్గయ్ ఆర్లాఫ్ ఆస్ట్రేలియా పులి రేహోలైన్‌నూ, హంగేరియన్ జాతీయుడు కింగ్ కాంగ్ ఆస్ట్రియన్ జెట్టీ బారన్‌పాప్ హెచ్‌నీ ఓడించారు

దారాసింగ్, గోల్డు స్టయిన్‌లపోటీ ఏవిధమైన భేదాలూ లేకుండా అతిస్వల్పంగా జరిగింది మా వ రౌండులో దారాసింగు గోల్డు స్టయిన్‌ని పడగొట్టాడు ఆర్లాఫ్ మూడవరౌండ్ లో హోలైన్ తన థల్లూకపు కాగితిలో పట్టినొక్కి, విపరీతాలేకాడు తరవాత రౌండుకు కూడా ఆ పాటు సంచి హాలైన్ తేరుకోలేక పోయినందువల్ల ఓడిపోయినాడు

కింగ్ కాంగ్, ఫాన్‌హెచ్‌ల పోటీలో మొదటి మూడు రౌండ్లలోనూ కింగ్ కాంగ్ అనేకపాట్లు భాల్ చేయగా, హెచ్ ఒకటే రెండుసార్లు చేశాడు మొదటిరౌండ్లలో హెచ్ కింగ్ కాంగ్‌ను చాలాసార్లు దెబ్బతీసి నప్పటికీ, చాలుగో రౌండులో దెబ్బతిని తరవాత రౌండుకు కోలుకోలేక పోయినాడు

అప్పుడు దారాసింగ్ గోదాలోకి దూకి కింగ్ కాంగ్‌ను పవాలు చేశాడు పిల్లపోటీ రేపు జరుగుతుంది

రాష్ట్ర ఆహార పరిస్థితి

మదరాసు నవంబరు 7: సెప్టెంబరు రెండవ వారానికి సంబంధించిన రాష్ట్రంలోని ఆహార పరిస్థితిని గురించి ప్రభుత్వం నేడు ఈ క్రింది ప్రకటన చేసింది -

ఈ మాసార్థం మొదటిభాగంలో ఉత్తర ఆర్కాటు, సేలం, కోయంబత్తూరు, తిరుచిరపల్లి, తంజావూరు, రామనాథపురం, తిరునెల్వేలి, నీలగిరి, పుదుకోట జిల్లాల్లో ఒక్క చినుకైనా పడలేదు, దక్షిణ కన్నడ జిల్లాల్లో చెప్పుకోదగ్గ వర్షాలేమీ పడలేదు కూర్చుగోదావరి, గుంటూరు, కడప, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో పల్చగా పడినవి పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, కృష్ణాజిల్లాల్లో బాగానూ, శ్రీకాకుళంజిల్లాలో పుష్కలంగానూ కురిసినవి మాసార్థం రెండుభాగంలో కొంగల్పట్టు, కోయంబత్తూరు, తిరుచిరపల్లి, రామనాథపురం, తిరునెల్వేలి, మలబారు, దక్షిణ కన్నడ జిల్లాల్లో పల్చగానూ, నీలగిరి నెల్లూరు, ఉత్తర ఆర్కాటు జిల్లాల్లో బాగానూ, శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, కర్నూలు, బళ్లారి, అనంతపురం, కడప, చిత్తూరు సేలం, మధురజిల్లాల్లో సమానంగానూ పడినవి తంజావూరు జిల్లాలో చెప్పుకోదగ్గ వర్షాలేమీ కురవలేదు తూర్పు గోదావరి జిల్లా, పశ్చిమ గోదావరిజిల్లాలలోని డెల్టా ప్రాంతాల్లో మినహా మిగతా జిల్లాలన్నిటిలో నీటి పరిస్థితి బాగా లేదు

తూర్పుగోదావరి, దక్షిణ కన్నడ, తంజావూరు, కృష్ణా, నీలగిరిజిల్లాల్లో చేలమీద పైర్లు బాగా వున్నవి మిగతా జిల్లాల్లో బాగాలేవు

పంటలు -వరి -తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, తంజావూరుజిల్లాల్లో మూరుళ్లు జరుగలేదు మలబారు, దక్షిణకన్నడ, తిరువల్వేలి, కడప, రామనాథపురం, ఉత్తరఆర్కాటు, దక్షిణఆర్కాటు, తిరుచిరపల్లి, సేలం, నెల్లూరుజిల్లాల్లో మూరుళ్లు జరుగుతున్నవి మలబారు, దక్షిణకన్నడజిల్లాల్లో దిగుబడి బాగా వుంది నెల్లూరుజిల్లాలో సుమారుగా వుంది మిగతాజిల్లాల్లో అంతిబాగా లేదు జొన్న: శ్రీకాకుళం, గుంటూరు కర్నూలు, మధురై, తిరుచిరపల్లి, అనంతపురం, రామనాథపురం, ఉత్తర ఆర్కాటుజిల్లాల్లో మూరుళ్లు విస్తారంగా జరగడంలేదు రామనాథపురం ఉత్తరఆర్కాటు జిల్లాల్లో కాలుబడి అంతబాగాలేదు మిగతా జిల్లాల్లో బాగావుంది రాగి విశాఖపట్నం, దక్షిణఆర్కాటుజిల్లాల్లో మూరుళ్లు వ్యాప్తంగా జరుగుతున్నవి తిరువల్వేలి, మధురై, అనంతపురం, కోయంబత్తూరు, కెంగల్పట్టు, ఉత్తర ఆర్కాటు, శ్రీకాకుళంజిల్లాల్లో విస్తారంగా జరగడంలేదు విశాఖపట్నం, దక్షిణ ఆర్కాటుజిల్లాల్లో దిగుబడి బాగానూ శ్రీకాకుళంజిల్లాలో ఓకూడి కిగానూ వున్నది ఇక మిగతాజిల్లాల్లో అంతబాగాలేదు గంటెలు విశాఖపట్నంజిల్లాలో మూరుళ్ళు విస్తారంగా జరుగుతున్నవి శ్రీకాకుళం, తూర్పుగోదావరిజిల్లాల్లో అంతవ్యాప్తముగా జరగడంలేదు సేలం, మధురై, ఉత్తరఆర్కాటు, కోయంబత్తూరు, రామనాథపురం, కడప, పశ్చిమ గోదావరిజిల్లాల్లో అక్కడక్కడా జరగుతున్నవి విశాఖపట్నం, సేలం, మదురైజ